సూర్య 18వ వసంతంలోకి...
www.suryaa.com
visit us @ http://epaper.suryaa.com
నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
ఆదివారం | 7 సెప్టెంబర్ 2025 | విజయవాడ
సంపుటి 18 | సంచిక 317
| పేజీలు 10+8 | వెల: రూ. 6.50
Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi

విద్యార్థులకు దిశా నిర్దేశం..నిరుద్యోగులకు మార్గనిర్దేశకం...
APPSC,TSPSC
పోటీపరీక్షల గైడెన్స్
నిపుణులైన అధ్యాపకులతో
నాణ్యమైన మెటీరియల్
కరెంట్ అఫైర్స్
నమూనా ప్రశ్నాపత్రాలు
విద్యా ఉద్యోగ సమాచారం
'సూర్య' ఆన్‌లైన్‌ఎడిషన్ www.suryaepaper.com చూడండి.

అనుగ్రహం

శ్రీ విశ్వావసు నామ సంవత్సరం : దక్షిణాయణం - వర్ష ఋతువు, శుక్ల పక్షం భాద్రపదం మాసం పౌర్ణమి రా.11.50 వరకు, శతభిషం రా.10.53 వరకు, వర్జ్యం ఉ.6.21 నుంచి 7.55 వరకు
రాహుకాలం సా.4.30 నుంచి 6.00 వరకు దుర్ముహూర్తం సా.4.28 నుంచి 5.17 వరకు

## యుద్ధం ఆపడం ఈజీ కాదు : ట్రంప్ ఆసక్తికర వ్యాఖ్యలు



● ఉక్రెయిన్ యుద్ధాన్ని ఆపడంలో విఫలమయ్యానని ఒప్పుకున్న ట్రంప్ ● అదే అత్యంత కఠినమైన సవాల్ అని వ్యాఖ్య ● పుతిన్‌తో ఉన్న సంబంధాలు కూడా ఉపయోగపడలేదని వెల్లడి ● 24 గంటల్లో యుద్ధం ఆపుతానన్న ఎన్నికల హామీపై వెనకడుగు

## వరద ప్రభావిత రాష్ట్రాలకు ప్రధాని మోడీ



● పంజాబ్, హిమాచల్, జమ్ముకశ్మీర్‌తో పాటు ఢిల్లీలో పర్యటనకు అవకాశం ● ఇప్పటికే వరదలతో ప్రజలు నానా అవస్థలు ● వరదల వల్ల కలిగిన విధ్వంసం, నష్టాన్ని ప్రధాని సమీక్షిస్తారని వార్తలు

వివరాలు-6లో

## సమితి సమావేశానికి
# మోడీ దూరం

● ట్రంప్ టారిఫ్‌లే కారణమంటూ ప్రచారం ● ఈ నెల చివరిలో అమెరికాలో ఐక్యరాజ్య సమితి సర్వసభ్య సమావేశాలు ● ఐక్యరాజ్యసమితి తాత్కాలిక వక్తల జాబితాతో కనిపించని భారత ప్రధాని మోడీ

అమెరికాలో జరిగే ఐక్యరాజ్య సమితి సర్వసభ్య సమావేశాలకు భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ హాజరు కావడం లేదని సమాచారం. ఈ మేరకు ఐక్యరాజ్యసమితిలో విడుదల చేసిన తాత్కాలిక వక్తల జాబితా ద్వారా తెలుస్తోంది. రష్యా నుంచి చమురు దిగుమతి చేసుకుంటుందని అమెరికా భారత్పై అదనపు సుంకాలు విధించిన వేళ ఇరుదేశాల మధ్య సంబంధాలు దెబ్బతిన్నాయి.




6లో

# సవ్యంగా ఎరువుల సరఫరా
## డిమాండ్ మేరకు రైతులకు అందజేత

● ప్రస్తుతం అన్ని జిల్లాల్లో కలిపి అందుబాటులో 77 వేల మెట్రిక్ టన్నుల ఎరువులు ● మరో 10 రోజుల్లో రానున్న 41 వేల టన్నుల ఎరువులు ● ప్రతి అధికారి క్షేత్రస్థాయిలో పర్యటించి రైతులకు భరోసా ఇవ్వాలి ● రబీ నాటికి వెబ్ ల్యాండ్, ఈ-పంట అనుసంధానంతో అన్నదాతలకు ఎరువుల పంపిణీ ● జిల్లా కలెక్టర్లు, ఎస్పీలు, వ్యవసాయ శాఖ అధికారులతో టెలీకాన్ఫరెన్స్‌లో సీఎం చంద్రబాబు నాయుడు

రాష్ట్రంలో ఎరువుల సరఫరా సక్రమంగా జరుగుతోందని....రైతులకు డిమాండ్ మేరకు ఎరువులు అందుతున్నాయని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు అధికారులు వివరించారు. ఎరువుల లభ్యత, సరఫరా అంశంపై జిల్లా కలెక్టర్లు, ఎస్పీలు, వ్యవసాయ శాఖ అధికారులతో సిఎం చంద్రబాబు శనివారం టెలీకాన్ఫరెన్స్ తీసుకున్నారు. ఎరువుల సరఫరాపై రైతుల నుంచి నేరుగా తాను తెప్పించుకున్న ఫీడ్ బ్యాక్ ఆధారంగా సీఎం రివ్యూ చేశారు. అధికారులు ఇచ్చే సమాచారంతో పాటు ఆయా జిల్లాల నుంచి తెప్పించుకున్న సమాచారాన్ని పోల్చి ముఖ్యమంత్రి సంతృప్తి వ్యక్తం చేశారు.



2లో



## ఎర్రకోటలో రూ.కోటి విలువైన బంగారు కలశాలు చోరీ

వివరాలు-6లో

## దేశవ్యాప్తంగా "సర్"కు కేంద్ర ఎన్నికల సంఘం కసరత్తు

10న అన్ని రాష్ట్రాలు, యూటీల అధికారులతో సమావేశం..



6లో

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

## 10న అనంతలో
# సిఎం పర్యటన

● సూపర్ సిక్స్ - సూపర్ హిట్ విజయోత్సవ కార్యక్రమం ● హాజరు కానున్న కూటమి పార్టీలు ● సభాకార్యక్రమాల నిర్వహణ ఏర్పాట్లను పరిశీలించిన మంత్రుల బృందం ● సమన్వయంతో విజయవంతం చేయాలంటూ టీడీపీ, జనసేన, బీజేపీ కార్యకర్తలకు పిలుపు



2లో

## సూర్య ఘర్‌పై
# తప్పుడు ప్రచారం

● మాస్క్ మస్కా ఎనిమిది వేల కోట్లు ప్రాజెక్టు వార్తపై స్పందించిన ఎల్విన్ ఇండస్ట్రీస్ ● మినిస్టర్ ఆఫ్ న్యూ అండ్ రెన్యువబుల్ ఎనర్జీ గైడ్ లైన్స్ ప్రకారం స్కీమ్ నడుస్తోంది ● ఏపీలో కేవలం 50000 లోపు మాత్రమే సోలార్ రూఫ్ టాప్ ఏర్పాటు ● ఎల్విన్ ఇండస్ట్రీస్ పోలీసు ఫిర్యాదు చేసామన్న కంపెనీ ప్రతినిధులు ● ప్రతి నియోజకవర్గంలో 10,000 సోలార్ రూఫ్ టాప్ ప్లాంట్లు ఉండాలని సంకల్పం

మన రాష్ట్రంలో ప్రతి నియోజకవర్గంలో పీఎం సూర్య ఘర్ పథకం కింద కనీసం 10,000 కలెక్షన్స్ ఉండాలి దీనివలన విద్యుత్ బిల్లుల భారం తొలగటమే కాకుండా రాష్ట్రం గ్రీన్ ఎనర్జీగా డెవలప్ అవుతుందని మన ముఖ్యమంత్రి సంకల్పం ఏదైతే ఉందో దానికి అనుగుణంగా గత నాలుగు నెలల నుండి ప్రతి నియోజకవర్గంలో సోలార్ ప్లాంట్ యొక్క ఉపయోగాలు మరి యు బెనిఫిట్స్ ని మీటింగ్స్ కార్యక్రమాలు ఏర్పాటు చేసి ప్రజలకు అవగాహన కల్పిస్తున్నాము.



2లో

## పేదలకు వరం
# సీఎం సహాయ నిధి





2లో

● తెదేపా పార్లమెంటరీ ఫ్లోర్ లీడర్ శ్రీకృష్ణదేవరాయలు ● సిఫార్సు లేఖలతో 57 మందికి రూ.74.15 లక్షలు మంజూరు ● సూర్య ఘర్ పథకంపై సమీక్ష

పేదల అభ్యున్నతికి కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తూ.. సీఎం సహాయనిధి ద్వారా అండగా నిలుస్తోంది. వైద్యం ఖర్చులు భరించలేని పేదలకు మా సిఫార్సు లేఖల ద్వారా నిధులు మంజూరు చేయించారు.

## అంతా ఇంతే!




తాతయ్యా, మా జనరేషన్‌కు ఉద్యోగాలు కష్టమే !

## త్వరలో నేషనల్
# స్కూల్ ఆఫ్ డ్రామా


● సూత్రప్రాయంగా అంగీకరించిన కేంద్రం ● పద్యనాటకానికి, నాటకానికి చావు లేదు ● పవన్ వల్లనే నాకు మంత్రి పదవి ● రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్

ప్రతిభ కల కళాకారులను కూటమి ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. శనివారం సీనియర్ రాజకీయ నాయకులు హరిరామ జోగయ్య నేతృత్వంలో జాతీయ తెలుగు సారస్వత మండల పరిషత్ ఆధ్వర్యంలో పాలకొల్లులో జరుగుతున్న 4వ లఘు చిత్రాల పోటీల్లో మంత్రి కందుల దుర్గేష్ ముఖ్య అతిథిగా పాల్గొని అవార్డులు ప్రదానం చేశారు.



2లో

## మిథున్ రెడ్డికి మధ్యంతర
# బెయిల్



### అక్రమ మద్యం కేసులో ముగ్గురికి బెయిల్

అక్రమ మద్యం కేసులో ధనుంజయరెడ్డి, కృష్ణమోహన్ రెడ్డి, బాలాజీ గోవిందప్పలకు ఏసీబీ కోర్టు బెయిల్ మంజూరు చేసింది. మే 13న బాలాజీ గోవిందప్పను అరెస్ట్ చేయగా ఆయన 117 రోజులుగా జైల్లో ఉన్నారు. మే 16న ధనుంజయరెడ్డి, కృష్ణమోహన్ రెడ్డిలను సిట్ అరెస్ట్ చేయగా 113 రోజులుగా జైల్లో ఉన్నారు.

వివరాలు-2లో

## కౌలు రైతులకు పంట
# రుణాలు ఇవ్వండి

● బ్యాంకర్లను ఆదేశించిన కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ సహాయ మంత్రి పెమ్మసాని ● బ్యాంకర్లు, జిల్లా సంప్రదింపుల కమిటీ సమావేశం ● పాల్గొన్న ప్రజాప్రతినిధులు ● ప్రాధాన్యతా రంగాలపై దృష్టిపెట్టాలి ● రాష్ట్ర అభివృద్ధిలో బ్యాంకర్లదే కీలకపాత్ర





2లో

# సవ్యంగా ఎరువుల సరఫరా....

# డిమాండ్ మేరకు రైతులకు అందజేత

● ప్రస్తుతం అన్ని జిల్లాల్లో కలిపి అందుబాటులో 77 వేల మెట్రిక్ టన్నుల ఎరువులు ● మరో 10 రోజుల్లో రానున్న 41 వేల టన్నుల ఎరువులు ● ప్రతి అధికారి క్షేత్రస్థాయిలో పర్యటించి రైతులకు భరోసా ఇవ్వాలి ● రబీ నాటికి వెబ్ ల్యాండ్, ఈ-పంట అనుసంధానంతో అన్నదాతలకు ఎరువుల పంపిణీ ● జిల్లా కలెక్టర్లు, ఎస్పీలు, వ్యవసాయ శాఖ అధికారులతో టెలీకాన్ఫరెన్స్‌లో సిఎం చంద్రబాబు



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : రాష్ట్రంలో ఎరువుల సరఫరా సక్రమంగా జరుగుతోందని....రైతులకు డిమాండ్ మేరకు ఎరువులు అందుతున్నాయని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు అధికారులు వివరించారు. ఎరువుల లభ్యత, సరఫరా అంశంపై జిల్లా కలెక్టర్లు, ఎస్పీలు, వ్యవసాయ శాఖ అధికారులతో సిఎం చంద్రబాబు శనివారం టెలీకాన్ఫరెన్స్ తీసుకున్నారు. ఎరువుల సరఫరాపై రైతుల నుంచి నేరుగా తాను తెప్పించుకున్న ఫీడ్ బ్యాక్ ఆధారంగా సీఎం రివ్యూ చేశారు. అధికారులు ఇచ్చే సమాచారంతో పాటు ఆయా జిల్లాల నుంచి తెప్పించుకున్న సమాచారాన్ని పోల్చి ముఖ్యమంత్రి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్లు ఏపీ జిల్లాల్లో ఎంతెంత ఎరువులు అందుబాటులో ఉన్నాయి...డిమాండ్ ఎలా ఉంది అనే విషయాలను ముఖ్యమంత్రికి వివరించారు.

**డిమాండ్ కు సరిపడా ఎరువుల లభ్యత**

రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో కలిపి 77,396 మెట్రిక్ టన్నుల ఎరువులు అందుబాటులో ఉన్నాయని అధికారులు వివరించారు. రేపు కాకినాడ పోర్టుకు ఒక వెజల్ వస్తోందని...దీని నుంచి 15 వేల మెట్రిక్ టన్నుల ఎరువులు రాష్ట్రంలో అందుబాటులో ఉంటాయని అధికారులు వివరించారు. ఇవి కాకుండా మరో 10 రోజుల్లో 41 వేల టన్నుల ఎరువులు రాష్ట్రానికి అదనంగా రానున్నాయని అధికారులు సిఎంకు వివరించారు. అయితే బాపట్ల, కృష్ణా, కడప జిల్లాల్లోని కొన్ని ప్రాంతాల్లో ఎరువుల కొరత ఉందని... ఈ సమస్యను పరిష్కరించేందుకు ఇతర ప్రాంతాల నుంచి తెప్పిస్తున్నామని అధికారులు వివరించారు. ఈ సమస్య కూడా సత్వరమే పరిష్కరించాలని సిఎం సూచించారు.గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగుల నుంచి...జిల్లా కలెక్టర్ వరకు క్షేత్రస్థాయిలో పర్యటించి ఎరువుల సరఫరాను పరిశీలించాలని సిఎం సూచించారు. ఎరువుల లభ్యత గురించి రైతులకు వివరించి వాళ్లు ఎటువంటి ఆందోళన పడకుండా చూడాలన్నారు. అందరికీ ఎరువులు అందుతాయనే భరోసాను రైతులకు కల్గించాలని చెప్పారు. వచ్చే రబీలో వెబ్ ల్యాండ్ –ఈ పంట అనుసంధానంతో రైతుల ఆధార్ ఆధారంగా ఎరువులు సరఫరా చేపట్టాలని అధికారులకు సిఎం సూచించారు. దీని కోసం ఇప్పటి నుంచే సమాయత్తం కావాలని చెప్పారు. ఎవరు ఎంత పంట వేస్తారో ఈ పంట నమోదు ద్వారా చూసి వారికి అవసరమైన మేరకు ఎరువులు ఇచ్చే మెకానిజం తీసుకురావాలి.... దీని కోసం అవసరమైన డేటా అనుసంధానం జరగాలని సిఎం అధికారులకు చెప్పారు. కలెక్టర్లు, వ్యవసాయ శాఖ అధికారులు క్షేత్రస్థాయికి వెళ్లి బాధ్యత తీసుకుని రైతులకు ఎరువుల సరఫరాపై అవగాహన కల్పించడాన్ని ముఖ్యమంత్రి ప్రశంసించారు. అన్ని జిల్లాల్లో ఈ తరహా కార్యక్రమం చేపట్టి...ఎరువుల సరఫరాలో ఉన్న అన్ని అనుమానాలను తొలగించాలని చెప్పారు. అధికారులు సత్వర స్పందన, సమన్వయంతోనే స్పందించే ప్రభుత్వంగా ప్రజలు గుర్తిస్తారని అధికారులకు సీఎం తెలిపారు.

# సూర్య ఘర్‌పై తప్పుడుప్రచారం

● మాస్క్ మస్కా ఎనిమిది వేల కోట్లు ప్రాజెక్టు వార్తపై స్పందించిన ఎల్విన్ ఇండస్ట్రీస్ ● మినిస్టర్ ఆఫ్ న్యూ అండ్ రెన్యువబుల్ ఎనర్జీ గైడ్ లైన్స్ ప్రకారం స్కీమ్ నడుస్తోంది ● ఏపీలో కేవలం 50000 లోపు మాత్రమే సోలార్ రూఫ్ టాప్ ఏర్పాటు ● సామాజిక మీడియా తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆగ్రహం ● ఎల్విన్ ఇండస్ట్రీస్ పోలీసు ఫిర్యాదు చేసామన్న కంపెనీ ప్రతినిధులు ● ప్రతి నియోజకవర్గంలో 10,000 సోలార్ రూఫ్ టాప్ ప్లాంట్లు ఉండాలని సంకల్పం




ఒంగోలు సూర్య బ్యూరో ప్రతినిధి : మన రాష్ట్రంలో ప్రతి నియోజకవర్గంలో పీఎం సూర్య ఘర్ పథకం కింద కనీసం 10,000 కలెక్షన్స్ ఉండాలి దీనివలన విద్యుత్ బిల్లుల భారం తొలగటమే కాకుండా రాష్ట్రం గ్రీన్ ఎనర్జీగా డెవలప్ అవుతుందని మన ముఖ్యమంత్రి సంకల్పం ఏదైతే ఉందో దానికి అనుగుణంగా గత నాలుగు నెలల నుండి ప్రతి నియోజకవర్గంలో సోలార్ ప్లాంట్ యొక్క ఉపయోగాలు మరియు బెనిఫిట్స్ ని మీటింగ్స్ కార్యక్రమాలు ఏర్పాటు చేసి ప్రజలకు అవగాహన కల్పిస్తున్నాము. మా కంపెనీ యొక్క 3 కిలో వాట్స్ సోలార్ ప్లాంట్ ధర 223000 దీనిలో 23000 కన్స్యూమర్ కాంట్రిబ్యూషన్ చేయాల్సి ఉంటుంది మిగిలిన రెండు లక్షల రూపాయల్లో 78 వేల రూపాయలు పీఎం సూర్యఘర్ స్కీం కింద సబ్సిడీ 1,22,000 6% నుండి 7% తక్కువ వడ్డీతో బ్యాంకు రుణం లభిస్తుంది. ముఖ్యమంత్రి గారి పిలుపుమేరకు ఆంధ్రప్రదేశ్ గ్రీన్ ఎనర్జీగా డెవలప్ అయ్యేదానికి మేము కూడా భాగస్వాములుగా అవుదామని దృఢ సంకల్పంతో పైన తెలిపిన కన్స్యూమర్ కాంట్రిబ్యూషన్ అయినటువంటి 23 వేల రూపాయలు పూర్తిగా తొలగించాము, ఒక్క రూపాయి పెట్టుబడి ఖర్చు లేకుండా ప్రజలు సబ్సిడీ మరియు బ్యాంకు రుణం ద్వారా సోలార్ రూఫ్ టాప్ ప్లాంట్ ని ఏర్పాటు చేసుకోవచ్చు. పీఎం సూర్య ఘర్ స్కీం కింద ఇప్పటివరకు గుజరాత్ 4,20,000 మహారాష్ట్ర 276,000 ఉత్తరప్రదేశ్ 215000 కేరళ రాష్ట్రం 1,50,000 పైన ఈ సోలార్ రూఫ్ టాప్ ప్లాంట్ ఏర్పాటు చేసుకున్నాయి, మన రాష్ట్రంలో కేవలం 50000 లోపు మాత్రమే సోలార్ రూఫ్ టాప్ ఏర్పాటు చేసుకున్నారు. ఇవి కాకుండా చాలా రాష్ట్రాలు దరఖాస్తు చేసిన వాటిలో చాలా ముందుగా ఉన్నాయి. పీఎం సూర్యఘర్ స్కీం భారతదేశ మొత్తములో మొదటి కోటి మందికి మాత్రమే వర్తిస్తుంది. ఎవరు ముందు దరఖాస్తు చేసుకుంటే వారికి మాత్రమే లభిస్తుంది, దీనిలో భాగంగా తక్కువ సమయంలో ఎక్కువ మందికి అవగాహన కల్పించే ఉద్దేశంతో మేము ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని, ఎనర్జీ సెక్రటరీ మరియు ఎన్ ఈడిసిఎపి వారిని కలిసి స్వయం సహకార సంఘాల ద్వారా సోలార్ ప్లాంట్ ఉపయోగాలు ప్రజలకు అవగాహన కల్పించడానికి ఆ సంఘాల యొక్క శాఖల సహకారం కోరవలసిందిగా మేము అభ్యర్థించాము, ప్రతి నియోజకవర్గంలో కనీసం 10,000 సోలార్ రూఫ్ టాప్ ప్లాంట్లు ఉండాలని మన ముఖ్యమంత్రి గారి సంకల్పం ఏదైతే ఉందో దానికి అనుగుణంగా %చీజుణజాూ% వారు ఈ అవగాహన కార్యక్రమం ప్రజలకు మంచి ఉపయోగం అనే ఉద్దేశంతో ఎన్ ఎం ఆర్ ఈ గైడ్ లైన్స్ ప్రకారం ఆ సంఘ శాఖల కు అవగాహన కార్యక్రమం గురించి సూచించడం జరిగింది. దీనిలో భాగంగా మేము స్వయం సహకార సంఘాల ద్వారా ప్రజలకు సోలార్ రూఫ్ టాప్ ఉపయోగాలు వివరిస్తున్నాము. ప్రజలకు మా కంపెనీ యొక్క సోలార్ ప్లాంట్ నాణ్యత మరియు ధర నచ్చితే స్వచ్ఛందంగా ఎన్నుకుంటారు అంతేగాని ఇక్కడ ఎవరు ప్రమేయం ఉండదు. ఈ కార్యక్రమం ఈ విధంగా నడుస్తూ ఉంటే మా కంపెనీ యొక్క నాణ్యత మరియు ధర తో పోటీ పడలేక ప్రత్యర్థులు మరియు కొంతమంది కలిసి ఇది ప్రభుత్వ కుంభకోణంగా ఐఏఎస్ గురించి కంపెనీ యొక్క యాక్టివిటీ గురించి ప్రభుత్వానికి చెడ్డ పేరు తెచ్చే విధంగా సోషల్ మీడియాలో తప్పుడు పోస్టులు పెట్టారు దీనిమీద 04.09.25న మా కంపెనీ విజయవాడలోని పెనమలూరు పోలీస్టేషన్లో కంప్లైంటు ఇచ్చాము దానిమీద పోలీసు వారు కేసు నమోదు చేసి విచారిస్తున్నారు. 6.09.2025 న ఒక పత్రికలో సూర్య ఘర్ కు మాస్క్ మస్కా ఎనిమిది వేల కోట్లు ప్రాజెక్టు అని ప్రచురించారు. ఇది పూర్తిగా అవగాహన లోపం మాత్రమే, ఇలాంటి వార్తలు పత్రిక వారు పూర్తిగా అవగాహన చేసుకొని ప్రచురిస్తే బాగుండేది. పీఎం సూర్యఘర్ స్కీం అనేది రాష్ట్ర ప్రభుత్వానికి గాని ఎన్ ఈడిసిఎపి గాని సంబంధించినది కాదు, ఎల్విన్ ఇండస్ట్రీస్ అనే సంస్థ మినిస్టర్ ఆఫ్ న్యూ అండ్ రెన్యువబుల్ ఎనర్జీ గైడ్ లైన్స్ ప్రకారం పిఎం సూర్య ఘర్ స్కీమ్ ని ఇంప్లిమెంట్ చేసే దానికి ఎం ప్యానెల్ అయినది. ఎం ప్యానల్ అయిన కంపెనీలు వారి యొక్క సోలార్ ప్లాంట్ నాణ్యతను మరియు ధరను ప్రజలకు వివరించిన తర్వాత వారికి నచ్చితే స్వచ్ఛందంగా వారు ఆ కంపెనీకి నగదును బ్యాంకు లోన్ ద్వారా గాని లేదా సొంతంగా గాని చెల్లించి ఎంచుకునే విధానము. అంతేగాని ఇక్కడ ఎలాంటి టెండర్ ప్రక్రియ గాని, టెండర్ ఆర్డర్ గాని, వర్క్ కాంట్రాక్ట్ ఆర్డర్ గాని మాకు ఇవ్వలేదు. కేవలం సహకార సంఘాల ద్వారా ప్రజలకు సోలార్ రూఫ్ టాప్ ఉపయోగాలు మాత్రమే వివరిస్తాము వారికి మా నాణ్యత ధర నచ్చితే స్వచ్ఛందంగా ఎంచుకుంటారు అంతేగాని దీనిలో ఎన్ ఈడిసిఎపి గాని రాష్ట్ర ప్రభుత్వానికి ఎలాంటి సంబంధం లేదు. ఈ విషయము పత్రిక వారు గమనించాలి అని కోరుచున్నామన్నారు.

# 1000 కోట్ల నిధులతో ఆదరణ పథకం

● రాష్ట్ర బీసీ కార్పొరేషన్ చైర్మన్ అనంత కుమారి

● కూటమి ప్రభుత్వం బీసీ పక్షపాతి

● కుల వృత్తుల వారికి బీసీ కార్పొరేషన్‌చే పనిముట్లు




ఉమ్మడి గోదావరి జిల్లాల సూర్య బ్యూరో : 1000 కోట్ల నిధులతో ఆదరణ పథకాన్ని పునఃప్రారంభించి, కుల వృత్తుల వారికి పనిముట్లు అందిస్తామని రాష్ట్ర బిసి కార్పొరేషన్ చైర్ పర్సన్ రెడ్డి అనంత కుమారి తెలియజేశారు. శనివారం మధ్యాహ్నం రాష్ట్ర బిసి కార్పొరేషన్ చైర్ పర్సన్ రెడ్డి అనంత కుమారి స్థానిక ప్రగతి భవన్ లోని డిఆర్డిఏ సమావేశ హాలులో స్థానిక కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు, టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు రెడ్డి సుబ్రమణ్యం, రాష్ట్ర శెట్టిబలిజ కార్పొరేషన్ చైర్మన్ కుడుపూడి సత్తిబాబు, బిసి కార్పొరేషన్ జిల్లా విభాగం ఎగ్జిక్యూటీవ్ డైరెక్టర్ ఏ.శ్రీనివాసరావు వివిధ బిసి కులాల సంక్షేమ, అభివృద్ధి కార్పొరేషన్ల డైరక్టర్లతో సమావేశం నిర్వహించారు. బిసి కార్పొరేషన్ ద్వారా వెనుకబడిన తరగతుల ప్రజల సంక్షేమం, ఆర్థిక ప్రగతి చేపట్టవలసిన ప్రణాళికలపై ఈ సమావేశంలో సమీక్షించి, అనంతరం ఆమె మీడియా ప్రతినిధులకు బిసి కార్పొరేషన్ ద్వారా అమలు చేయనున్న కార్యాచరణలను వివరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర బిసి కార్పొరేషన్ 1974లో ప్రారంభమైందని, తొలి చైర్మన్ గా కె.మల్లాడి స్వామి గారు బాధ్యతలు స్వీకరించారన్నారు. ఇప్పటి వరకూ 13 మంది చైర్మన్లుగా కొనసాగగా, 14వ చైర్ పర్సన్ గా మహిళనైన తనకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు అవకాశం కల్పించారని ఆయనకు ధన్యవాదాలు తెలియజేశారు. ప్రస్తుతం రాష్ట్రంలో 13 జిల్లాల్లో బిసి కార్పొషన్ కార్యాలయాలు పని చేస్తున్నాయని, త్వరలో 26 జిల్లాలన్నిటిలో కార్పొరేషన్ కార్యాలయాలు ఏర్పాటు చేస్తామని ఆమె తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో బిసి కార్పొరేషన్ కమిటీని నియమించలేదని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే కార్పొరేషన్ పునరుద్దరణకు ప్రత్యేక ప్రాధాన్యత ఇచ్చారన్నారు. 54 కుల కార్పొరేషన్ల ఏర్పాటు జరుగుతోందని, ఇప్పటికే 34 కుల కార్పొరేషన్లకు 236 మంది డైరక్టర్లను నియమించగా, ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాలో 38 మందికి ఈ పదవులు లభించాయని, మిగిలిన కార్పొరేషన్ డైరక్టర్ల నియామకాలు త్వరలోనే జరుగుతాయని తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో నిర్వీర్యం చేసిన బిసి కార్పొరేషన్ కు పునరుత్తేజం కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం 1000 కోట్లు నిధులు కేటాయించి కులవృత్తుల వారికి పనిముట్లు పంపిణీ చేసేందుకు ఆదరణ పథకాన్ని తిరిగి ప్రారంభిస్తోందని తెలిపారు. బిసి వర్గాలకు చెందిన చిన్న వ్యాపారులకు ఈ యేడాది 200 కోట్లు సబ్సిడీ రుణాలు కల్పించనున్నామని, పేద బిసి విద్యార్థులకు ఉపకారవేతనాలు, విదేశీ విద్యా రుణాలు కల్పిస్తామని తెలియజేశారు. బిసి కార్పొరేషన్ ద్వారా ఇప్పటి వరకూ 46,944 మందికి కుట్టు మిషన్ శిక్షణ కల్పించామని, త్వరలో శిక్షణ పొందిన వారికి ఉచితంగా కుట్టు మిషన్లు అందించి ఉపాది కల్పిస్తామన్నారు. స్థానిక సంస్థలలో బిసిలకు ఎన్టీఆర్ 24 శాతం రిజర్వేషన్ కల్పించగా, చంద్రబాబునాయుడు గారు దానిని 34 శాతానికి పెంచారని, వైసీపీ ప్రభుత్వం మరల 24 శాతానికి కుదించే దారుణానికి పాల్పడిందన్నారు. కూటమి ప్రభుత్వం రిజర్వేషన్లను మరల పెంచేందుకు కృషి చేస్తోందన్నారు. కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ దేశానికి 1947లో స్వాతంత్ర్యం వస్తే, బిసి కులాల ప్రజలకు గౌరవంగా, గర్వంగా జీవించే స్వేచ్ఛ స్వర్గీయ నందమూరి తారకరామారావు ముఖ్యమంత్రి అయ్యాకే వచ్చిందన్నారు. అలాగే బిసిలకు ఆర్థిక స్వాతంత్ర్యం కల్పించిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుదే నన్నారు. వైసీపీ ప్రభుత్వం 5 ఏళ్ల పాటు బిసి కార్పొరేషన్ ను నిర్లక్ష్యం చేసి నిర్వీర్యం చేసిందని, కార్పొరేషన్ ద్వారా ఒక్కరికి కూడా రుణం అందించలేదన్నారు. వెయ్యి కోట్లు బడ్జెట్ కేటాయింపు ద్వారా కూటమి ప్రభుత్వం బిసి కార్పొరేషన్ ను తిరిగి బలోపేతం చేస్తోందన్నారు. టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు రెడ్డి సుబ్రమణ్యం కొత్త నియమితులైన వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు, డైరక్టర్లకు అభినందనలు తెలియజేసి, వెనుకబడిన తరగతుల ప్రజల ప్రగతికి రాష్ట్ర ప్రభుత్వం నిబద్ధతతో చేపట్టిన ఆశయాలు, లక్ష్యాలు, అలాగే బిసి కులాల ప్రజల ఆకాంక్షల కనుగుణంగా కృషిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో శెట్టిబలిజ, రజక, తూర్పుకాపు, కొప్పుల వెలమ, గవర, పద్మశాలి, అగ్నికుల క్షత్రియ, గౌడ, యాదవ, నాయీబ్రాహ్మణ, శాలివాహన కార్పొరేషన్ల డైరక్టర్లు, బిసి సంక్షేమ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు

## త్వరలో నేషనల్ స్కూల్ ఆఫ్ డ్రామా




ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ప్రతిభ కల కళాకారులను కూటమి ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. శనివారం సీనియర్ రాజకీయ నాయకులు హరిరామ జోగయ్య నేతృత్వంలో జాతీయ తెలుగు సారస్వత మండల పరిషత్ ఆధ్వర్యంలో పాలకొల్లులో జరుగుతున్న 4వ లఘు చిత్రాల పోటీల్లో మంత్రి కందుల దుర్గేష్ ముఖ్య అతిథిగా పాల్గొని అవార్డులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా జీవిత సాఫల్య పురస్కారాన్ని పొందిన డైరెక్టర్ బి.గోపాల్, హాస్యభరిత చిత్రాలు నిర్మించిన దర్శకులు రేలంగి నరసింహారావును, అవార్డులు పొందిన పలువురిని మంత్రి దుర్గేష్ ప్రత్యేకంగా అభినందించారు. లఘు చలన చిత్ర పోటీలు మంచి ప్రక్రియగా మంత్రి దుర్గేష్ అభివర్ణించారు. సామాజిక దృక్పథంతో తీసిన లఘుచిత్రాలను మంత్రి దుర్గేష్ ప్రశంసించారు.నాటి తరం సినిమాలు, నేటి తరం సినిమాల నిర్మాణ విషయంలో సృజనాత్మకతకు పెద్దపీట వేస్తూ విజయం సాధిస్తున్న తీరును వివరించారు. ఈ సందర్భంగా నాటకానికి చావు లేదని ఘంటాపథంగా ఉద్ఘాటించారు. కురుక్షేత్ర నాటకం మాదిరి పద్యనాటకానికి అసలు చావే లేదన్నారు. అతి త్వరలోనే నంది అవార్డులు ఇచ్చేందుకు సీఎం చంద్రబాబునాయుడు గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు మంత్రి దుర్గేష్ తెలిపారు. నవంబర్ లో నంది నాటకోత్సవాలను రాజమహేంద్రవరంలో నిర్వహించనున్నామన్నారు. ఇటీవల న్యూఢిల్లీలో కేంద్ర సాంస్కృతిక, పర్యాటక మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ ని కలిసి నేషనల్ స్కూల్ ఆఫ్ డ్రామా బ్రాంచ్ ను ఏపీకి ఇవ్వాలని కోరానన్నారు. ఇందుకు ఆయన సూత్రప్రాయంగా అంగీకరించినట్లు మంత్రి దుర్గేష్ స్పష్టం చేశారు. లఘు చిత్రాల్లో ప్రదర్శించిన కందుకూరి వీరేశలింగం రచించిన తెలుగు తొలి నవల రాజశేఖర చరిత్రను గురించి చెబుతూ ఆయన రాజమహేంద్రవరం వ్యక్తి అని మనవాడు, మావాడు అని పేర్కొన్నారు.

## పేదలకు వరం సీఎం సహాయ నిధి




ఏపీ స్టేట్ బ్యూరో, కరస్పాండెంట్ : పేదల అభ్యున్నతికి కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తూ.. సీఎం సహాయనిధి ద్వారా అండగా నిలుస్తోంది. వైద్యం ఖర్చులు భరించలేని పేదలకు మా సిఫార్సు లేఖల ద్వారా నిధులు మంజూరు చేయించారు. టిడిపి ఫ్లోర్ లీడర్, నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు సిఫార్సులేఖలతో శనివారం 57 మందికి రూ.74,15,564 /– ల విలువ చేసే సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు లను నరసరావుపేటలో అందించారు.. నరసరావుపేట కు చెందిన తోట మహాలక్ష్మి కి వైద్యం నిమిత్తం రూ. 6లక్షల చెక్కు అందజేశారు.


## కౌలు రైతులకు పంట రుణాలు ఇవ్వండి




ఏపీ స్టేట్ బ్యూరో, కరస్పాండెంట్ : జిల్లాలో కౌలు రైతులకు పంట రుణాలతో పాటు, పేద ప్రజల ఆర్థికాభివృద్ధికి స్వయం ఉపాధి, పరిశ్రమల ఏర్పాటుకు ప్రభుత్వం వివిధ పథకాల ద్వారా బ్యాంకు లింకేజీ రుణాలు మంజూరుకు బ్యాంకర్లు చిత్తశుద్ధితో పనిచేయాలని కేంద్ర మంత్రి డా. పెమ్మసాని చంద్రశేఖర్ తెలిపారు. శనివారం కలెక్టరేట్ లోని ఎస్ఆర్ శంకరన్ సమావేశమందిరంలో జరిగిన బ్యాంకర్ల జిల్లా సంప్రదింపుల కమిటీ సమావేశము (డీసీసీ), జిల్లా స్థాయి సమీక్షా కమిటీ సమావేశము (డీఎల్ఆర్సీ) లో కేంద్ర గ్రామీణాభివృద్ధి మరియు కమ్యూనికేషన్ శాఖ సహాయ మంత్రి డా.పెమ్మసాని చంద్రశేఖర్ , జిల్లా కలెక్టర్ ఎస్ నాగలక్ష్మీ, శాసనసభ్యులు మహమ్మద్ నసీర్ అహ్మద్, బూర్ల రామాంజనేయులు, గల్లా మాధవి, తెనాలి శ్రావణ్ కుమార్ తో కలసి పాల్గొన్నారు.. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలోని మొదటి త్రైమాసికంకు సంబంధించి జిల్లా క్రెడిట్ యాక్షన్ ప్లాన్ పై కేంద్ర గ్రామీణాభివృద్ధి మరియు కమ్యూనికేషన్ శాఖ సహాయ మంత్రి డా.పెమ్మసాని చంద్రశేఖర్ బ్యాంకర్లతో సమీక్షించారు. ప్రాధాన్యత రంగాలైన వ్యవసాయశాఖ కు సంబంధించి స్వల్పకాలిక రుణాలు, కౌలు రైతులకు పంట రుణాలు, అనుబంధశాఖలకు సంబంధించి పశుపోషణకు, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటుకు రుణాలు, విద్యా, హౌసింగ్ రుణాలు, విశ్వకర్మ, పీఎం సూర్యఘర్ తదితర పథకాలకు నిర్దేశించిన లక్ష్యాలు, వాటిలో పూర్తి చేసినవి, లక్ష్యాలను పూర్తి చేయలేకపోవటానికి గల కారణాలు, వాటి పరిష్కార మార్గాలపై బ్యాంకుల వారీగా, పథకాలు వారీగా సమీక్షించి కేంద్ర మంత్రి సూచనలు అందించారు. జిల్లా వార్షిక రుణ ప్రణాళికను విడుదల చేశారు. ఈ సంధర్భంగా కేంద్రమంత్రి డా. పెమ్మసాని చంద్రశేఖర్ మాట్లాడుతూ పబ్లిక్, ప్రైవేటు రంగం బ్యాంకులు సామాజిక భాధ్యతగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అట్టడుగు వర్గాల అభ్యున్నతి కోసం ప్రవేశపెట్టిన పథకాలకు నిర్దేశించిన లక్ష్యాల మేరకు ఖచ్చితంగా రుణాలు మంజూరు చేయాలన్నారు. జిల్లా క్రెడిట్ యాక్షన్ పై ప్రతి మూడు నెలలకు ఒకసారి బ్యాంకులు వారీగా, పథకాలు వారీగా మైక్రో లెవల్ లో సమీక్షించటం జరుగుందని, బ్యాంకులు నిర్దేశించిన లక్ష్యాలను తప్పనిసరిగా అధిగమించాలన్నారు ప్రస్తుత ఆర్థిక సంవత్సరం మొదటి త్రైమాసికంలో నిర్దేశించిన లక్ష్యాల మేరకు రుణాలు మంజూరులో బ్యాంకులు కొంత వెనుకబడి ఉన్నాయని వాటికి సంబంధించిన కారణాలపై వివరాలు తెలుసుకోవటం జరిగిందన్నారు.

## 10న అనంతలో సిఎం పర్యటన


అనంతపురం ,సెప్టెంబర్ 6: ఈనెల 10న గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అనంతపురం పర్యటనలో భాగంగా విచ్చేస్తున్న సందర్భంగా స్థానిక జిఎంఆర్ ఇంద్రప్రస్థ శ్రీనగర్ కాలనీ వైపు ఉన్న ప్రాంతంలో సూపర్ సిక్స్ సూపర్ హిట్ విజయోత్సవ కార్యక్రమం రాష్ట్రస్థాయి సభ కార్యక్రమాల నిర్వహణ ఏర్పాట్లను రాష్ట్ర ఆర్థిక ప్రణాళిక వాణిజ్య పనులు మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి శ్రీ పయ్యావుల కేశవ్, రాష్ట్ర రెవెన్యూ రిజిస్ట్రేషన్ మరియు స్టాంప్ శాఖ మంత్రివర్యులు అనగాని సత్యప్రసాద్, వెనుకబడిన వర్గాల సంక్షేమం చేనేత మరియు జౌళి శాఖ మంత్రివర్యులు శ్రీమతి ఎస్ సవిత, మంత్రి డా. పి నారాయణ , ఎక్సైజ్ మరియు గనుల శాఖ మంత్రివర్యులు కొల్లు రవీంద్ర, విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ లు సంయుక్తంగా సభా వేదిక ఏర్పాటు, ఇతర పనులను పరిశీలించారు. అనంతరం అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్, పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీ నారాయణ, హిందూపురం పార్లమెంట్ సభ్యులు బికే పార్థసారథి, రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత, కళ్యాణ్ దుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు, సింగనమల శాసన సభ్యురాలు బండారు శ్రావణి, మడకశిర ఎమ్మెల్యే ఎంఎస్ రాజు, పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి రాష్ట్ర కార్మిక సంక్షేమ బోర్డు చైర్మన్ వెంకటశివుడు యాదవ్ , అహుడా ఛైర్మెన్ వరుణ్, కిలారి రాజేష్, చిలక మధుసూదన్ రెడ్డి జనసేన జిల్లా అధ్యక్షులు సత్యసాయి జిల్లా, అనంతపురం జిల్లా బిజెపి అధ్యక్షులు కొనకండ్ల రాజేష్, రాష్ట్ర మీడియా ప్రతినిధి బి. వి . వెంకటరాముడు తో పాటు పలువురు కూటమి ముఖ్య నాయకులతో కలిసి సమీక్షించి మాట్లాడుతూ సభ నిర్వహణలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా సమన్వయంతోకార్యక్రమాలను విజయవంతం చేయాలని తెలిపారు.



"మన లక్ష్యాలను చేరుకోవడానికి మన మార్గం కూడా అంతే శుద్ధమై ఉండాలి."
- డా. రాజేంద్ర ప్రసాద్




"మీరు ఎదుర్కొనే ప్రతి బంధాన్ని సామాజిక మార్పుకు ఉపయోగించండి."
- మల్లాది సుబ్బమ్మ



"ప్రతి భారతీయుడు ముందుగా భారతీయుడని గుర్తుంచుకోవాలి రాష్ట్రీయ విధులు సొంతంగా ఉండాలి."
- సర్దార్ వల్లభ్బాయి పటేల్

# జిల్లాల పునర్విభజనలో వీడని పీఠముడి..!

**● విభజనపై రోజుకో వినతి ● వేర్వేరు ప్రతిపాదనలతో రాజకీయ పార్టీలు ● సమాచార సేకరణలో అధికారులు ● డిసెంబర్ 31 నాటికి సరిహద్దుల వివరాలు పంపాలంటున్న కేంద్రం ● జాప్యం జరిగితే రెండేళ్ల వరకు అవకాశం లేదంటున్న కేంద్రం ● ఆచితూచి నిర్ణయం తీసుకునే యోచనలో ప్రభుత్వం**




ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : జిల్లాల పునర్విభజన ప్రక్రియలో రోజుకో వినతి ప్రభుత్వానికి అందుతోంది. రాజకీయంగానూ ఈ అంశం ప్రాధాన్యత సంతరించుకోవడంతో శాసన సభ్యుల నుంచి వినతులు వస్తున్నాయి. అయితే వాటికి వ్యతిరేకింగా వైసీపీ మరో వినతి పత్రం ఇస్తుండటంతో అధికారులు, ప్రభుత్వం తర్జన భర్జన పడుతోంది. ఇప్పటికే దీనిపై ఏర్పాటు చేసిన మంత్రివర్గ ఉప సంఘానికి కొన్ని జిల్లాల ప్రజా ప్రతినిధుల నుంచి విజ్ఞప్తులు వచ్చాయి. కొంతమంది ప్రజాప్రతినిధులు తమ నియోజక వర్గాన్ని ఇప్పుడున్న జిల్లాలోని కొనసాగించాలని, సరిహద్దులు, పేర్లు మార్చవద్దని చెబుతున్నారు. మరి కొంతమంది సరిహద్దులు, మండలాలు, నియోజకవర్గాలను మార్చాలని కోరుతున్నారు. కొన్ని జిల్లాలకు కొత్త పేర్లు పెట్టాలనే ప్రతిపాదన కూడా ఉప సంఘం దగ్గరకు వచ్చింది.తాజా సమాచారం ప్రకారం ఈ ఉప సంఘం ఇంతవరకు జిల్లాల పునర్విభజనకు సంబంధించిన పనులు ప్రారంభించలేదని సమాచారం. మంత్రివర్గ ఉప సంఘం సూచనల మేరకు కీలకమైన అధికార యంత్రాంగం దీనిపై కసరత్తు చేసే దిశగా అడుగులు వేస్తున్నట్లు చెబుతున్నారు. మంత్రివర్గ ఉప సంఘం ఇంతవరకు పనులు ప్రారంభించక పోవడానికి కారణాలు లేకపోలేదు. ప్రభుత్వం నిర్ణయించిన సమయం పరిమితంగా ఉంది. ఈ లోగా పునర్విభజన, సరిహద్దుల నిర్ణయం, కొన్నిచోట్ల పేర్లు మార్పు, కొన్ని నియోజకవర్గాల్లో కొత్త గ్రామాలను కలపటం, కొన్నింటిని ఒక నియోజకవర్గం నుంచి మరో నియోజకవర్గానికి మార్పు చేయాలంటే కొంత సమయం పడుతుందని భావిస్తున్నట్లు తెలిసింది.అయితే ఈ ఏడాది డిసెంబర్ నాటికి జిల్లాల సరిహద్దులు అదేవిధంగా మండలాల సరిహద్దులు పోలీస్ స్టేషన్ల సరిహద్దులు నిర్ణయించి తమకు పంపాలని కేంద్ర గణాంక శాఖ అన్ని రాష్ట్రాలకు ఇప్పటికే నోటీసులు జారీ చేసింది. అందులో ఆంధ్రప్రదేశ్ కూడా ఉంది. కేంద్ర ప్రభుత్వానికి నిర్ణయించిన గడువులోగా వివరాలు పంపనట్లయితే ఈ ఏడాది డిసెంబర్ 31 నాటికి ఉన్న సరిహద్దులను మాత్రమే మాత్రమే పరిగణలోకి తీసుకుంటామని జారీ చేసిన ఉత్తర్వులలో పేర్కొన్నట్లు చెబుతున్నారు. ఆ తర్వాత ఎట్టి పరిస్థితుల్లోనూ రెండు సంవత్సరాల వరకు సరిహద్దులు ,, జిల్లాలు , మండలాల పేర్లు మార్చడానికి వీలులేదని స్పష్టం చేసినట్లు తెలుస్తోంది. ఈ ఉత్తర్వులు వచ్చి దాదాపు దాదాపు రెండు నెలలు పూర్తయిందని రాష్ట్ర అధికారులు చెబుతున్నారు. ఈ తరుణంలో నే రాష్ట్ర ప్రభుత్వం జిల్లాలపై మంత్రివర్గ ఉప సంఘాన్ని ఏర్పాటు చేసింది. మంత్రి అనగాని సత్యప్రసాద్ నేతృత్వంలో మంత్రుల కమిటీ దీనిని సమీక్షించి నిర్ణయం తీసుకుంటుందని గత క్యాబినెట్ సమావేశంలో చెప్పారు.కానీ, ఇటీవల జరిగిన క్యాబినెట్ సమావేశంలో దీనిపై ఎలాంటి చర్చ జరగలేదని వార్తలు వస్తున్నాయి. క్యాబినెట్ సమావేశంలో దీనిపై చర్చ జరిగినట్లయితే కొంతవరకు పురోగతి ఉందని భావించేవారు.ప్రస్తుతం జరిగిన మంత్రివర్గ సమావేశంలో అసలు జిల్లాల విభజన గాని జిల్లాల గురించిన సమస్యలు గానీ జిల్లాలపై ఎట్లా ముందుకు వెళుతున్నారనే విషయాన్ని గాని సీఎం గాని డిప్యూటీ సీఎం కానీ ఎవరూ స్పందించలేదు. అంటే దీనిని బట్టి అసలు అనగాని సత్యప్రసాద్ నేతృత్వంలోని మంత్రివర్గ ఉప సంఘం జిల్లాల విషయంపై ఇప్పటివరకు దృష్టి పెట్టలేదని తెలుస్తోంది. జిల్లాల పునర్విభజన వ్యవహారంలో కొన్ని జిల్లాలకు సంబంధించి సమస్యలు వస్తున్నట్లు కూడా తెలుస్తోంది. ఆయా జిల్లాల్లో ఉన్న ప్రజా ప్రతినిధులు మార్పులపై చేస్తున్న కొన్ని విజ్ఞప్తుల ను పరిగణలోకి తీసుకుంటే కష్టతరంగా ఉంటాయని అధికారులు భావిస్తున్నట్లు చెబుతున్నారు. కొన్నిచోట్ల ఎక్కడికక్కడ కొత్త సమస్యలు ప్రభుత్వానికి వస్తున్నాయి. కొందరు జిల్లాలను కొత్తగా ఏర్పాటు చేయాలని కోరుతుంటే మరికొందరు జిల్లాల పేర్లను మార్చాలని కోరుతున్నారు. అయితే వీటికి వ్యతిరేకంగా అదే జిల్లాల నుంచి మరికొందరు వాదన వినిపిస్తున్నారు. వీరంతా కలిసి ఒకే పార్టీకి చెందిన వారై ఉండడం వీరందరూ స్థానికంగా బలమైన నాయకులై ఉండడం బలమైన సామాజిక వర్గాలకు చెందిన నాయకులు ఉండటంతో ప్రభుత్వానికి ఇప్పుడు ఏం చేయాలానే ప్రశ్న ఎదురవుతోంది.

దీంతో అసలు జిల్లాల పునర్ విభజన, లేకపోతే మండలాల విభజన అనే ప్రక్రియను దాదాపు పక్కన పెట్టేశారా అనే చర్చ కూడా నడుస్తోంది. ఇప్పుడు గనక ఈ విషయాన్ని పక్కన పెట్టేస్తే ఖచ్చితంగా రెండు సంవత్సరాల వరకు ప్రభుత్వానికి అవకాశం లేదు. వచ్చే ఏడాది ఫిబ్రవరి నుంచి కుల గణన జరుగుతుం ది. 2027లో జనాభా గణన ప్రారంభమవుతుంది. ఈ రెండు అయ్యే సరికి 2028 దాకా సమయం పడుతుంది. అంటే దాదాపు 2029 నాటికి సార్వత్రిక ఎన్నికలు వచ్చేసరికి కచ్చితంగా జిల్లాల విభజన అంశం మళ్లీ మరుగున పడిపోతుందని కొందరు భావిస్తున్నారు. దీనిని బట్టి మరి ప్రభుత్వం ఏం చేయాలనుకుంటుందో తెలియాల్సి ఉంది.మంత్రివర్గ ఉప సంఘం ఏ విధంగా స్పందించాలి అనేది చూడాలి. ఏది ఏమైనప్పటికీ ఇప్పటికైతే దీనిపై ప్రత్యేకంగా చర్యలు తీసుకుంటున్నటువంటి పరిస్థితి కనిపించడం లేదన్నది వాస్తవం. మంత్రులుగాని మంత్రివర్గ ఉపసంఘం కానీ దీనిపై మౌనంగా ఉన్నారు. మరోవైపు వస్తున్న ఫిర్యాదులను పరిష్కరించలేక అధికారులు కూడా చేతులు ఎత్తేస్తున్న పరిస్థితి కనిపిస్తోంది. ఇదిలా ఉండగా మంత్రివర్గ ఉప సంఘం ఎప్పుడు ఎలాంటి వివరాలు అడుగుతుందో ఆ వివరాలను తక్షణమే అందజేయడానికి సంబంధిత అధికారులు మాత్రం ప్రాథమికంగా సిద్ధపడి ఉన్నారు. ఈనెల 18 నుంచి అసెంబ్లీ సమావేశాలు ఉన్నాయి. ఈ లోగా దీనిపై మంత్రివర్గ ఉప సంఘం ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసే అవకాశం కూడా లేకపోలేదు. గడువు సమీపిస్తున్నందున ప్రభుత్వం దీనిపై ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందో చూడాలి.

## అనంత పద్మనాభవ్రతం సందర్భంగా శాస్త్రోక్తంగా చక్రస్నానం



తిరుమల : తిరుమలలో అనంత పద్మనాభవ్రతం సందర్భంగా శనివారం ఉదయం శ్రీవారి పుష్కరిణిలో శాస్త్రోక్తంగా చక్రస్నానం నిర్వహించారు.అనంత పద్మనాభ వ్రతాన్ని ప్రతి ఏటా తిరుమలలో భాద్రపద శుక్ల చతుర్దశి నాడు నిర్వహిస్తారు. ఈ సందర్భంగా శ్రీవారి ఆలయంలో ఉదయం పూజలు చేసిన తరువాత శ్రీ సుదర్శన చక్రత్తాళ్వారును ఆలయం నుండి ఊరేగింపుగా తీసుకెళ్లి శ్రీ వరాహస్వామి ఆలయం చెంత ఉన్న స్వామి పుష్కరిణిలో పాలు, పెరుగు, తేనె, కొబ్బరినీళ్లు, పసుపు, చందనంతో విశేషంగా అభిషేకం చేపట్టారు. అనంతరం చక్రస్నానం నిర్వహించారు.శ్రీ మహావిష్ణువు అనంతకోటి రూపాలలో కలియుగ ప్రత్యక్ష దైవమైన శ్రీవేంకటేశ్వరస్వామి వారికి ఎంత ప్రాశస్త్యం ఉందో అదేవిధంగా శయన మూర్తిగా శ్రీ అనంత పద్మనాభస్వామికి అంతే వైశిష్ట్యం ఉంది. ప్రతి ఏటా ఈ పర్వదినాన దేశవ్యాప్తంగా ఉన్న 108 శ్రీ వైష్ణవ దివ్యక్షేత్రాలలో అనంత పద్మనాభ వ్రతం నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. తిరుమల 108 శ్రీ వైష్ణవ దివ్య దేశాలలో ప్రధానమైనది కావడంతో అనంత పద్మనాభ వ్రతాన్ని అర్చకులు ఆగమోక్తంగా నిర్వహించారు. తిరుమలలో శ్రీవారి బ్రహ్మోత్సవాలలో చివరి రోజున, వైకుంఠ ద్వాదశి, రథసప్తమి, అనంత పద్మనాభవ్రతం పర్వదినాలలో మాత్రమే చక్రస్నానం నిర్వహిస్తారు.ఈ కార్యక్రమంలో టీటీడీ అదనపు ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరి, ఆలయ డిప్యూటీ ఈవో లోకనాథం, ఇతర అధికారులు విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.


AU SMALL FINANCE BANK
A SCHEDULED COMMERCIAL BANK

# AU SMALL FINANCE BANK LIMITED (A Scheduled Commercial Bank)

నమోదిత కార్యాలయం: 19-ఎ, ధూలేశ్వర్ గార్డెన్, అజ్మీర్ రోడ్, జైపూర్ - 302001 (CIN:L36911RJ1996PLC011381)

**అనుబంధం IV {నియమం 8(1)} స్వాధీనతా ప్రకటన చూడండి**

**"ఫైన్‌కేర్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్", "ఎయు స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్" తో ఏప్రిల్ 01, 2024** నుండి విలీనం అయిందని రుణగ్రహీతలందరికీ మరియు ప్రజలకు తెలియజేయడానికి ఇది. అయితే, కింద సంతకం చేసిన వ్యక్తి "సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ [యాక్ట్, 2002 (54 ఆఫ్ 2002)] కింద AU స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ (షెడ్యూల్డ్ కమర్షియల్ బ్యాంక్) యొక్క అధీకృత అధికారి మరియు సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని సెక్షన్ 13 (12) మరియు రూల్ 3తో చదవబడిన అధికారాలను వినియోగించుకుంటూ, క్రింద పేర్కొన్న తేదీన డిమాండ్ నోటీసు జారీ చేశారు. దిగువ పట్టికలో ఇవ్వబడిన వివరాల ప్రకారం, ఆ నోటీసు అందిన తేదీ నుండి 60 రోజుల్లోపు రుణగ్రహీతలు ఆ నోటీసులో పేర్కొన్న మొత్తాన్ని తిరిగి చెల్లించాలని పిలుపునిచ్చారు: -

| రుణగ్రహీత పేరు / సహ-రుణగ్రహీత తనఖాదారు / హామీదారు / లోన్ అకౌంట్ నెం. | 13(2) నోటీసు తేదీ మరియు వ్యయం | స్వాధీనం చేసుకున్న తేదీ |
|---|---|---|
| (Loan A/C No.) 22660000456192, ముత్యం సంజయ గాంధీపాలకొల్లు, ముత్యంలూథియమ్మ | 15-May-24 15-మే-24 Rs. 6,32,952/- 02-మే-24 నాటికి ఆరు లక్షల ముప్పై రెండు తొమ్మిది వందల యాభై రెండు రూపాయలు మాత్రమే | 01-Sep-25 |
| తనఖా పెట్టిన ఆస్తి వివరణ: బేరింగ్ నెం. చదరపు గజాల విస్తీర్ణం 121 అంటే., స్క్వేర్ మీటర్లు 101.17 సైట్ మరియు R.C.0 బిల్డింగ్ అందులో మరియు R.S>నెం.159/1 కింద అన్నవరం గ్రామం కొవ్వాడ అన్నవరం గ్రామ పంచాయతీ ప్రాంతం, భీమవరం S>R>0, భీమవరం S>R>0, పశ్చిమ గోదావరి మండలం., భీమవరం. తూర్పు: పంచాయత్ రోడ్, పశ్చిమం: ముత్యం సంజయ్ గాంధీ ఇంటి స్థలం., ఉత్తరం: సి షెడ్యూల్ ఆస్తి, దక్షిణం: అసలు మినహా ముత్యం సంజయ్ గాంధీ సైట్. | | |
| (Loan A/C No.) 21660000548301 & 22660001440435, పైడి ఈశ్వర రావు, పైడి మేరీ, పైడి ఇందిర, పైడి లక్ష్మీ | 18-Jul-24 Rs. 14,06,007/-17-జూలై-24 నాటికి పద్నాలుగు లక్షల ఆరు వేల ఏడు రూపాయలు మాత్రమే | 01-Sep-25 |
| తనఖా పెట్టిన ఆస్తి వివరణ: గుమ్మలూరు గ్రామం గుమ్మలూరు గ్రామ పంచాయతీ ప్రాంతం పోడూరు మండలం పాలకొల్లు S.R.O. పశ్చిమ గోదావరి జిల్లా యొక్క R.S. నెం. 373/14 కింద D. నెం. 4-46 ఉన్న 484-0 చదరపు గజాల స్థలం మరియు RCC భవనం ఈ క్రింది సరిహద్దులలో ఉన్నాయి. తూర్పు: రావి నరసింహ మూర్తి స్థలం, పశ్చిమం: రోడ్డు, ఉత్తరం: చిట్టూరి కుటుంబం స్థలం, దక్షిణం: రోడ్డు | | |
| (Loan A/C No.) 22660001438530, బద్దె సందీప్, బద్దె తిమోతి | 27-Aug-24 Rs. 10,10,994/- 19-ఆగస్టు-24 నాటికి పది లక్షల పది వేల తొమ్మిది వందల తొంబై నాలుగు రూపాయలు మాత్రమే | 01-Sep-25 |
| తనఖా పెట్టిన ఆస్తి వివరణ: 129.61 చదరపు గజాల విస్తీర్ణం అంటే, 107 .57 చదరపు మీటర్లు స్థలం మరియు భవనంలో R.S.No.136/1.D.No.5-1/1-26/13, మాధవాయిపాలెం గ్రామం, లకుపేట, 1వ వార్డ్, నర్సాపురం మునిసిపల్ ప్రాంతం, నర్సాపురం సబ్-డివిజన్, నర్సాపురం మండలం, పశ్చిమ గోదావరి జిల్లా.. ఆంధ్రప్రదేశ్ కింది సరిహద్దులలో: తూర్పు: మున్సిపల్ రోడ్.41'05", పశ్చిమం: ఇరిగేషన్ బోధే.41'05", ఉత్తరం: డ్రెయిన్ 29'00 దాటి బద్దె యోవేలు ఇంటి స్థలం", దక్షిణం: బద్దె దానియేలు ఇంటి స్థలం. 27'04" | | |
| (Loan A/C No.) 23660001998283, రావూరి సునీల్ కుమార్ | 18-Sep-24 Rs. 10,40,693/- 17-సెప్టెంబర్-24 నాటికి పది లక్షల నలభై వేల ఆరు వందల తొంబై మూడు రూపాయలు మాత్రమే | 01-Sep-25 |
| తనఖా పెట్టిన ఆస్తి వివరణ: ఒక విస్తీర్ణం 196.5 చ. యార్డులు అంటే, 163 ఆఫ్ సైట్ మరియు Rcc బిల్డింగ్ వెస్ట్రన్ సైడ్ బిపోర్షన్ అందులో బేరింగ్ D. నం. 1-35 R.S. నెం. 140 డి. నెం. 1-35, పెన్నాడ గ్రామం పెన్నాడ గ్రామ పంచాయతీ ప్రాంతం పాలకోడేరు మండలం వీరవాసరం స్రో పశ్చిమ గోదావరి జిల్లా. రెండు వస్తువుల మొత్తం విస్తీర్ణం చ॥ గజాల 393 పెన్నాడ గ్రామం పెన్నాడ డ్రామా పంచాయతీ ప్రాంతం పాలకోడేరు మండలం వీరవాసరం శ్రీ పశ్చిమ గోదావరి జిల్లా. తూర్పు: 1) రావూరి సునీత భవనం భాగం 2) చెరువు గట్టు, పశ్చిమం: 1) వేణుగోపాల స్వామి దేవస్థానం 2) రావూరి సునీత ఇంటి భాగం , ఉత్తరం: 1) చెరువు గట్టు 2) చెరువు గట్టు, దక్షిణం: 1) రావూరి సునీల్ కుమార్‌కు చెందిన స్థలం 2) సూర్యాస్తమయ కుమారుడి నుండి కొంత భాగం. | | |
| (Loan A/C No.) 22660000765751, ఉండి శ్యాంబాబు | 24-Sep-24 Rs. 7,69,849/- 13-సెప్టెంబర్-24 నాటికి ఏడు లక్షల అరవై తొమ్మిది వేల ఎనిమిది వందల నలభై తొమ్మిది రూపాయలు మాత్రమే | 01-Sep-25 |
| తనఖా పెట్టిన ఆస్తి వివరణ: ఆస్తి బేరింగ్ ఎసి.0.03 సెంట్లు 145-2 చ॥గజాలు అంటే, 121.41 స్క్వేర్ మీటర్లు సైట్ మరియు Rcc భవనం అందులో D No 4-125 కింద R.S నెం 159/1 ID నెం. 4-125 అన్నవరం గ్రామ పంచాయతీ అన్నవరం గ్రామ పంచాయతీ భీమవరం శ్రీ భీమవరం మండలం పశ్చిమ గోదావరి జిల్లా అన్నవరం గ్రామం కొవ్వాడ అన్నవరం గ్రామ పంచాయతీ పరిధి భీమవరం శ్రీ భీమవరం మండలం పశ్చిమ గోదావరి జిల్లా తూర్పు: పంచాయతీ రోడ్డు 39.6, పశ్చిమం: పుల్లికొండ రత్నం ఇంటి స్థలం 39.6", ఉత్తరం: పంచాయితీ 00" 33'00" | | |
| (Loan A/C No.) 23660000267856, గారపాటి సూర్యచంద్ర రావు | 24-Sep-24 Rs. 10,10,154/- 13-సెప్టెంబర్-24 నాటికి పది లక్షల పది వేల నూట యాభై నాలుగు రూపాయలు మాత్రమే | 01-Sep-25 |
| తనఖా పెట్టిన ఆస్తి వివరణ: ప్రాపర్టీ బేరింగ్ నం ఒక విస్తీర్ణం చ. యార్డులు 72.60 సైట్ మరియు R S నెం-314/2A, D.N.31-58, పెనుగొండ-చెరుకువాడ పెనుగొండ మండలం, పశ్చిమ గోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్ తూర్పు: పెచ్చెట్టి లక్ష్మి స్థలం, పశ్చిమం: రోడ్డు, ఉత్తరం: గుడాల దేవి స్థలం, దక్షిణం: కరిగినేడి స్థలం | | |
| (Loan A/C No.) 22660000449926 & 23660000672463, కాకిలేటి ముత్యాలు, కాకిలేటి కోటేశ్వర రావు | 30-Sep-24 Rs. 8,49,350/- 13-సెప్టెంబర్-24 నాటికి ఎనిమిది లక్షల నలభై తొమ్మిది వేల మూడు వందల యాభై రూపాయలు మాత్రమే | 01-Sep-25 |
| తనఖా పెట్టిన ఆస్తి వివరణ: 210 చదరపు మీటర్ల విస్తీర్ణంలో, 174.93 చదరపు మీటర్ల విస్తీర్ణంలో ఉన్న స్థలం మరియు భవనం, D.No. 4-100/1 Ac.0-14 1/2 లోపు 10-02 సెంట్లు మరియు R.S.No. 80/1 లోపు ఉన్న మొత్తం విస్తీర్ణం మొగల్తూరు గ్రామ పంచాయతీ ప్రాంతం, మొగల్తూరు మండలం, మొగల్తూరు S.R.O. పశ్చిమ గోదావరి జిల్లా. తూర్పు: D భాగంలో పేర్కొన్న ఆస్తి, పశ్చిమం: B భాగంలో 2వ అంశం ఆస్తి, ఉత్తరం: చెన్నప్రగడ రత్నమాల సరిహద్దు గోడ, దక్షిణం: హైవే రోడ్ మార్జిన్ | | |
| (Loan A/C No.) 23660001970575, పుచ్చకాయల సుదర్శన్ రావు | 01-Feb-25 Rs. 7,17,326/- 16-జనవరి-25 నాటికి ఏడు లక్షల ముప్పై రెండు వేల మూడు వందల ఇరవై ఆరు రూపాయలు మాత్రమే | 01-Sep-25 |
| తనఖా పెట్టిన ఆస్తి వివరణ: 108.9 చదరపు గజాల విస్తీర్ణం అంటే, 90.93 స్క్వేర్ మీటర్లు సైట్ మరియు Rcc భవనం D No 21-71 పూర్తి ఎసిలో 0-66 సెంట్లు రూ. 789/17లో మొగల్తూరు రెవెన్యూ గ్రామం మొగల్తూరు జిల్లా మొగల్తూరు పశ్చిమ అడల్‌తూరు జిల్లా మొగల్తూరు రెవెన్యూ గ్రామం అడల్‌తూర్ పశ్చిమ గ్రామం. తూర్పు: పుచ్చకాయల శ్రీను స్థలం, పడమర: తేలు శామ్యూల్ స్థలం, ఉత్తరం: పుచ్చకాయల కొండయ్య మిగిలిన స్థలం, దక్షిణం: గ్రామ పంచాయతీ సిమెంట్ రోడ్డు | | |
| (Loan A/C No.) 23660000671835, పేరం రాంబాబు | 04-Apr-25 Rs. 6,16,591/- 26-మార్చి-25 నాటికి ఆరు లక్షల పదహారు వేల ఐదు వందల తొంబై ఒక్క రూపాయలు మాత్రమే | 01-Sep-25 |
| తనఖా పెట్టిన ఆస్తి వివరణ: R.S.N0.699/4 లో D.N0.1-97 కి సమీపంలో ఉన్న D.No.1-100, నందమురుగరువు H/O. వీరవాసరం, వీరవాసరం సబ్-డివిజన్, వీరవాసరం మండలం, పశ్చిమ గోదావరి జిల్లా - ఈ క్రింది సరిహద్దులు మరియు కొలతలలో ఉన్న స్థిరాస్తి యొక్క మొత్తం భాగం మరియు పార్శిల్. తూర్పు: 10' వెడల్పు మార్గం, 45'0", పశ్చిమం: కలిదిండి వెంకట సుబ్బరాజు భూమి, 45'0" ఉత్తరం: D" షెడ్యూల్ 1వ ఐటెమ్ ప్రాపర్టీ, 39'6", దక్షిణం: B" షెడ్యూల్ 1వ ఐటెమ్ ప్రాపర్టీ, 38'6". | | |
| (Loan A/C No.) 23660001584452, భూపతిరాజు రామకృష్ణం రాజు | 04-Apr-25 Rs. 5,14,155/- 26-మార్చి-25 నాటికి ఐదు లక్షల పద్నాలుగు వేల నూట యాభై ఐదు రూపాయలు మాత్రమే | 01-Sep-25 |
| తనఖా పెట్టిన ఆస్తి వివరణ: (ఒరిజినల్ రెజిడ్. పార్టిషన్ డీడ్ డాక్యుమెంట్. నం. 2770 / 2023 ప్రకారం) చ.క. గజాలు 301-79 అనగా 252,32 చ॥మీటర్ల సైట్ మరియు Rcc భవనం R S నెం. 68/1లో D. నం. 1-18 బేరింగ్ చేయబడింది. తూర్పు: భూపతిరాజు రాధా కృష్ణ కుమారి యొక్క స్థలం మరియు ఇల్లు 58.0, పశ్చిమం: పంచాయితీ సిమెంట్ రోడ్ 58.0, ఉత్తరం: ఇందుకూరి సత్యనారాయణ రాజు ఉన్న స్థలం 5.0 మార్గం వెడల్పు 46'11", దక్షిణం: భూపతిరాజు అప్పల రాజు ఇల్లు మరియు స్థలం 46'9' | | |
| (Loan A/C No.) 24660001022179, కొట్టు కుమారి | 29-Apr-25 Rs. 8,47,299/- 25-ఏప్రియల్-25 నాటికి ఎనిమిది లక్షల నలభై ఏడు వేల రెండు వందల తొంబై తొమ్మిది రూపాయలు మాత్రమే | 01-Sep-25 |
| తనఖా పెట్టిన ఆస్తి వివరణ: చదరపు గజాల విస్తీర్ణం 72 అంటే, చదరపు మీటర్లు 61 స్థలం మరియు భవనం అందులో D నెం 1-179/2 R S నెం 59/11 పసలదీవి గ్రామం H/0 L B చెర్ల నరసాపురం సరో నరసాపురం మండలం పశ్చిమ గోదావరి జిల్లా తూర్పు నుండి పడమర వరకు 36 చదరపు గజాలు మరియు ఉత్తరం నుండి దక్షిణం వరకు 36 చదరపు గజాలు దాని ప్రస్తుత మరియు భవిష్యత్తు నిర్మాణంతో పాటు తూర్పు: రోడ్డు, పడమర: తోట వెంకటరావు ఇంటి స్థలం, ఉత్తరం: ఉప్పులూరి నీలాదేవి ఇంటి స్థలం, దక్షిణం: పంచాయతీ రోడ్డు | | |
| (Loan A/C No.) 22660001029400, మొహమ్మద్ గౌస్ ఖైఫ్ | 24-Dec-24 Rs. 10,09,797/-12-డిసెంబర్-24 నాటికి పది లక్షల తొమ్మిది వేల ఏడు వందల తొంబై ఏడు రూపాయలు మాత్రమే | 01-Sep-25 |
| తనఖా పెట్టిన ఆస్తి వివరణ: అన్నమయ్య జిల్లా వాయల్పాడు ఉప జిల్లా గుర్రంకొండ మండలం గుర్రంకొండ గ్రామ పంచాయతీ గుర్రంకొండ గ్రామం సర్వే నం. 277 4వ వార్డు తాలిమ్ వీధి బత్తిలబండ దగ్గర ఆ స్థలంలో నిర్మించిన భవనం తలుపు నం. 4-111-1 మరియు స్థలం. 1260 చదరపు అడుగులు లేదా 140 చదరపు గజాలు లేదా 117.600 చదరపు మీటర్ల స్థలం మరియు ఆ స్థలంలో నిర్మించిన భవనం తూర్పు-పడమర 19 అడుగులు లేదా 5.795 మీటర్లు ఉత్తరం-దక్షిణం 12 అడుగులు లేదా 3.660 మీటర్లు కొలతలు 228 చదరపు అడుగులు లేదా 20.7252 చదరపు మీటర్లు కొలతలు. ఆ భవనం అఫిక్స్ డోర్స్ డోర్‌ఫ్రేమ్స్ రూఫ్ ఫ్లోర్ ఎలక్ట్రిసిటీ సర్వీస్ నం. 4494 వాటర్ ట్యాప్ నార్తర్న్ సైడ్ వాల్ 1/2 షేర్ హక్కులు ప్రస్తుతం ఇంటి తలుపు నం. 4-111-1 కొత్త అసెస్‌మెంట్ నం. 2213 మరియు ఆ భవనం అన్ని ఫిక్చర్లు మరియు దానిపై ఫిట్టింగ్‌లు. తూర్పు: చాన్బు ఇల్లు, పశ్చిమం: మహబూబ్ బాషా గుణవర్ధనం మరియు లేన్ వే, ఉత్తరం: అఖిల ఇల్లు, దక్షిణం: ఖాదర్ భాషా ఇల్లు మహబూబ్ బాషా మరియు హరున్ | | |
| (Loan A/C No.) 22660000879736, ఇంజేటి శ్రీనివాస కుమార్ పాలకొల్లు, ఇంజేటి వెంకటలక్ష్మి | 15-May-24 Rs. 10,51,165/- 02-మే-24 నాటికి పది లక్షల యాభై ఒక్క వేల నూట అరవై ఐదు రూపాయలు మాత్రమే | 02-Sep-25 |
| తనఖా పెట్టిన ఆస్తి వివరణ: లక్కవరం గ్రామం, లక్కవరం గ్రామ పంచాయతీ ప్రాంతం, మల్కిపు రామ్ మాడల్, తూర్పు గోదావరి జిల్లా, అంబేద్కర్ రోడ్డులోని R.S.No.182-11 కింద 290.4 చదరపు గజాల విస్తీర్ణం సెంట్లు, పూర్తి భూమి ఎక. 0-11 సెంట్లు.ఆంధ్రప్రదేశ్, ఈ క్రింది సరిహద్దులు మరియు కొలతలు: తూర్పు: 8' వెడల్పు మరియు ఇంజేటి భాస్కర రావు, ఇంజేటి సుబ్బారావు స్థలాలు, పశ్చిమం: ఇంజేటి టాటా రావు స్థలం, ఉత్తరం: ఇంజేటి వెంకట లక్ష్మి స్థలం, దక్షిణం: ఇంజేటి భాస్కర రావు స్థలం | | |

| రుణగ్రహీత పేరు / సహ-రుణగ్రహీత తనఖాదారు / హామీదారు / లోన్ అకౌంట్ నెం. | 13(2) నోటీసు తేదీ మరియు వ్యయం | స్వాధీనం చేసుకున్న తేదీ |
|---|---|---|
| (Loan A/C No.) 21660000848057 & 23660000030403, వీర పాండురాంగారావు పాలకొల్లు, వీర నాగమణి | 25-Jun-24 Rs. 11,48,554/- 20-జూన్-24 నాటికి పదకొండు లక్షల నలభైఎనిమిది వేల ఐదు వందల యాభై నాలుగు రూపాయలు మాత్రమే | 02-Sep-25 |
| తనఖా పెట్టిన ఆస్తి వివరణ: జిరాయతి డ్రై యాన్ విస్తీర్ణం 0-04 సెంట్లు అంటే, చదరపు గజాలు 217.8 విస్తీర్ణంలో ఉన్న స్థలం మరియు ఆర్‌సిసి భవనం డి. నెం. 6-84 మరియు ఆర్.ఎస్. నెం. 164-2 కింద ఆంథర్వేదిపాలెం గ్రామం, ఆంథర్వేదిపాలెం రెవెన్యూ ప్రాంతం సఖినేటిపల్లి మండలం మల్కిపురం ఎస్ఆర్‌ఓ, తూర్పు గోదావరి జిల్లా. మోర్ట్‌గాగోర్ 1) శ్రీ వీర పాండు రంగారావు S/0 దివంగత ఆది నారాయణ మోర్ట్‌గాగోర్ కింది సరిహద్దుల్లో. తూర్పు: నరసింహ మూర్తి భూమి, పశ్చిమం: వీర కృష్ణ సూర్యకాంత రావు భూమి, ఉత్తరం: ఉమ్మడి మార్గం, దక్షిణం: వీర త్రినాథ్ బాబు భూమి | | |
| (Loan A/C No.) 21660000801856 & 22660001440945, గెడ్డం నాగేశ్వర రావు | 26-Aug-24 Rs. 11,54,425/-19-ఆగస్టు-24 నాటికి పదకొండు లక్షల యాభరై నాలుగు వేల నాలుగు వందల ఇరవై ఐదు రూపాయలు మాత్రమే | 02-Sep-25 |
| తనఖా పెట్టిన ఆస్తి వివరణ: 0-03 సెంట్లు అంటే చదరపు గజాల 145.2 భూమి మరియు ఆర్‌సిసి భవనం ఉన్న ఆస్తి దీనిలో 2-24 సెంట్ల భూమి దగ్గర పాత డి.నెం. 2-48 మరియు కొత్త డి.నెం. 2-50 కింద కత్తిమండ గ్రామం దగ్గర పాత డి.నెం. 2-48 మరియు కొత్త డి.నెం. 2-50 దగ్గర కత్తిమండ గ్రామ పంచాయతీ ప్రాంతం మలికిపురం మండలం మలికిపురం దక్షిణ ప్రాంతం, తూర్పు గోదావరి జిల్లా కింది సరిహద్దులు మరియు కొలతలు:- తూర్పు: ఇరిగేషన్ కెనాల్ బండ్ రోడ్ (గ్రావెల్), పశ్చిమం: ఆరెటి స్త్యనారాయణ లాండా, ఉత్తరం: చొప్పల్ ఇస్సాకు భూమి, దక్షిణం: బోనం వెంకటేశ్వర రావు భూమి | | |
| (Loan A/C No.) 21660000601332 & 22660001441323, చొప్పల విజయ బాబు | 23-Sep-24 Rs. 12,05,999/- 13-సెప్టెంబర్-24 నాటికి పన్నెండు లక్షల ఐదు వేల తొమ్మిది వందల తొంబై తొమ్మిది రూపాయలు మాత్రమే | 02-Sep-25 |
| తనఖా పెట్టిన ఆస్తి వివరణ: స్థిరాస్తి యొక్క అన్ని భాగాలు మరియు పార్శిల్ 0-07 1/4 విస్తీర్ణంలో ఉన్నవి అంటే చదరపు గజాలు 350.0 మరియు R.C.C భవనం అందులోని D.No. 3-67/1 పూర్తి Ac.1-09 సెంట్లు R.S.No.131-2 కింద ఉన్నవి, సఖినేటిపల్లి మండలం మల్కిపురం సబ్ రిజిస్ట్రార్ తూర్పు గోదావరి జిల్లా కింది సరిహద్దులు మరియు కొలతలు:- జిరాయతి పాడి Ac.0-07 విస్తీర్ణం 1/4 అనగా చదరపు గజాలు 350.9 మరియు R.C.C భవనం అందులోని D.No.3-67/1 పూర్తి Ac.1-09 సెంట్లు R.S.No.131-2 కింద తూర్పు: యడ్ల లక్ష్మి సరిహద్దుల భూమి, పశ్చిమం: జిల్లెల్ల జనార్ధనరావు, ఉత్తరం: జిల్లెల్ల నాథ్నియేలు భూమి, దక్షిణం: రోడ్డు | | |
| (Loan A/C No.) 22660000219740 & 22660001434537, బీర తాతయ్య, బీర మరియమ్మ | 30-Sep-24 Rs. 9,19,878/- 13-సెప్టెంబర్-24 నాటికి తొమ్మిది లక్షల పంతొనిమిది వేల ఎనిమిది వందల డెబ్బై ఎనిమిది రూపాయలు మాత్రమే | 02-Sep-25 |
| తనఖా పెట్టిన ఆస్తి వివరణ: ఆస్తి సంఖ్య విస్తీర్ణం ఎ.0-07 సెంట్లు అంటే చదరపు గజాలు 338.8 భూమి మరియు దానిలో ఉన్న భవనం D నెం-2-209 లో పూర్తి Ac. 8-35 సెంట్లులో R.S.No.188-2B కింద, గోంది గ్రామ పంచాయతీ ప్రాంతం, మల్కిపురం, సబ్-డివిజన్, సఖినేటిపల్లి మండలం, తూర్పు గోదావరి జిల్లా. తూర్పు: రోడ్డు, పడమర: చంపతి శివరామ కృష్ణ మరియు చెంపటి వసుంధర భూమి, ఉత్తరం: పాటి గెడ్డమ్మ భూమి, దక్షిణం: జవ్వాడి శేషారావు భూమి | | |
| (Loan A/C No.) 21660000718042 & 22660001105237, Veera వీర సూరిబాబు | 13-Nov-24 Rs. 11,00,312/- 14-అక్టోబర్-24 నాటికి పదకొండు లక్షల మూడు వందల పన్నెండు రూపాయలు మాత్రమే | 02-Sep-25 |
| తనఖా పెట్టిన ఆస్తి వివరణ: విస్తీర్ణం Ac 0-03 సెంట్లు అనగా 145.2 చదరపు గజాలు పూర్తి స్థలం Ac 2-12 సెంట్లు మరియు డోర్ నెం. 6-69 రూ. నెం. 164/2 కింద అంతర్వేదిపాలెం గ్రామం అంతర్వేదిపాలెం గ్రామ పంచాయతీ ప్రాంతం మల్కిపురం స్రో సఖినేటిపల్లి మండలం తూర్పు గోదావరి జిల్లా తూర్పు: పంచాయతీ రోడ్డు, పశ్చిమం: F' షెడ్యూల్ భూమి, ఉత్తరం: పంచాయతీ రోడ్డు, దక్షిణం: E' షెడ్యూల్ భూమి | | |
| (Loan A/C No.) 22660000777118 & 23660001384158, ఉర్రంకి దుర్గానరేష్ | 16-Aug-24 Rs. 9,59,900/- 13-ఆగస్టు-24 నాటికి తొమ్మిది లక్షల యాభై తొమ్మిది వేల తొమ్మిది వందల రూపాయలు మాత్రమే | 02-Sep-25 |
| తనఖా పెట్టిన ఆస్తి వివరణ: 193.6 చదరపు గజాల విస్తీర్ణంలో 0-04 సెంట్లు దక్షిణం వైపు రూ. 913/1 స్థలంలో RCC భవనంతో పాటు D.No. 3-213 (ఇంటి పన్ను రసీదు D.No.- 242 ప్రకారం) ఉంది. కోనసీమ జిల్లా అమలాపురం మండలం కామనగరువు గ్రామం మరియు గ్రామ పంచాయతీ వద్ద ఉంది. సరిహద్దు: పైన పేర్కొన్న సరిహద్దులు 193.6 చదరపు గజాల విస్తీర్ణంలో RCC పైకప్పు ఇల్లు సాధారణ మార్గాలు మరియు అన్ని సౌకర్య మార్గాలు తూర్పు: 6 అడుగుల వెడల్పు కామన సత్తిరాజు భూమి, పశ్చిమం: దాసరి భాస్కరరావు ఇల్లు మరియు స్థలం, ఉత్తరం: సి మార్క్ షేర్ హోల్డర్ స్థలం, దక్షిణం: కామనగరువు ప్రధాన రహదారి | | |
| (Loan A/C No.) 22660000164712, పెచ్చెట్టి శ్రీనివాస వర ప్రసాద్ | 28-Nov-24 Rs. 6,99,301/- 28-నవంబర్-24 నాటికి ఆరు లక్షల తొంబై తొమ్మిది వేల మూడు వందల ఒక్క రూపాయలు మాత్రమే | 02-Sep-25 |
| తనఖా పెట్టిన ఆస్తి వివరణ: మామిడికుదురు గ్రామం మరియు గ్రామ పంచాయతీ ప్రాంతంలో ఉన్న RCC టెర్రస్డ్ ఇంటితో పాటు 145.2 చదరపు గజాలు లేదా 121.968 చదరపు మీటర్ల స్థలం మామిడికుదురు గ్రామం మరియు R Sy No 215/3 లో ఉంది. మామిడికుదురు మండలం మామిడికుదురు SRO తూర్పు గోదావరి జిల్లా పైన పేర్కొన్న సరిహద్దుల లోపల 145.2 చదరపు గజాలు లేదా 121.968 చదరపు మీటర్ల స్థలం RCC టెర్రస్డ్ ఇంటితో పాటు సాధారణ మార్గాలు మరియు అన్ని సులభతర హక్కులతో తూర్పు: భూమి కుడుపూడి సుబ్బారావుకు చెందినది, పశ్చిమం: పంచాయతీ రోడ్డు, ఉత్తరం: భూమి కుడుపూడి గోపాలంశెట్టి మరియు ఇతరులకు చెందినది, దక్షిణం: భూమి కుడుపూడి సుబ్బారావుకు చెందినది. | | |
| (Loan A/C No.) 23660001872690, బొమ్ము శ్రీనివాసు, | 13-Nov-24 Rs. 7,04,138/- 14-అక్టోబర్-24 నాటికి ఏడు లక్షల నాలుగు వేల నూట ముప్పై ఎనిమిది రూపాయలు మాత్రమే | 02-Sep-25 |
| తనఖా పెట్టిన ఆస్తి వివరణ: డాక్యుమెంట్ నం. 8159/2023. డాక్టర్ బి ఆర్ అమ్బేద్కర్ కోనసీమ జిల్లా గతంలో తూర్పు గోదావరి జిల్లా I పోలవరం సబ్ రిజిస్ట్రీ I పోలవరం మండలం యెదుర్లంక గ్రామ పంచాయతీ యర్రుర్లంక గ్రామ గ్రామకాంతం ఆర్ ఎస్ నం. 54/1 ఆర్‌సిసి భవనంతో కూడిన 110.97 చదరపు గజాల స్థలం పూర్తి డోర్ నెం. 3-223 (ఆస్తి పోలవరం సబ్ రిజిస్ట్రీలో ఉంది కానీ రిజిస్ట్రేషన్ అమలాపురం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో జరిగింది) ఆర్‌సిసి భవనంతో పాటు 110.97 చదరపు గజాల స్థలం విస్తీర్ణంలో ప్రకటన అన్ని సౌలభ్య హక్కులతో కూడిన సాధారణ మార్గాలతో కూడిన ఇల్లు, తూర్పు: పెనుమత్స సుబ్బరాజు స్థలం, పశ్చిమం: రోడ్డు, ఉత్తరం: బొంతు నాగేశ్వరరావు భవనం, దక్షిణం: చల్లపల్లి సత్తిబాబు భవనం ఆర్‌సిసి భవనం | | |
| (Loan A/C No.) 23660002290057, ముగ్గు చిన్న రామస్వామి | 31-Dec-24 Rs. 11,18,862/- 12-డిసెంబర్-24 నాటికి పదకొండు లక్షల పద్దెనిమిది వేల ఎనిమిది వందల అరవై రెండు రూపాయలు మాత్రమే | 02-Sep-25 |
| తనఖా పెట్టిన ఆస్తి వివరణ: డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా రాజోలు సబ్ రిజిస్టర్ రాజోలు మండలం ముల్కిపల్లి గ్రామం రూ. నెం. 58/28 విస్తీర్ణం 0.03.50 సెంట్లు లేదా 169.4 చదరపు గజాలు ఖాళీగా ఉన్న స్థలం ప్రస్తుతం ఆర్‌సిసి భవనం తలుపు నెం. 1-144/1 ఉనికిలో ఉంది తూర్పు: రోడ్డు, పడమర: కళ్యాణి దోసలు భూమి, ఉత్తరం: ఇంగువ ఏడుకొండలు భూమి, దక్షిణం: ఇంగువ సుబ్బారావు భూమి | | |
| (Loan A/C No.) 24660001603766, కడలి సత్య శ్రీనివాస రావు, కడలి సుబ్బులక్ష్మీ | 08-May-25 Rs. 10,09,968/- 08-మే-25 నాటికి పది లక్షల తొమ్మిది వేల తొమ్మిది వందల అరవై ఎనిమిది రూపాయలు మాత్రమే | 02-Sep-25 |
| తనఖా పెట్టిన ఆస్తి వివరణ: షెడ్యూల్ 09-09-2022 (Regd.సెటిల్‌మెంట్ డీడ్, పత్రం.నెం.2477/2024 ప్రకారం) Ac.0-08 సెంట్ల పరిధి అంటే, చ॥గజాలు 387.2 సైట్ మరియు ఉత్తరం వైపున, Ac.0-16లో B.4 సెంట్లు లేవు. శ్రీ కడలి సత్య శ్రీనివాసరావు S/0 వీరంశెట్టి, D.No 8-253, పాత గన్నవరం గ్రామం, పాత గన్నవరం మండలం, Dr.B.R అంబేద్కర్ కోనసీమ జిల్లా. తూర్పు: దొమ్మేటి వెంకట శివరామన్ భూమి, పడమర: రోడ్డు, ఉత్తరం: కడలి చిట్టి బాబు, కడలి వీర వెంకట సత్యనారాయణ భూమి., దక్షిణం: కడల్ రామ వెంకటేశ్వరరావు భూమి. | | |
| (Loan A/C No.) 22660001440405, కంకిపాటి కృష్ణ రావు, కంకిపాటి పెద్దింట్లు | 27-Aug-24 Rs, 10,23,507/-19-ఆగస్టు-24 నాటికి పది లక్షల ఇరవై మూడు వేల ఐదు వందల ఏడు రూపాయలు మాత్రమే | 03-Sep-25 |
| తనఖా పెట్టిన ఆస్తి వివరణ: 435-6 చదరపు గజాల విస్తీర్ణం అంటే, 361.54 చ. మీటర్లు ఆఫ్ సైట్ అంటే, R.S.No.439-4.D.No.10-83, H/O నీరుల్లిపాలెం, D.No.10-84 బేరింగ్ అటాచెడ్ హౌస్ తొలగించబడింది. వల్లూరు, వల్లూరు గ్రామం వల్లూరు గ్రామ పంచాయతీ ప్రాంతం, ఆచంట సబ్ డివిజన్, ఆచంట మండలం, పశ్చిమగోదావరి జిల్లా.. ఆంధ్రప్రదేశ్ కింది సరిహద్దుల్లో తూర్పు: పంచాయతీ సిమెంట్ రోడ్డు., పశ్చిమం: చెల్లం వర ప్రసాద్, ఉత్తరం: సొంత భూమి మరియు పంచాయతీ చెరువు గట్టు., దక్షిణం: మంగం సౌదామణి, కోట రాఘవులు ఇల్లు. | | |
| (Loan A/C No.) 21660000683306 & 22660000980245, మల్లరపు నాంచారమ్మ, మల్లరపు బాలాజీ | 16-Aug-24 Rs. 19,84,728/- 13-ఆగస్టు-24 నాటికి పంతొనిమిది లక్షల ఎనభై నాలుగు వేల ఏడు వందల ఇరవై ఎనిమిదిరూపాయలు మాత్రమే | 03-Sep-25 |
| తనఖా పెట్టిన ఆస్తి వివరణ: స్థిరాస్తి ఉన్న సంఖ్య ప్రకాశం జిల్లా, చీరాల సూద్ జిల్లా, చీరాల మండలం, చీరాల పాత మున్సిపల్ వార్డ్ నం.9, ప్రస్తుత మున్సిపల్ వార్డ్ నం.1, పంచాయతీ బోర్డు వార్డ్ నం. 3, పాత బ్లాక్ నం.2, ప్రస్తుత బ్లాక్ నం.26, టి.ఎస్. వార్డ్ నం.9, టి.ఎస్. నం.12/1 = చీరాల గ్రామం S. నం. 206/1, పాత తలుపు నం.1-26-18, ప్రస్తుత తలుపు నం.1-26-18/1, అసెస్‌మెంట్ నం.1032021020, S.C. నం. 4411502012364, 4411502017151, విస్తీర్ణం 133.33 చదరపు గజాలు = 111.46 చదరపు అడుగులు. మీటర్ల స్థలం మరియు ఒక RCC పైకప్పు గల నిర్మాణ ఇల్లు అందులో అన్ని ఫిట్టింగ్‌లు మరియు అన్ని ఫిట్టింగ్‌లతో మరియు అన్ని సడలింపు హక్కులతో కింది సరిహద్దులలో (450 చదరపు అడుగులు Rcc) ఉంది తూర్పు: బండారు శ్రీను గోడ 40'00" పడమర: ఈ ఆస్తి యొక్క కాంపౌండ్ వాల్‌కు ఆనుకొని ఉన్న పాలపట్ల వెంకటేశ్వర రెడ్డి ఆస్తి-40'-00" ఉత్తరం: మున్సిపల్ రోడ్ 3000" దక్షిణం: ఈ ఆస్తి యొక్క కాంపౌండ్ వాల్‌కు ఆనుకొని ఉన్న %వీ%. పానకలు స్థలం 30'00", | | |

రుణగ్రహీత మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమైనందున, పైన పేర్కొన్న పట్టికలో పేర్కొన్న తేదీలో పేర్కొన్న నియమంలోని సెక్షన్ 13(4)తో పాటు [చట్టం 2002] సెక్షన్ 13(4) కింద అతనికి/ఆమెకు ఇవ్వబడిన అధికారాలను ఉపయోగించి, పైన పేర్కొన్న పట్టికలో వివరించిన ఆస్తిని క్రింద సంతకం చేసిన వ్యక్తి స్వాధీనం చేసుకున్నాడని రుణగ్రహీతకు మరియు ప్రజలకు నోటీసు ఇవ్వబడింది. "సెక్యూర్డ్ ఆస్తులను రీడీమ్ చేయడానికి అందుబాటులో ఉన్న సమయానికి సంబంధించి, అంటే ఈ సమాచారం నుండి 30 రోజులలోపు, నియమం 8 (6)తో పాటు చట్టంలోని సెక్షన్ 13లోని సబ్ సెక్షన్ (8)లోని నిబంధనలకు రుణగ్రహీత దృష్టిని ఆహ్వానించబడ్డాడు."
ముఖ్యంగా రుణగ్రహీత మరియు సాధారణంగా ప్రజలు ఆస్తితో వ్యవహరించవద్దని ఇందుమూలంగా హెచ్చరిస్తున్నారు మరియు ఆస్తితో ఏవైనా లావాదేవీలు పైన పేర్కొన్న పట్టికలో పేర్కొన్న మొత్తం మరియు దానిపై వడ్డీకి **AU స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ (ఒక షెడ్యూల్డ్ కమర్షియల్ బ్యాంక్)** ఛార్జీకి లోబడి ఉంటాయి.

తేది : 06/09/2025
స్థలం : ఆంధ్రప్రదేశ్

సం/-
అధీకృత అధికారి AU స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్

## జనాభా భారతావనికి వరం!

భారతదేశం ఈ రోజు ఒక అరుదైన చారిత్రక దశలో ఉంది. ప్రపంచంలోని అనేక దేశాలు వృద్ధాప్యం వైపు దూసుకుపోతుండగా, భారత్ మాత్రం యువత శక్తితో ఉత్సాహంగా ముందుకు సాగుతోంది. ఐక్యరాజ్యసమితి తాజా గణాంకాల ప్రకారం 2024 నాటికి భారత్ ప్రపంచంలోనే అత్యధిక జనాభా కలిగిన దేశంగా చైనాను దాటింది. కానీ ఇది కేవలం సంఖ్యా విశిష్టత మాత్రమే కాదుబీ ఈ జనాభా నిర్మాణం మన భవిష్యత్తుకు గొప్ప ఆస్తి. జపాన్లో వృద్ధుల సంఖ్య మొత్తం జనాభాలో మూడో వంతుకి చేరింది. అక్కడ పుట్టుక రేటు అంత తక్కువగా ఉంది కాబట్టి, పని వయసులో ఉన్న మనుషులు వేగంగా తగ్గిపోతున్నారు. దక్షిణ కొరియాలో పరిస్థితి ఇంకా తీవ్రమైంది బీ అక్కడ సగటు కుటుంబం ఒక బిడ్డకన్నా తక్కువగా కలిగి ఉంది. యూరప్లోని ఇటలీ, జర్మనీ, స్పెయిన్ వంటి దేశాలు కూడా ఇదే దారిలో ఉన్నాయి. చైనాలో గత కొన్ని దశాబ్దాల "ఒకే ఒక్క బిడ్డ" విధానం వల్ల, ఇప్పుడు అక్కడ యువత సంఖ్య తగ్గిపోతోంది, వృద్ధుల సంఖ్య పెరుగుతోంది. ఈ మార్పు వారి ఆర్థిక వ్యవస్థకు పెద్ద సవాలుగా మారింది. ఈ దేశాల్లో శ్రామిక లోటు తీవ్రమవుతోంది. పరిశ్రమలు, సాంకేతిక రంగాలు, ఆరోగ్య సేవలు బీఅన్నింటికీ పని చేసే చేతులు కావాలి కానీ, దొరకడం లేదు. ఫలితంగా, ఆర్థిక వృద్ధి మంద గిస్తుం ది, పింఛన్ భారాలు పెరుగుతాయి, ఉత్పాదకత తగ్గిపోతుంది. ఇలాంటి సమయంలో, భారత్ పరిస్థితి మాత్రం పూర్తిగా భిన్నంగా ఉంది.

మన దేశంలో 65% కంటే ఎక్కువ మంది 35 ఏళ్ల లోపు ఉన్నారు. ఇది ప్రపంచం లో చాలా అరుదైన విషయం. ఇంత పెద్ద మొత్తంలో యువత ఉన్న దేశాలు చాలా తక్కువ. ఈ యువతకు సరైన విద్య, నైపుణ్యాలు, అవకాశాలు ఇస్తే, వారు దేశ ఆర్థిక వ్యవస్థను మాత్రమే కాదు, ప్రపంచ ఆర్థిక వ్యవస్థను కూడా ముందుకు నడిపే శక్తిగా మారగలరు. ప్రపంచంలోని అనేక దేశాలు ఇప్పుడు శ్రామిక శక్తి లోటును భర్తీ చేయడానికి వలసలను ప్రోత్సహిస్తున్నాయి. ఆస్ట్రేలియా, కెనడా, జర్మనీ వంటి దేశాలు నేరుగా భారత్, ఆఫ్రికా, దక్షిణ ఆసియా దేశాల నుంచి యువతను ఆహ్వాని స్తున్నాయి. ఈ పరిస్థితి భారత్కు మరింత లాభదాయకం అవుతుంది, ఎందుకంటే మన యువత ప్రపంచంలో వివిధ రంగాల్లో పని చేస్తూ, విదేశీ మారక ద్రవ్యాన్ని సంపాదించడమే కాకుండా, భారతదేశానికి గ్లోబల్ ప్రభావాన్ని కూడా తెస్తారు. అందుకే, ప్రపంచంలో జనాభా తగ్గుతున్న ఈ కాలంలో, భారత్కి ఉన్న ఈ యువత బలం ఒక చారిత్రక అవకాశం. ఇది సరిగ్గా ఉపయోగిస్తే, భారత్ 21వ శతాబ్దంలో ఆర్థిక, రాజకీయ, సాంకేతిక శక్తిగా ఎదగడం ఖాయం.

ప్రపంచంలో ఈరోజు ఒక పెద్ద మార్పు జరుగుతోంది. చాలా దేశాల్లో పిల్లల సంఖ్య తగ్గిపోతోంది. దీని వల్ల అక్కడ యువత సంఖ్య తగ్గిపోతూ, వృద్ధుల సంఖ్య పెరుగుతోంది. దీన్ని జనాభా తగ్గుదల అంటారు. ఒక దేశంలో ప్రతి కుటుంబం సగటున కనీసం 2 పిల్లలను కనకపోతే, ఆ దేశ జనాభా తగ్గిపోతుంది. జపాన్లో ఈ పరిస్థితి చాలా కాలంగా ఉంది. అక్కడ ప్రతి కుటుంబం సగటున 1.3 పిల్లలకంటే తక్కువకే పుట్టిస్తున్నారు. అందుకే అక్కడ 65 ఏళ్ల పైబడిన వాళ్లు మొత్తం జనాభాలో మూడో వంతు అయ్యారు. పని చేయడానికి యువత తక్కువగా ఉండడం వల్ల, అక్కడి ఆర్థిక వ్యవస్థ నెమ్మదిగా పడిపోతోంది.

దక్షిణ కొరియాలో పరిస్థితి ఇంకా కష్టంగా ఉంది. అక్కడ పుట్టుక రేటు కేవలం 0.7 మాత్రమే. అంటే దంపతులకు ఒక పిల్ల కూడా పుట్టడం లేదు. వచ్చే 30 ఏళ్లలో అక్కడ పని చేసే యువత సంఖ్య సగానికి తగ్గిపోతుంది. చైనాలో కూడా ఇదే పరిస్థితి మొదలైంది. ఒకప్పుడు అక్కడ "ఒక బిడ్డ" నియమం ఉండేది. దాంతో చాలాకాలం పిల్లల సంఖ్య తక్కువగా వచ్చింది. ఇప్పుడు ఆ నియమం తీసివేసినా, ప్రజలు ఎక్కువ పిల్లలు పెట్టడం లేదు. జీవన ఖర్చు ఎక్కువ కావడం, చదువుల ఖర్చులు, ఉద్యోగ ఒత్తిడి – ఇవన్నీ కారణాలు. యూరప్లో ఇటలీ, జర్మనీ, స్పెయిన్లలో కూడా పిల్లల సంఖ్య తక్కువ. వృద్ధుల సంఖ్య పెరుగుతుండటంతో, యువత కొరత ఎక్కువవుతోంది. అందుకే కెనడా, ఆస్ట్రేలియా, యూకే వంటి దేశాలు వలసలు తీసుకోవడానికి కొత్త కొత్త పథకాలు తీసుకొస్తున్నాయి.

కానీ భారత్ పరిస్థితి వేరుగా ఉంది. ఇక్కడ పిల్లల సంఖ్య క్రమంగా తగ్గుతున్నా, ఇంకా అది సాధారణ స్థాయికి దగ్గరగా ఉంది. ముఖ్యంగా, మన దేశంలో పని చేసే వయసులో ఉన్న జనాభా 2047 వరకు పెరుగుతూనే ఉంటుంది. అంటే, ఇతర దేశాలకు యువ శ్రామిక శక్తి కావాలనిపించినప్పుడు, భారత్ దగ్గర అది ఎక్కువగా ఉంటుంది. భారతీయ యువత చదువులో, నైపుణ్యాలలో, టెక్నాలజీలో, ఆంగ్ల భాషలో మంచి ప్రావీణ్యం కలిగినవాళ్లు. ప్రపంచంలో ఎక్కడైనా వారు సులభంగా కలిసిపోతారు. అందుకే మన యువత విదేశాలకు వెళ్లి పని చేస్తే, మన దేశానికి విదేశీ డబ్బు వస్తుంది, మన ప్రభావం ప్రపంచంలో పెరుగుతుంది. భారతదేశం ఈ రోజు ప్రపంచానికి ఒక గొప్ప వరం లాంటి యువతను కలిగి ఉంది. మన దేశంలో 35 ఏళ్ల లోపు ఉన్నవారు సుమారు 65% మంది ఉన్నారు. అంటే, ప్రతి ముగ్గురు భారతీయులలో ఇద్దరు యువకులు లేదా యువతులు. ఈ వయసులో ఉన్నవారు చదువు పూర్తి చేసి, ఉద్యోగాలు చేస్తూ, వ్యాపారాలు ప్రారంభిస్తూ, కొత్త ఆవిష్కరణ లు చేస్తూ, సమాజాన్ని ముందుకు తీసుకెళ్లే శక్తి కలిగినవారు.

ప్రపంచంలో అనేక దేశాలు ఇప్పుడు పని చేసే మనుషుల కొరతను ఎదుర్కొంటున్నాయి. అలాంటి సమయంలో భారత్లో ఇంత పెద్ద మొత్తంలో యువత ఉండటం ఒక పెద్ద లాభం. మన యువత కేవలం శ్రామిక శక్తిగానే కాకుండా, నైపుణ్యాలు కలిగిన వారిగా, టెక్నాలజీ తెలిసినవారిగా, ఆంగ్ల భాష మాట్లాడగలిగినవారిగా ఉన్నారు. ఇవి వారిని ప్రపంచంలోని ఏ దేశంలోనైనా సులభంగా కలిసిపోయేలా చేస్తాయి. గల్ఫ్ దేశాలు, యూరప్, అమెరికా, ఆస్ట్రేలియా %–% ఎక్కడ చూసినా భారతీయులు కష్టపడి పని చేస్తున్నారు. వారు ఇంజనీర్లు, వైద్యులు, ఐటీ నిపుణులు, నర్సులు, ఉపాధ్యాయులు, వ్యాపారులు %–% అన్నిరకాల వృత్తుల్లో ఉన్నారు. వారు అక్కడ సంపాదించే డబ్బులో పెద్ద భాగం భారతదేశానికి పంపిస్తారు. దీనిని విదేశీ మారక ద్రవ్య ప్రవాహం (రెమిటెన్స్ లు ) అంటారు. 2023లో భారత్కి వచ్చిన ఈ విదేశీ డబ్బు మొత్తం ప్రపంచంలోనే అత్యధికం.

ఇది కేవలం డబ్బుకి పరిమితమే కాదు. విదేశాలలో పని చేస్తున్న భారతీయులు కొత్త ఆలోచనలు, కొత్త సాంకేతికత, వ్యాపార పద్ధతులు నేర్చుకుని, వాటిని భారత్లో అమలు చేస్తున్నారు. దీనివల్ల మన పరిశ్రమలు, విద్యా వ్యవస్థ, ఆరోగ్య రంగం మరింత అభివృద్ధి చెందుతున్నాయి. భారత యువత ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో కీలక పాత్ర పోషించడం వల్ల రెండు లాభాలు ఉంటాయి. ఒకటి, మన దేశ ఆర్థిక వ్యవస్థకు నేరుగా డబ్బు వస్తుంది. రెండవది, భారత్కి ప్రపంచవ్యాప్తంగా ఒక మంచి పేరు, గౌరవం పెరుగుతుంది. ఈ రెండు లాభాలు కలిపి మన భవిష్యత్తును మరింత బలంగా నిలబెడతాయి. ప్రపంచంలోని అనేక దేశాలు ప్రస్తుతం వృద్ధాప్యం సమస్యను ఎదుర్కొంటున్నాయి. అంటే, అక్కడ 60 ఏళ్ల పైబడిన వారి సంఖ్య వేగంగా పెరుగుతోంది, కానీ కొత్తగా పుట్టే పిల్లల సంఖ్య తగ్గిపోతోంది. దీని వల్ల పని చేసే వయసులో ఉన్న జనాభా తగ్గిపోతూ, ఆర్థిక వ్యవస్థపై పెద్ద భారంగా మారుతోంది. జపాన్లో ఉదాహరణకు, ప్రతి మూడు మందిలో ఒకరు వృద్ధుడు. ఈ వృద్ధులకి పెన్షన్ ఇవ్వాలి, ఆరోగ్య సేవలు అందించాలి, కానీ వీటిని నిర్వహించడానికి అవసరమైన పన్నులు చెల్లించే యువకులు తక్కువగా ఉన్నారు. ఇది ప్రభుత్వానికి, పరిశ్రమలకు, సమాజానికి ఒక పెద్ద సవాలు. యూరప్లోని జర్మనీ, ఇటలీ, స్పెయిన్ వంటి దేశాల్లో కూడా ఇదే పరిస్థితి. వృద్ధుల సంఖ్య పెరగడం వల్ల, ఆరోగ్య రంగంపై ఒత్తిడి పెరుగుతోంది. పని దొరకడం కష్టంగా ఉన్న యువత లేకపోవడం వల్ల, కొన్ని రంగాల్లో ఉత్పత్తి తగ్గిపోతోంది. పరిశ్రమలు వృద్ధి చెందడానికి అవసరమైన మానవ వనరులు దొరకడం కష్టమవుతోంది. దక్షిణ కొరియా, చైనా వంటి ఆసియా దేశాల్లో పరిస్థితి ఇంకా క్లిష్టంగా ఉంది. అక్కడ పుట్టుక రేటు చాలా తక్కువగా ఉండటంతో, రాబోయే దశాబ్దాల్లో వారి పని వయస్కుల జనాభా తీవ్రంగా తగ్గిపోతుంది. ఈ కారణంగా, వారు అంతర్జాతీయ మార్కెట్లో తమ స్థానాన్ని నిలబెట్టుకోవడం కష్టమవుతుంది. ఈ నేపథ్యంలో భారత్కి లభించే లాభం చాలా పెద్దది. భారత్లో ఇంకా పని వయస్కుల జనాభా పెరుగుతూనే ఉంటుంది. మన యువతకు సరైన నైపుణ్యాలు నేర్పి, వారిని విదేశాల్లో అవసరం ఉన్న రంగాల్లో పనిచేయించగలిగితే, మన దేశానికి రెండు లాభాలు వస్తాయి %–% ఒకటి, యువత అక్కడ సంపాదించి భారతదేశానికి డబ్బు పంపడంబీ రెండవది, భారత్కి ప్రపంచ వ్యాప్తంగా ప్రభావం పెరగడం. అదే సమయంలో, వృద్ధాప్యం సమస్య ఉన్న దేశాలు భారత్తో మరింత స్నేహపూర్వక సంబంధాలు కలిగి ఉండటానికి ఆసక్తి చూపుతాయి. ఎందుకంటే, వారికి మన యువ శ్రామిక శక్తి అవసరం. ఇది భారతదేశానికి అంతర్జాతీయ రాజకీయాల్లో బలమైన ఇది భారతదేశానికి అంతర్జాతీయ రాజకీయాల్లో బలమైన స్థానాన్ని కల్పిస్తుంది. భారతదేశం యువత శక్తిని పూర్తిగా వినియోగించుకుంటే, ప్రపంచ ఆర్థిక, సాంకేతిక, రాజకీయ రంగాల్లో అగ్రగామిగా ఎదగగలదు. కానీ ఈ లక్ష్యం చేరుకోవడానికి కేవలం యువ జనాభా ఉండటం సరిపోదు. వారిని సరైన దిశలో తయారుచేసి, అవకాశాలు కల్పించాలి. మొదటగా, విద్యా వ్యవస్థను బలపరచాలి. పుస్తకాల జ్ఞానం మాత్రమే కాకుండా, ప్రాక్టికల్ నైపుణ్యాలు నేర్పించే విధంగా పాఠ్యాంశాలు ఉండాలి. టెక్నాలజీ, సైన్స్, ఇంజనీరింగ్, ఆరోగ్యం, వ్యాపారం వంటి రంగాల్లో ప్రపంచ స్థాయి శిక్షణ అందించాలి. గ్రామీణ ప్రాంతాల విద్యార్థులకు కూడా నగరాల విద్యా ప్రమాణాలు అందేలా చూడాలి. రెండవది, నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలను విస్తరించాలి. ప్రతి రంగానికి అవసరమైన ప్రత్యేక నైపుణ్యాలు యువతకు నేర్పాలి. ఉదాహరణకు, ఐటీ రంగంలో కోడింగ్, డేటా సైన్స్, సైబర్ సెక్యూరిటీ, కృత్రిమ మేధస్సు వంటి నైపుణ్యాలుబీ ఆరోగ్య రంగంలో నర్సింగ్, మెడికల్ టెక్నాలజీ, వృద్ధాప్య సంరక్షణ వంటి నైపుణ్యాలు. మూడవది, ఉద్యోగావకాశాల సృష్టి. ప్రభుత్వం మరియు ప్రైవేట్ రంగం కలిసి కొత్త పరిశ్రమలను ప్రోత్సహించాలి. స్టార్టప్లకు ప్రోత్సాహకాలు ఇవ్వాలి, మౌలిక వసతులు మెరుగుపరచాలి. యువత దేశంలోనే మంచి జీతాలు పొందే ఉద్యోగాలు సంపాదించగలిగితే, వలస వెళ్లాలన్న ఒత్తిడి తగ్గుతుంది. నాలుగవది, మహిళలకు సమాన అవకాశాలు కల్పించాలి.

# పెంటగాన్‌లో దడదడ?

- ప్రపంచంలో అత్యంత శక్తివంతమైన సైన్యాలున్న అమెరికా
- రక్షణ శాఖను "వార్ డిపార్ట్మెంట్"గా పేరు మార్చిన డొనాల్డ్ ట్రంప్
- అయినా కొన్ని దేశాల ప్రతిభ, ధైర్యం మరియు ఆర్థిక, మిలిటరీ శక్తి చూస్తే భయం
- , ప్రపంచంలో రెండవ అతిపెద్ద ఆర్థిక శక్తిగా, అత్యధిక రేర్ ఎర్త్ మినరల్స్ ఉన్న చైనా
- అత్యంత పెద్ద న్యూక్లియర్ అస్త్రాలు, అధిక స్థాయి యుద్ధ విమానాలున్న రష్యా



తేజస్విని
హైదరాబాద్

ప్రపంచ సైనిక శక్తుల పరంగా, రష్యా, చైనా మరియు ఉత్తర కొరియా వంటి దేశాలు అమెరికా కోసం ఒక సవాలు. పెంటగాన్ అంటే అమెరికా రక్షణ మంత్రిత్వ శాఖ, ప్రపంచంలో అత్యంత శక్తివంతమైన సైన్యాలను కలిగి ఉండడం, వ్యూహాత్మకంగా విస్తృత పరిధిలో యుద్ధ వ్యూహాలను రూపొందించడం వలన ఈ దేశాలపై ప్రత్యేక దృష్టి పెట్టే వ్యూహకర్త ఇది వీరి పెరుగుతున్న మిలిటరీ శక్తి, ఆర్థిక సామర్థ్యం మరియు సాంకేతిక ఆధునికత అమెరికా వ్యూహాధికారులను అనిశ్చితిలో ఉంచింది. తాజాగా డొనాల్డ్ ట్రంప్ రక్షణ శాఖను "వార్ డిపార్ట్మెంట్"పేరు మారుస్తూ ,ఎగ్జిక్యూటివ్ ఆర్డర్పై సంతకం చేశారు. ఈ నిర్ణయం ద్వారా పెంటగాన్ అధికారికంగా "వార్ డిపార్ట్మెంట్" అని పిలవబడుతుంది. . ఈ మార్పు ప్రధానంగా సంకేతాత్మకంగా ఉంది. ట్రంప్ ఈ మార్పును అమెరికా సైనిక శక్తిని మరింత బలంగా చూపించేందుకు, మరియు పెంటగాన్ ను యుద్ధానికి సిద్ధంగా ఉంచేందుకు తీసుకున్నట్లు ప్రకటించారు.

ఈ మార్పు అమలులోకి రాగానే, పెంటగాన్ అధికారిక వెబ్సైట్ను " డిఫెన్స్.గోవ్ " నుండి "వార్..గోవ్ " గా మార్చారు. అలాగే, "సెక్రటరీ ఆఫ్ డిఫెన్స్" స్థానంలో "సెక్రటరీ ఆఫ్ వార్" అనే పదం ఉపయోగించబడుతోంది. ట్రంప్ ప్రస్తావించినట్టు, ఈ పునర్నామకరణం ద్వారా అమెరికా సైన్యం ప్రపంచ వ్యాప్తంగా ఎదుర్కొనే సవాళ్లను సమర్థవంతంగా ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉంటుంది.

ప్రపంచ రాజకీయాల్లో, శక్తుల సమతుల్యత ఎప్పటికీ మారుతోంది. 21వ శతాబ్దంలో అమెరికా, ఎప్పుడూ అత్యంత శక్తివంతమైన దేశంగా నిలిచినప్పటికీ, కొన్ని దేశాల ప్రతిభ, ధైర్యం మరియు ఆర్థిక, మిలిటరీ శక్తి, పెంటగాన్ లో భయాన్ని సృష్టిస్తోంది. రష్యా అధ్యక్షుడు పుటిన్, చైనా అధ్యక్షుడు జిన్పింగ్, మరియు ఉత్తర కొరియా నాయకుడు కిమ్ జాంగ్–ఉన్ వంటి నాయకులు, తమ దేశాల సామర్థ్యాలతో, అమెరికా వ్యూహరచనలను, పెంటగాన్ వేదికలను "వార్ రూమ్" గా మార్చేలా ప్రేరేపిస్తున్నాయి.



రష్యా ప్రపంచంలో అత్యంత పెద్ద న్యూక్లియర్ అస్త్రాలు, అధిక స్థాయి యుద్ధ విమానాలు, సబ్మెరిన్స్, ట్యాంకులు కలిగి ఉంది. పుటిన్ అధ్యక్షతలో రష్యా తమ మిలిటరీని మరింత సమర్థవంతంగా మార్చింది, రష్యా యొక్క బలమైన రాకెట్ సిస్టమ్స్, ఎస్ –400 రాడార్, మరియు ప్రపంచానికి తెలుసు గల న్యూక్లియర్ సామర్థ్యాల వల్ల ఎల్లప్పుడూ జాగ్రత్తగా ఉంటుంది. చైనా, ప్రపంచంలో రెండవ అతిపెద్ద ఆర్థిక శక్తిగా, అత్యధిక రేర్ ఎర్త్ మినరల్స్ కలిగి ఉంది. సైనిక శక్తి, నౌకాదళం, యుద్ధ విమానాలు, మరియు అత్యాధునిక హైపర్సోనిక్ ఆయుధాల ఆధారంగా, అమెరికా పెంటగాన్ అధిక జాగ్రత్తతో ప్రతి నిర్ణయాన్ని తీసుకుంటుంది. జిన్పింగ్ నాయకత్వం, దేశ ధైర్యం, మరియు యుద్ధ సామర్థ్యం పెంటగాన్ లో భయం సృష్టిస్తోంది. ఉత్తర కొరియా, చిన్న దేశమైతే కూడా, న్యూక్లియర్ కాపాసిటీ మరియు మిసైల్ టెక్నాలజీతో ప్రపంచం లో చర్చనీయ అంశం. కిమ్ జాంగ్–ఉన్ తన ధైర్యం మరియు ఊహించని వ్యూహాలతో, అమెరికా వ్యూహరచనలను తీవ్రంగా ప్రభావితం చేస్తున్నారు. ప్రపంచంలో మిలిటరీ శక్తి పరంగా, రష్యా, చైనా, మరియు ఉత్తర కొరియా దేశాలు అమెరికాను సవాల్ చేస్తూ, తమ సైనిక సామర్థ్యాలను పెంచుకుంటున్నాయి.

**పెంటగాన్ ను భయపెడుతున్న దేశాలు :**

**రష్యా :** రష్యా ప్రపంచంలోనే అత్యంత న్యూక్లియర్ అస్త్రాలను కలిగి ఉన్న దేశం. అంతర్జాతీయ న్యూక్లియర్ ఆర్మ్స్ కంట్రోల్ నెట్వర్క్ (ఐసిఏ ఎన్) ప్రకారం, రష్యాకు మొత్తం 5,449 న్యూక్లియర్ వార్హెడ్స్ ఉన్నాయి. వీటిలో చాలా యాక్టివ్ స్టేట్లో ఉన్నాయి, ఇవి ఒకే సమయంలో ప్రపంచంలోని ఏదైనా ప్రాంతంలో ధనాత్మక ప్రభావం చూపగలవు. రష్యా యొక్క ట్యాంకుల సంఖ్య సుమారు 12,000, యుద్ధ విమానాలు సుమారు 1,500, మరియు సబ్మెరిన్లు సుమారు 60 ఉన్నాయి. వీటిలో 11 సబ్మెరిన్లు న్యూక్లియర్ పవర్డ్ సబ్మెరిన్స్, ఇవి సముద్రంలో దాచివుంచి ప్రతిస్పందించగలవు. ఈ స్థిరమైన మరియు అత్యాధునిక సైనిక శక్తి పెంటగాన్ భయపడేలా చేస్తుంది. . రేర్ ఎర్త్ మినరల్స్ ఉత్పత్తిలో రష్యా ప్రపంచంలో ప్రముఖ స్థానాన్ని కలిగి ఉంది, ఇవి సాంకేతిక పరిశ్రమలకు, యుద్ధ పరికరాల తయారికి అత్యంత అవసరమైనవి. ఆర్థికంగా రష్యా యొక్క జిడిపి సుమారు 1.7 ట్రిలియన్ డాలర్లుగా ఉంటె , మరియు వ్యక్తిగత కార్మిక ప్రొడక్టివిటీ సుమారు 25,000 డాలర్లు , ఇది దేశాన్ని యుద్ధ సామర్థ్యంలో స్థిరంగా నిలబెట్టే అంశం.

**చైనా :** చైనా పెంటగాన్ ను భయపెట్టే మరొక ముఖ్య దేశం. ఐసిఏఎన్ డేటా ప్రకారం చైనాకు సుమారు 600 న్యూక్లియర్ వార్హెడ్స్ ఉన్నాయి, ఇది రష్యా మరియు అమెరికా కన్నా తక్కువ అయినప్పటికీ, చైనా యొక్క స్థిరమైన సైనిక వ్యూహాలతో మిశ్రమం అయి పెంటగాన్ కు ఒక సవాలుగా మారింది. చైనాకు సుమారు 9,000 ట్యాంకులు, 1,200 యుద్ధ విమానాలు, 70 సబ్మెరిన్లు ఉన్నాయి, వీటిలో 6 సబ్మెరిన్లు న్యూక్లియర్ సామర్థ్యంతో ఉన్నాయి . చైనా రేర్ ఎర్త్ మినరల్స్ ఉత్పత్తిలో ప్రపంచంలో 70% వాటాను కలిగి ఉంది, ఇది సాంకేతిక ఆధునికత, రాకెట్ వ్యవస్థలు, ఎలక్ట్రానిక్ యుద్ధ పరికరాల తయారికి అత్యంత కీలకమైనది. ఆర్థికంగా చైనా జిడిపి సుమారు %వి%17.7 ట్రిలియన్, మరియు వ్యక్తిగత కార్మిక ప్రొడక్టివిటీ సుమారు15,000. వీటి కారణంగా, పెంటగాన్ చైనాకు వ్యూహాత్మకంగా ఎక్కువ శ్రద్ధ ఇస్తోంది, ఎందుకంటే చైనా వేగంగా తన మిలిటరీ మరియు ఆర్థిక శక్తిని పెంచుకుంటుంది.

**ప్రపంచ దేశాల న్యూక్లియర్ ఆయుధాల సంఖ్య (ఐసిఏ ఎన్ ఆధారంగా)**

- రష్యా – 5,449 న్యూక్లియర్ ఆయుధాలు
- అమెరికా – 5,277 న్యూక్లియర్ ఆయుధాలు
- చైనా – 600 న్యూక్లియర్ ఆయుధాలు
- ఫ్రాన్స్ – 290 న్యూక్లియర్ ఆయుధాలు
- యునైటెడ్ కింగ్డమ్ – 225 న్యూక్లియర్ ఆయుధాలు
- భారత్ – 180 న్యూక్లియర్ ఆయుధాలు
- పాకిస్థాన్ – 170 న్యూక్లియర్ ఆయుధాలు
- ఇజ్రాయెల్ – 90 న్యూక్లియర్ ఆయుధాలు
- ఉత్తర కొరియా – 50 న్యూక్లియర్ ఆయుధాలు

**ఉత్తర కొరియా:** ఉత్తర కొరియా, తక్కువ జిడిపి, తక్కువ ప్రొడక్టివిటీ ఉన్నా, పెంటగాన్ కు పెద్ద సవాలు. ఐసిఏఎన్ ప్రకారం ఉత్తర కొరియాకు సుమారు 50 న్యూక్లియర్ వార్హెడ్స్ ఉన్నాయి. సైనికంగా, ఉత్తర కొరియాకు 4,300 ట్యాంకులు, 1,000 యుద్ధ విమానాలు, 70 సబ్మెరిన్లు ఉన్నాయి. రేర్ ఎర్త్ మినరల్స్ పరంగా ఉత్తర కొరియా సమృద్ధిగా ఉండడం, చిన్న దేశం అయినప్పటికీ, పెంటగాన్ ను అప్రమత్తం చేస్తుంది. జిడిపి కేవలం %వి%28 బిలియన్ మాత్రమే, మరియు వ్యక్తిగత కార్మిక ప్రొడక్టివిటీ సుమారు %వి%1,000, అయినప్పటికీ, దేశం యొక్క సైనిక వ్యూహాలు, న్యూక్లియర్ అస్త్ర సామర్థ్యం, మరియు హైపర్సోనిక్ రాకెట్ సాంకేతికత పెంటగాన్ కు పెద్ద భయాన్ని కలిగిస్తుంది. కిమ్ జాంగ్–ఉన్ యొక్క ధైర్యవంతమైన నాయకత్వం కూడా అమెరికా వ్యూహాధికారులను నిరంతరం ఆందోళనలో ఉంచుతుంది.

రష్యా, చైనా, మరియు ఉత్తర కొరియా కేవలం ఆయుధాల వల్ల కాకుండా, మహత్తర ఆర్థిక మరియు వనరుల సామర్థ్యాల వల్ల కూడా అమెరికా వ్యూహాధికారులకు భయాన్ని కలిగిస్తున్నాయి. రష్యా పెద్ద గ్యాస్ మరియు నూనె ఉత్పత్తిదారుగా ఉంది. యూరోప్ దేశాలపై గ్యాస్ సరఫరాలో రష్యా ఆధిపత్యం, అమెరికా మిత్ర దేశాల ఆర్థిక, రాజకీయ పరిస్థితులపై ప్రభావం చూపిస్తుంది. ఈ కారణంగా, పెంటగాన్ ప్రతి వ్యూహ నిర్ణయాన్ని తీసుకునేటప్పుడు, ఈ ఆర్థిక ఒత్తిడి మరియు గ్లోబల్ ఎనర్జీ వ్యూహాలను పరిగణలోకి తీసుకోవాల్సి వస్తుంది.

చైనా, ఆర్థికంగా ప్రపంచంలో రెండవ అతి పెద్ద దేశంగా, గ్లోబల్ వాణిజ్యంలో దాని అధిక ప్రభావం ద్వారా అమెరికా వ్యూహాలను సవాలు చేస్తోంది. చైనా ఉత్పత్తి శక్తి, ప్రపంచ సరఫరా గొలుసులు, టెక్నాలజీ రంగంలో పెట్టుబడులు పెంటగాన్ కి ప్రతిస్పందనను మరింత సంక్లిష్టతతో తీసుకోవాల్సి చేస్తాయి. సైనిక బలానికి అదనంగా, ఆర్థిక ఆధిపత్యం, ప్రపంచ మార్కెట్ పై ప్రభావం, రేర్ ఎర్త్ మినరల్స్ , మరియు ఇన్నోవేషన్ శక్తి పెంటగాన్ ను అప్రమత్తం చేస్తుంది.

ఉత్తర కొరియా, చిన్న దేశమని అనిపించినప్పటికీ, జియోపాలిటికల్ మరియు సైబర్ యుద్ధ శక్తి ద్వారా పెంటగాన్ కు భయం కలిగిస్తుంది. కిమ్ జాంగ్–ఉన్ ఆర్థిక అడ్డంకులు, మరియు సరిహద్దు ఉత్కంఠలను ఉపయోగించి, ఏకకాలంలో వ్యూహాత్మక ఒత్తిడిని సృష్టించగల సామర్థ్యం ఉన్నవాడు. ఇది పెంటగాన్ వ్యూహాధికారులకు సవాలుగా మారింది, ఎందుకంటే సైనిక సామర్థ్యం కంటే ఎక్కువగా, మార్గదర్శక వ్యూహాలు, ఆర్థిక ఒత్తిడులు, మరియు సైబర్ దాడులు సమగ్ర ఆలోచనను అవసరం చేస్తాయి.

ఈ దేశాల ప్రాక్సీ యుద్ధ వ్యూహాలు, మిత్ర దేశాలతో కూటమి, మరియు అంతర్జాతీయ ఒప్పందాలను సవాలు చేయడం పెంటగాన్ కోసం ఒక ప్రాముఖ్యమైన అంశంగా మారింది. రష్యా మరియు చైనా మధ్య ప్రాచీన వ్యూహ ఆర్థిక ఒప్పందాలు, ఉత్తర కొరియాతో సైనిక మరియు సైబర్ సహకారం, అమెరికా వ్యూహాలను అధిక జాగ్రత్తతో రూపకల్పన చేసుకోవాల్సి వస్తుంది.

ముగింపుగా చెప్పాలంటే, పెంటగాన్ భయం కేవలం ఆయుధాలకే పరిమితం కాదు. ఆర్థిక శక్తి, వనరుల ఆధిపత్యం, సైబర్ సామర్థ్యం, జియోపాలిటికల్ వ్యూహాలు, మరియు మిత్ర దేశాలతో ఒప్పందాల ప్రవర్తన కూడా అమెరికా వ్యూహాధికారులకు గణనీయమైన సవాళ్లను సృష్టిస్తున్నాయి. ఈ కారణంగా, ట్రంప్ తీసుకున్న పెంటగాన్ ను వార్ రూమ్ గా మార్చే చర్య, ఈ సవాళ్లను సమర్థవంతంగా ఎదుర్కోవడానికి కీలకంగా మారింది.

ప్రపంచంలో పెరుగుతున్న సైనిక, ఆర్థిక, సాంకేతిక, మరియు వ్యూహాత్మక శక్తులు పెంటగాన్ ను ఎల్లప్పుడూ జాగ్రత్తగా ఉండేలా, అమెరికా వ్యూహాలను మరింత బలంగా రూపొందించుకోవడానికి ప్రేరేపిస్తున్నాయి. ఈ పరిస్థితుల్లో, వార్ రూమ్ మార్పు, సాంకేతికత, వ్యూహాలు మరియు ఆర్థిక శక్తులను సమన్వయపరచి, భవిష్యత్తులో ఎదురయ్యే సవాళ్లను సమర్థవంతంగా ఎదుర్కోవడానికి అమెరికాకు ఒక కీలక సాధనం అవుతుంది.

రష్యా, చైనా, మరియు ఉత్తర కొరియా కేవలం ఆయుధ సామర్థ్యాల ద్వారా కాకుండా, ఆర్థిక, సాంకేతిక, మినరల్ వనరులు, మరియు వ్యూహాత్మక నాయకత్వం ద్వారా ప్రపంచంలో సూపర్ పవర్ స్థాయిని సాధించగల స్థితిలో ఉన్నాయి. రష్యా న్యూక్లియర్, రాకెట్, మరియు ఎనర్జీ వనరుల ఆధిపత్యంతో పెంటగాన్ పై ప్రతిస్పందనలను సృష్టిస్తుంది. రష్యా యొక్క గ్యాస్, నూనె వనరులు, మరియు యూరోప్ దేశాలపై ఉన్న ఆధిపత్యం, అమెరికా ఆర్థిక వ్యూహాలను కష్టతరంగా మారుస్తుంది. ఈ శక్తిని వ్యూహాత్మకంగా వినియోగించడం ద్వారా, రష్యా పెంటగాన్ కు వ్యూహాత్మక సవాళ్లను సృష్టించగలదు.

చైనా, తన ప్రపంచ ఆర్థిక శక్తి, గ్లోబల్ వాణిజ్య ప్రభావం, మరియు సాంకేతిక ఆధునికత ద్వారా, అమెరికా వ్యూహాలను సమర్థవంతంగా ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉంది. చైనా ఉత్పత్తి శక్తి, రేర్ ఎర్త్ మినరల్స్ , ఏఐ 5జి , మరియు అధునాతన పరిశ్రమల ఆధిపత్యం ద్వారా పెంటగాన్ పై వ్యూహాత్మక ఒత్తిడిని సృష్టిస్తుంది. అలాగే, చైనా సైనిక సామర్థ్యం, నౌకాశక్తి, మరియు సబ్మెరిన్ ఆధిపత్యం ద్వారా సముద్ర వ్యూహాలను కూడా ప్రభావితం చేస్తుంది.




ఉత్తర కొరియా, చిన్న దేశంగా కనిపించినప్పటికీ, పెంటగాన్ కి వ్యూహాత్మక సవాళ్లను ఇచ్చే శక్తిని కలిగి ఉంది. సైబర్ యుద్ధాలు, హైపర్సోనిక్ రాకెట్లు, మరియు వ్యూహాత్మక ఎలాంటి దాడులకు సిద్ధమైన సైనిక వ్యూహాలు, ఈ దేశాన్ని ఒక వ్యూహాత్మక భయంగా నిలుపుతున్నాయి. ఈ మూడు దేశాల కలయిక, పెంటగాన్ ను ఎల్లప్పుడూ అప్రమత్తం ఉంచి, అమెరికా వ్యూహాలను సమగ్రంగా పునరాలోచన చేయనివ్వడం ద్వారా, ప్రపంచ సూపర్ పవర్ స్థాయిని సాధించడానికి అవకాశాన్ని పెంచుతుంది.

ఈ కలయిక యొక్క ప్రత్యేకత, కేవలం ఆయుధాల శక్తిలో మాత్రమే కాక, ఆర్థిక బలం, సాంకేతిక ఆధునికత, వ్యూహాత్మక మిత్రపక్షాలు, రేర్ ఎర్త్ మినరల్స్ , గ్లోబల్ మార్కెట్ ప్రభావం, మరియు ధైర్యవంతమైన నాయకత్వం వంటి అన్ని అంశాలను ఒకే సమయానికి సమన్వయం చేయగల సామర్థ్యమే. ఇది అమెరికా వ్యూహాధికారులను ఎల్లప్పుడూ జాగ్రత్తగా, ప్రతి నిర్ణయాన్ని సమర్థవంతంగా తీసుకోవడానికి ప్రేరేపిస్తుంది.

ముగింపుగా చెప్పాలంటే, రష్యా, చైనా, మరియు ఉత్తర కొరియా కలయిక, పెంటగాన్ భయాన్ని సృష్టిస్తూ, ప్రపంచంలో సూపర్ పవర్ గా నిలబడే శక్తిని సంపాదించగలదు. ఈ కలయిక, సైనిక, ఆర్థిక, సాంకేతిక, మరియు వ్యూహాత్మక రంగాలలో సమగ్ర శక్తిని సమన్వయపరచడం ద్వారా, అమెరికా ఎదుర్కొనే ప్రతి వ్యూహాత్మక సవాల్కు సమర్థవంతమైన ప్రత్యామ్నాయంగా, భవిష్యత్తులో ప్రపంచ ప్రభావాన్ని కొనసాగించగలదని సూచిస్తుంది.

ఈ మూడు దేశాలు సమగ్రంగా తమ శక్తిని ఉపయోగించడం ద్వారా పెంటగాన్ ను ఎల్లప్పుడూ భయపెడుతూ, ప్రపంచ సూపర్ పవర్ గా నిలబడి, భవిష్యత్తులో అమెరికా వ్యూహాలను ప్రతిస్పందనాత్మకంగా సవాలు చేయగలవని స్పష్టంగా చూపిస్తున్నాయి. అమెరికా ఎంత శక్తివంతంగా ఉన్నా, ఈ కలయిక తమ వ్యూహ, ఆర్థిక, సైనిక, మరియు సాంకేతిక సామర్థ్యాల ద్వారా ప్రపంచ వ్యాప్తంగా తన స్థానాన్ని దృఢంగా నిలబెట్టే అవకాశాన్ని సంపాదిస్తుంది.

# బీసీలను ఇంకెంత కాలం మోసం చేస్తారు?

డాక్టర్.కోలాహలం రామ్ కిశోర్
9849328496

ప్రభుత్వం 9వ షెడ్యూల్లో చేర్చకుండా 42 శాతం బీసీ రిజర్వేషన్లు అమలు చేయటం అసాధ్యమని ప్రభుత్వాన్ని నడిపే ప్రతి ఒక్కరికీ తెలుసు. కేంద్రంలో ఉన్నది బీజేపీ ప్రభుత్వం. దాని ప్రమేయం లేకుండా పార్లమెంటులో బీసీ బిల్లుకు ఆమోదం అసాధ్యమనీ తెలుసు. ఏ రాష్ట్రంలోనైనా రిజర్వేషన్లు 50 శాతం దాటకూడదని సుప్రీంకోర్టు గతంలో చెప్పిన విషయమూ తెలుసు. రిజర్వేషన్ల కోటా పరిమితి ఎత్తివేసే అధికారం క్యాబినెట్ కు లేదనీ కూడా తెలుసు. రాష్ట్రపతి వద్ద రెండు బిల్లులు పెండింగులో ఉండగా ఆర్డినెన్ ను గవర్నర్ ఆమోదించరనీ కూడా తెలుసు.. పైగా ఇవన్నీ తెలిసి కూడా కాంగ్రెస్ ప్రభుత్వం 18 నెలలుగా బీసీ రిజర్వేషన్లపై డ్రామాలు ఆడుతున్నది. రాజ్యాంగబద్ధంగా కల్పిస్తామని ఒకసారి, ఆర్డినెన్స్ ద్వారా అమలు చేస్తామని మరోసారి, పార్టీ పరంగా కల్పిస్తామని ఇంకోసారి చెప్తూ వచ్చిన ప్రభుత్వం.. ఇప్పుడు ప్రత్యేక జీవో ద్వారా కోటా పరిమితి ఎత్తివేసి స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తామని ఊదరగొడుతున్నది. పూటకో మాటతో ప్రజలను గందరగోళంలోకి నెడుతున్నది.

50 శాతం రిజర్వేషన్ల కోటా పరిమితిని సడలిస్తూ ఉత్తర్వులు జారీ చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఒకటి రెండు రోజుల్లోనే ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసే అవకాశం ఉన్నది. కోటా పరిమితిని సడలించడం ద్వారా స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని ప్రభుత్వం చెప్తున్నది. అయితే మూడు దశాబ్దాల క్రితమే సుప్రీంకోర్టు తీర్పుతో అమల్లోకి వచ్చిన రిజర్వేషన్ సీలింగు సడలించే రాజ్యాంగ హక్కు రాష్ట్ర ప్రభుత్వానికి ఉన్నదా? అనేది మిలియన్ డాలర్ల ప్రశ్న. ప్రభుత్వ జీవో న్యాయ సమీక్ష ముందు నిలబడుతుందా? అన్నది మరో ప్రశ్న. ఇప్పటి వరకు ఏ రాష్ట్రం కూడా సొంత జీవో లతో కోటా పరిమితికి మించి రిజర్వేషన్లు అమలు చేయలేదు. కానీ, రేవంత్ రెడ్డి ప్రభుత్వం మాత్రం ఆర్డినెన్స్ ద్వారా బిల్లును అమలు చేయాలని క్యాబినెట్లో నిర్ణయించింది. ఆదివారం అసెంబ్లీలో ఆర్డినెన్స్ ను ప్రవేశపెట్టనున్నారు. రాష్ట్రపతి, గవర్నర్ వద్ద పెండింగులో ఉన్న బిల్లులపై ప్రభుత్వం ఎలాంటి నిర్ణయం తీసుకోకూడదని, తీసుకున్నా అవి రాజ్యాంగ పరంగా, న్యాయపరంగా చెల్లుబాటు కావని న్యాయనిపుణులు చెప్తున్నారు. ఈ విషయం తెలిసి కూడా బీహార్ ఎన్నికల కోసం తెలంగాణలోని బీసీలను మోసం చేసే ఎత్తుగడ లు కాంగ్రెస్ నేతలు చేస్తున్నారని బీసీ సంఘాల నేతలు ,బీసీ ప్రజలు మండిపడుతున్నారు.

బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ ప్రభుత్వం గత అసెంబ్లీ సమావేశాల్లోనే రెండు బిల్లులను ప్రవేశపెట్టింది. ప్రస్తుతం ఇవి కేంద్రం వద్ద పెండింగులో ఉన్నాయి. ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి అనేక సార్లు ఢిల్లీ వెళ్లినా వాటిని ఆమోదించాలని కోరుతూ ఒక్కసారి కూడా ప్రధానిని కానీ, కేంద్ర మంత్రులను కానీ కలిసిందిలేదు. ఇండియా కూటమి ద్వారా పార్లమెంటులో ఒత్తిడికి కూడా ప్రయత్నించ లేదు. బీసీ బిల్లుల ఆమోదానికి చేపట్టాల్సిన న్యాయ పరమైన ప్రక్రియను చేపట్టకున్నా కేంద్రం మాత్రం వెంటనే ఆమోదించి 9వ షెడ్యూల్లో చేర్చాలని డిమాండ్ చేయడం గమనార్హం.

**లీగల్ ప్రొవిజెన్స్ ఆటంకం కలిగిస్తాయి:** రిజర్వేషన్ల కోటా పరిమితిని సడలిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే ఉత్తర్వులపై హైకోర్టులో చిన్న పిటిషన్ వేసినా కోర్టు ఈ ప్రక్రియను వెంటనే నిలిపివేస్తుందని న్యాయ నిపుణులు చెప్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కూడా ఇదే కోరుకుంటున్నదని రాజకీయ పరిశీలకులు అంటున్నారు. పార్టీ పరమైన రిజర్వేషన్లతో స్థానిక ఎన్నికలకు వెళ్లాలని తొలుత అనుకున్నా బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ కు ఎదురుదెబ్బ తాకే అవకాశం ఉందని,బీజేపీ చేతికి ఆయుధం ఇచ్చినట్టు అవుతుందని ఏఐసీసీ హెచ్చరించడంతో ప్లాన్ మార్చినట్టు




ఢిల్లీ కాంగ్రెస్ వర్గాలు చెప్తున్నాయి. ఉత్తర్వుల ద్వారానే ముందుకు వెళ్లాలని, అవి ఎలాగూ న్యాయ సమీక్షకు నిలబడవు కాబట్టి ఎన్నికలు వాయిదా పడతాయని, ఈ లోగా బీహార్ ఎన్నికలు పూర్తవుతాయని ప్రభుత్వం భావిస్తున్నది.

# పరోక్ష పన్నుల నుండి కాస్తా ఉపశమనం

జీఎస్టీ కౌన్సిల్ నిర్ణయం ద్వారా కేంద్ర ప్రభుత్వం జీఎస్టీ పన్నుల విధానం లో సరళీకరణ,పన్నుల్లో కోతల ద్వారా ప్రజలకు ఉపశమనం కలుగజేసింది. కొద్ది రోజుల్లో రానున్న ఈ మార్పులు దేశ ఆర్థికానికి,ప్రజల జేబులకు కొంత మేలు చేయగలవు.అది ఏ స్థాయిలోనన్నది ఇప్పుడే చెప్పలేం కానీ మంచి మాత్రం జరుగుతుంది. నిత్యావసరాల్లో చాలా వాటిపై పన్ను 18 శాతం నుండి ఐదు శాతం కి తగ్గడం సామాన్యులకు ఊరట.కొన్ని ప్రాణ రక్షక మందులు, ఆహార పదార్థాలు,ఆరోగ్య బీమా పాలసీల పై పన్నులు పూర్తిగా ఎత్తివేయడం అభినందనీయం.అవసరమైన చర్య.అలాగే పన్నుల స్లాబుల్ని రెండింటికే పరిమితం చెయ్యడం సరళీకరణలో భాగం.ఒకే దేశం ఒకే పన్ను స్ఫూర్తికి దగ్గరగా ఉండే విషయం.ఈ మార్పుల వల్ల రాగల లాభం,అంతిమ వినియోగదారుని వరకూ బదిలీ కావాలి.అప్పుడే వస్తుసేవల వినిమయం పెరిగి ఆర్థిక వ్యవస్థకు దన్నుగా మారుతుంది.పై స్థాయిలోనే,లేదా మధ్యలోనే అంటే సేవలు




అందించే సంస్థలకు ,లేదా వస్తువుల తయారీదారులకు మాత్రమే పరిమితమైతే సామాన్యుడి వరకూ చేరకపోతే ఆర్థికానికి ఊతం కాదు.దానికి దేశీయ వినియయం పెంచడం ద్వారా బాహ్య ప్రపంచం నుండి ఎదురవుతున్న సవాళ్లను ఎదుర్కోవాలన్న ఆశయం నెరవేరదు.పన్నులు తగ్గినా,సేవలు, వస్తువుల ధరలు పైపైకి పోతే దెబ్బ అలాగే ఉంటుంది.వాటిని కూడా అదుపులో ఉంచాలి.కేంద్రం (రాష్ట్రాలతో పంచుకొనే) జీఎస్టీ రాబడి లో నలభై ఏడు వేల కోట్ల రూపాయలు ఈ మార్పుల వల్ల నష్టపోతుందని అంచనా.అయితే ఆ పేరుతో రాష్ట్రాలకు నష్టం మిగల్చకుండా,వాటా పెంచి సర్దుబాటు చెయ్యాలి.రాష్ట్రాలకు విదల్చని సెస్ రూపేణా వసూళ్లు కూడా నియంత్రణలో ఉండాలి.వాటిలో కూడా రాష్ట్రాలకు వాటా ఉండాలి.అది కేంద్ర,రాష్ట్రాల నడుమ సహకార స్ఫూర్తి ని పెంచుతుంది.ఏమైనా ఇది మంచి నిర్ణయం.లాభం సామాన్యుడి వరకూ చేరినప్పుడు దేశానికి,ప్రజలకు బలం.

డా.డి.వి.జి. శంకరరావు, మాజీ ఎంపీ, 9440836931.

సూర్య
విజయవాడ
ఆదివారం
7 సెప్టెంబర్ 2025



# కొత్త జీఎస్టీతో భారీగా తగ్గనున్న టీవీ, ఫ్రిజ్, వాషింగ్ మెషీన్ ధరలు

మోడీ సర్కార్ సామాన్య ప్రజలకు జీఎస్టీ సవరణలతో శుభవార్త చెప్పారు. ఈ పెస్టివల్ సీజన్‌కు ముందే సగటు ప్రజలకు అవసరయ్యే అన్ని వస్తువులపై జీఎస్టీని తగ్గించారు. ముఖ్యంగా, ఎలక్ట్రానిక్ వస్తువులు, కార్లు, నిత్యావరసరాలు మరింత సరసమైన ధరలకు వినియోగదారుడికి అందుబాటులోకి రాబోతున్నాయి. ముఖ్యంగా, పండగలకు ముందు ప్రీమియం టీవీలు, ఫ్రిజ్‌లు, వాషింగ్ మెషీన్లు కొనుగోలు చేయాలనే వారికి పండగే అని చెప్పవచ్చు. ఇంతకుముందు ప్రీయయం టీవీలతో పాటు చాలా వరకు ఎలక్ట్రిక్ ఐటమ్స్ 28 శాతం స్లాబ్‌లో ఉండేది, ఇప్పుడు 18 శాతం జీఎస్టీలోకి తీసుకువచ్చినట్లు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రకటించారు. సెప్టెంబర్ 22 నుంచి తగ్గిన జీఎస్టీ అమలులోకి రాబోతోంది. ముఖ్యంగా, స్మార్ట్ ఎల్ఈడీ టీవీలు, 4కె టీవీలు భారతీయ ప్రజలకు అందుబాటులోకి రావబోతున్నాయి. గతంలో, 32 అంగుళాల కంటే ఎక్కువ సైజ్ ఉండే పెద్ద టీవీలపై 28 శాతం పన్ను ఉండేది. ఈ రేటు కారణంగా మధ్యతరగతి ప్రజలు ప్రీమియం టీవీలకు దూరయ్యారు. అయితే, ఇప్పుడు కొత్త జీఎస్టీ స్లాబ్ కారణంగా పెద్ద టీవీలు ప్రజలకు అందుబాటు ధరలోకి వస్తాయి. వీటిలో పాటు ఏసీలు, ఫ్రిజ్‌లు, వాషింగ్ మెషిన్ల ధరలు కూడా అదే స్థాయిలో తగ్గుతాయి. ఉదాహరణకు గతంలో 28 శాతం జీఎస్టీ కారణంగా రూ. 22,000 ధర ఉన్న 40-అంగుళాల స్మార్ట్ టీవీపై రూ. 6,160 పన్ను ఉండేది, దీంతో మొత్తం టీవీ ధర రూ. 28,160కు చేరుంది.



## టాటా మోటార్స్ సెన్సేషనల్ డిసిషన్..



**కార్ల ధరలు గరిష్టంగా రూ.1.45 లక్షలు తగ్గింపు!**

దేశంలోని ప్రముఖ ఆటోమొబైల్ దిగ్గజం 'టాటా మోటార్స్' శుక్రవారం కీలక ప్రకటన చేసింది. ఇటీవల చిన్న కార్లపై జీఎస్టీని కేంద్రం 28 శాతం నుంచి 18 శాతానికి తగ్గించిన విషయం తెలిసిందే.

ఇది సెప్టెంబర్ 22 నుంచి అమల్లోకి రానుందని జీఎస్టీ మండలి ప్రకటించింది. దీంతో కార్ల ధరలు తగ్గే అవకాశముందని వినియోగదారులు ఆశలు పెట్టుకున్నారు. అయితే ఈ తగ్గింపును నిజంగా కంపెనీలు కస్టమర్లకు బదిలీ చేస్తాయా లేదా అన్న ప్రశ్నల మధ్య, కొన్ని సంస్థలు ఇప్పటికే స్పష్టతనిచ్చాయి.

ముందుగా ఎఫ్ఎంసీజీ సంస్థ బ్రిటానియా ఇండస్ట్రీస్ ఈ ప్రయోజనాలను వినియోగదారులకు అందిస్తామని ప్రకటించింది.

అలాగే పారిశ్రామిక వేత్త ముకేశ్ అంబానీ కూడా జీఎస్టీ తగ్గింపుతో రిటైల్ వినియోగం పెరిగి, దేశ ఆర్థిక వృద్ధికి దోహదం చేస్తుందని పేర్కొంటూ, వినియోగదారులకు లాభాలు బదిలీ చేస్తామని హామీ ఇచ్చారు. ఇప్పుడు అదే బాటలో టాటా మోటార్స్ కూడా ముందుకొచ్చింది. జీఎస్టీ తగ్గింపుతో వచ్చే ప్రయోజనాలను ఎలాంటి కోత లేకుండా కస్టమర్లకు అందిస్తామని, అందువల్ల కార్ల ధరలు నేరుగా తగ్గనున్నాయని కంపెనీ స్పష్టం చేసింది.

కొత్త కస్టమర్లకు ప్రోత్సాహకరంగా ఉంటుంది

టాటా మోటార్స్ ప్యాసింజర్ వెహికిల్స్ ఎండీ శైలేష్ చంద్ర మాట్లాడుతూ జీఎస్టీ సంస్కరణలను గౌరవిస్తూ, వినియోగదారులకు పూర్తి స్థాయిలో లాభాలను బదిలీ చేయాలని నిర్ణయించుకున్నాం.

దీంతో మా వాహనాలు మరింత సులభంగా అందుబాటులోకి వస్తాయి. కొత్త కస్టమర్లకు ఇది ప్రోత్సాహకరంగా ఉంటుందని తెలిపారు.

శుక్రవారం విడుదల చేసిన ప్రకటన ప్రకారం, టాటా ప్యాసింజర్ వాహనాల ధరలను కనీసం రూ. 75 వేల నుంచి గరిష్టంగా రూ. 1.45 లక్షల వరకు తగ్గిస్తున్నట్లు వెల్లడించింది.

ఈ ధరల తగ్గింపు సెప్టెంబర్ 22 నుంచే అమల్లోకి వస్తుందని స్పష్టం చేసింది.

మోడల్-వారీగా ధర తగ్గింపు వివరాలు

టాటా టియాగో – రూ. 75 వేల తగ్గింపు
టాటా టిగోర్ – రూ. 80 వేల తగ్గింపు
టాటా ఆల్ట్రోజ్ – రూ. 1.10 లక్షల తగ్గింపు
టాటా పంచ్ – రూ. 85 వేల తగ్గింపు
టాటా నెక్సాన్ – రూ. 1.55 లక్షల తగ్గింపు
టాటా కర్వ్ – రూ. 65 వేల తగ్గింపు
టాటా హ్యారియర్ – రూ. 1.40 లక్షల తగ్గింపు
టాటా సఫారీ – అత్యధికంగా రూ. 1.45 లక్షల తగ్గింపు

ఈ నిర్ణయంతో టాటా మోటార్స్ వాహనాలు మరింత చౌకగా లభించనున్నాయి. వినియోగదారులకు ఇది పెద్ద ఊరట కలిగించే పరిణామంగా మారింది.

## మహీంద్రా, రెనాల్ట్ మెగా డిస్కౌంట్స్..

**ఎస్‌యువి లపై రూ.లక్ష 56వేలు తగ్గింపు..**



దేశీయ ఆటో పరిశ్రమకు ఈసారి దీపావళి, దసరా ముందుగానే వచ్చేశాయి. ఈవారం జరిగిన జీఎస్టీ కౌన్సిల్ సమావేశంలో తీసుకున్న నిర్ణయంతో తగ్గిన జీఎస్టీ రేట్లను యూజర్లకు అందించేందుకు కార్ల కంపెనీలు పోటీపడుతున్నాయి. ఇప్పటికే టాటా మోటార్స్, మారుతీ సుజుకీలు తమ కార్ మోడళ్లపై తగ్గింపులను ప్రకటించగా.. ఇదే దారిలో మహీంద్రా అండ్ మహీంద్రా, రెనాల్ట్ కంపెనీలు కూడా ముందుకు సాగుతున్నాయి. పండక్కి కొత్త కారు కొనాలని వేచి చూస్తున్న భారతీయులకు మహీంద్రా, రెనాల్ట్ కలలో కూడా ఊహించని భారీ తగ్గింపులను ప్రకటించాయి. సెప్టెంబర్ 22 నుంచి ఈ తగ్గించబడిన రేట్లు అమలులోకి వస్తాయని చెప్పిన కంపెనీలు దానికోసం ప్రీ బుక్కింగ్స్ ఓపెన్ చేస్తూ తగ్గించబడిన రేట్లను మోడళ్లవారీగా ప్రకటించాయి.

మహీంద్రా అండ్ మహీంద్రా తగ్గించిన కారు రేట్ల వివరాలు..

ఎక్స్ యువి 3 ఎక్స్ ఓ డీజిల్ మోడల్‌పై రూ.లక్ష 56 వేలు తగ్గింపు. స్కార్పియో ఎన్ ధర రూ.లక్ష 45 వేల వరకూ తగ్గింపు. ఎక్స్ యువి 700పై రూ.లక్ష 43 వేలు తగ్గనుంది. ఎక్స్ యువి 3 ఎక్స్ ఓ పెట్రోల్ మోడల్ రేటు రూ.లక్ష40వేల వరకు తగ్గింపు. థార్ 2 డబ్ల్యూడి డీజిల్ వేరియంట్ రూ.లక్ష 35 వరకు తగ్గింపు. థార్ 4 డబ్ల్యూడి డీజిల్ కార్లపై రూ.లక్ష ఒక వెయ్యి వరకు తగ్గింపు. బొలెరో/బొలెరో నీయోపై రూ.లక్ష27 వేలు తగ్గింపు. స్కార్పియో క్లాసిక్ రూ.లక్ష ఒక వెయ్యి తగ్గింపు. థార్ రొక్స్ పై రూ.లక్ష 33వేల వరకు తగ్గింపు.

ఇక ఇదే సమయంలో రెనాల్ట్ సంస్థ కూడా తన కార్ మోడళ్లపై తగ్గింపులను జీఎస్టీ సడలింపులకు అనుగుణంగా ప్రకటించింది.

మోడళ్ల వారీగా తగ్గిన రెనాల్ట్ రేట్లను పరిశీలిస్తే.. క్విడ్ మోడల్‌లో రూ.54వేల 995 తగ్గింది. ట్రైబర్ మోడల్ రూ.80వేల195 వరకు చౌకగా మారుతుంది. కిగర్ మోడల్ రూ.96వేల 395 వరకు ధర తగ్గింపుతో అందుబాటులోకి పండక్కి వస్తోంది.

## విన్‌ఫాస్ట్ ప్రీమియం ఎలక్ట్రిక్ ఎస్‌యూవీలు రాక



న్యూఢిల్లీ %-% భారతదేశంలో ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న విన్‌ఫాస్ట్ ప్రీమియం ఎలక్ట్రిక్ ఎస్‌యూవీలను అధికారికంగా ప్రారంభించింది: సొగసైన, స్మార్ట్ విఎఫ్ 6 మరియు స్పోర్టీ, అధునాతన విఎఫ్ 7. భారతదేశంలో వేగంగా విస్తరిస్తున్న ఈవీ మార్కెట్‌కు విన్‌ఫాస్ట్ యొక్క మొట్టమొదటి మోడళ్లుగా, ఈ ప్రారంభం సుస్థిరమైన, హరిత రవాణా వైపు దేశం యొక్క పరివంనకు మద్దతు ఇవ్వడంలో కంపెనీ యొక్క బలమైన నిబద్ధతను నొక్కి చెబుతుంది మరియు భారతదేశ ఈవీ భవిష్యత్తును తీర్చిదిద్దడంలో విన్‌ఫాస్ట్ ను ఒక కీలక ప్లేయర్‌గా నిలుపుతుంది. భారతీయ వినియోగదారులు వాటి పనితీరు, సుస్థిరత, మరియు సాంకేతికత కోసం ఈవీ లను స్వీకరిస్తున్నందున, విన్‌ఫాస్ట్ భారతీయ వినియోగదారుల ప్రత్యేక అంచనాలను తీర్చడానికి రూపొందించిన రెండు ప్రీమియం ఎస్‌యూవీలైనవిఎఫ్ 6 మరియు విఎఫ్ 7తో అడుగుపెడుతోంది. రేంజ్ మరియు సౌకర్యం నుండి అధునాతన భద్రత మరియు ఫీచర్ల వరకు, ఈ మోడళ్లు ప్రీమియం ఈవీ యాజమాన్యాన్ని పునర్నిర్వచించడానికి ఇంజనీర్ చేయబడ్డాయి. ఈ ప్రారంభంతో, విన్‌ఫాస్ట్ ఈ పరివర్తనలో ఒక ఉత్ప్రేరకంగా నిలవాలని కోరుకుంటోంది, అంతర్జాతీయ నైపుణ్యాన్ని బలమైన స్థానిక ఉనికితో మిళితం చేసి భారతీయ వినియోగదారుల విభిన్న అవసరాలను తీర్చాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఈ ప్రారంభోత్సవంపై, విన్‌ఫాస్ట్ ఆసియా సీఈఓ ఫామ్ సాన్ చౌ, మాట్లాడుతూ, "ఈరోజు ఒక చారిత్రాత్మక మైలురాయిని సూచిస్తుంది – ఇవి కేవలం భారతదేశంలో తయారు చేయబడిన కార్లు మాత్రమే కాదు, భారతీయులచే, భారతీయుల కోసం తయారు చేయబడినవి. మేము భారతీయ కుటుంబాల కోసం ఆలోచనాత్మకంగా రూపొందించిన ఒక సంపూర్ణ ఎలక్ట్రిక్ మొబిలిటీ పర్యావరణ వ్యవస్థను పరిచయం చేస్తున్నాము. విఎఫ్ 6 మరియు విఎఫ్ 7, భారతీయ వినియోగదారులు ఆశించే ఆచరణాత్మక డిజైన్, ప్రీమియం నాణ్యత, మరియు అత్యాధునిక సాంకేతికత యొక్క సంపూర్ణ సామరస్యాన్ని ప్రతిబింబిస్తాయి. మా అత్యాధునిక తూత్తుకుడి సౌకర్యం మరియు బలమైన పర్యావరణ వ్యవస్థ భాగస్వామ్యాల మద్దతుతో, ఎలక్ట్రిక్ మొబిలిటీలో గ్లోబల్ లీడర్‌గా మారాలనే భారతదేశ దార్శనికతకు మద్దతు ఇవ్వడానికి మేము కట్టుబడి ఉన్నాము." అన్నారు. విన్‌ఫాస్ట్ ప్రీమియం ఎలక్ట్రిక్ ఎస్‌యూవీల ప్రారంభం ద్వారా, కంపెనీ భారత మార్కెట్‌లో దీర్ఘకాలిక వ్యూహాన్ని అమలు చేయాలని సంకల్పించుకుంది. వినియోగదారులకు మెరుగైన సేవలను అందించేందుకు దేశవ్యాప్తంగా డీలర్‌షిప్‌లు, సేవా కేంద్రాలు మరియు చార్జింగ్ సౌకర్యాలను ఏర్పాటు చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఈ దృఢ సంకల్పం భారతదేశాన్ని కేవలం పెద్ద మార్కెట్‌గా మాత్రమే కాకుండా, గ్లోబల్ ఈవీ అభివృద్ధిలో కీలక భాగస్వామిగా మారుస్తుంది.

## జీవక్రియకు అంతరాయం కలిగించే ఊబకాయం



శరీర బరువు అనేది స్కేల్‌పై ఉన్న సంఖ్య కంటే ఎక్కువైందటే అది ఆరోగ్యంపై ప్రభావం చూపుతుంది. జీవన నాణ్యతలోనూ లోటు పాట్లు ఎదురు కవాచ్చు. అయితే, చాలా మంది ఊబకాయులు బరువు గురించి సౌందర్య పరంగా ఆలోచిస్తారని హైదరాబాద్ కు చెందిన , మాగ్నా సెంటర్స్ ఫర్ ఓబెసిటీ, దయాబెటిస్ అండ్ ఎండోక్రినాలజీ, ఎండోక్రినాలజిస్ట్, డాక్టర్ ఆర్ సంతోష్ అన్నారు. ఎండోక్రినాలజీ లో ఎం.డి చేసిన ఆయన డిఎం ఎండోక్రినాలజీ, ఎఫ్ఐఏఎంఆర్, ఎఫ్ఏస్ఈ, పరిశోధక ఎండోక్రినాలజిస్ట్ కూడా. ఊబకాయంపై ప్రజలను చైతన్య పరిస్తున్న డాక్టర్ సంతోష్‌ను మా ప్రతినిధి కలసినప్పుడు అనేక అంశాలను వివరించారు. అధిక శరీర బరువు క్రాష్ డైట్‌తో సరిచేయవచ్చనే అపోహకు దారితీస్తుండటంతో ఊబకాయం వల్ల క్యాన్సర్‌తో సహా అనేక వ్యాధుల ప్రమాదానన్ని అందుకోవాల్సి వస్తోందన్నారు.

ఊబకాయం అనే కాల క్రమంలో నిశ్శబ్దంగా మన జీవక్రియతో పాటు సాధారణ విధులను ప్రభావితం చేస్తుంది. ఈ మార్పులు ఎలాంటి లక్షణాలు లేకుండా చోటు చేసుకుంటాయి. దీంతో రోగులు చాలా కాలం వరకు తమకు ఎదురవుతున్న పరిస్థితి క్క తీవ్రతను గ్రహించలేరు. తను ఊబకాయం బారిన పడుతున్న పరిస్థితి తెలుసుకుని దానిని నివారించడం, దీర్ఘకాలం ఆరోగ్యకరమైన జీవితాలను గడపడానికి ముందడుగు వేయాలంటే అందుకు కారణవవుతున నమస్యల గురించి తెలుసుకుని ముందస్తు చర్యలు తీసుకోవడం ప్రధానం అని వివరించారు.

శరీరంపై దాని ప్రభావం చూపే ఊబకాయం

ఊబకాయం ఒక సంక్లిష్టమైన దీర్ఘకాలిక వ్యాధిగా చెప్పాలి. ఈ సమస్య వల్ల మన శరీరంలో అసాధారణ స్థాయిలో అధిక కొవ్వు చేరి మన ఆరోగ్యాన్ని దెబ్బతీస్తుంది, అంతే కాదు దీర్ఘకాలిక వైద్య సమస్యల ప్రమాదాన్ని పెంచుతుంది మరియు జీవితకాలాన్ని తగ్గిస్తుంది. ప్రపంచ ఊబకాయ సమాఖ్య నివేదిక ప్రకారం, 2024లో ఒక బిలియన్ కంటే ఎక్కువ మంది ఊబకాయంతో జీవిస్తున్నారు. వారి అంచనాల ప్రకారం, 2035 నాటికి దాదాపు 1.53 బిలియన్ల మంది ప్రజలు ఊబకాయంతో బాధపడుతున్నారు, వీరిలో గణనీయమైన సంఖ్యలో తక్కువ మరియు మధ్య-ఆదాయ దేశాలలో నివసిస్తున్నారు.

ఊబకాయం జీవక్రియ సమస్యలలో ఇన్సులిన్ నిరోధకత వంటి సమస్యలు ఉన్నాయి, దీని ఫలితంగా మధుమేహం, అధిక కొలెస్ట్రాల్ స్థాయిలు, రక్తపోటు పెరగడం మరియు గుండె జబ్బులు వచ్చే ప్రమాదం పెరుగుతుంది.

ఇవి కాకుండా, ఇది పిత్తాశయంలో రాళ్లు, ఉబ్బసం, పాలిసిస్టిక్ ఓవరీ సిండ్రోమ్, నాన్-ఆల్కహాలిక్ ఫ్యాటీ లివర్ డిసీజ్ మరియు గ్యాస్ట్రోఇంటెస్టినల్ రిఫ్లక్స్ డిసీజ్ వంటి 200 కంటే ఎక్కువ వ్యాధులతో సంబంధం కలిగి ఉంటుంది. ఇది ఎండోమెట్రియల్ క్యాన్సర్, ప్రోస్టేట్ క్యాన్సర్, కొలొరెక్టల్ క్యాన్సర్ మరియు అడెనోకార్సినోమాతో సహా కొన్ని క్యాన్సర్ల ప్రమాదాన్ని కూడా పెంచుతుంది.

ఊబకాయాన్ని నివారించడానికి లేదా నిర్వహించడానికి చురుకైన చర్యలు

ఊబకాయాన్ని నివారించడం లేదా నిర్వహించడం వ్యాధిని గుర్తించడం మరియు ముందస్తు చర్యలకు నిబద్ధతతో ప్రారంభమవుతుంది. దాని పురోగతిని ఆపడానికి సకాలంలో జోక్యం చేసుకోవడం చాలా ముఖ్యం. ఊబకాయం నిర్వహణ యొక్క మూలస్తంభాలు:

లి ఆహార మార్పులు: మొత్తం కేలరీల తీసుకోవడం తగ్గించే ఆరోగ్యకరమైన ఆహారాన్ని స్వీకరించడంతో ప్రభావవంతమైన నిర్వహణ ప్రారంభమవుతుంది. రోగులు వారి కేలరీల వినియోగాన్ని గుర్తుంచుకోవాలి మరియు దానిని తగ్గించడానికి మార్గాలను కనుగొనాలి. అలా చేయడానికి ఒక మంచి మార్గం ఏమిటంటే తక్కువ కేలరీలు మరియు అధిక ఫైబర్ కలిగిన ఆహారాలను ఎక్కువసేపు తీసుకోవడం, ఎందుకంటే ఇవి వారికి ఎక్కువసేపు కడుపు నిండిన అనుభూతిని కలిగిస్తాయి. ఇంకా, ఆహారంలో కూరగాయలు, పండ్లు, తృణధాన్యాలు, బీన్స్, కాయధాన్యాలు మరియు లీన్ మాంసాలు వంటి ఆరోగ్యకరమైన ఎంపికలు ఉండాలి. రోగులు చక్కెర మరియు ఉప్పు తీసుకోవడం పరిమితం చేయాలి మరియు అధికంగా ప్రాసెస్ చేయబడిన ఆహారాలను తొలగించాలి.

లి వ్యాయామం: శారీరక శ్రమ అనేది ఊబకాయం నిర్వహణలో మరొక ముఖ్యమైన భాగం. ప్రభావవంతమైన బరువు తగ్గడం మరియు నిర్వహణ కోసం, రోగులు ప్రతి వారం కనీసం 150 నిమిషాల మితమైన-తీవ్రత కలిగిన శారీరక శ్రమలో పాల్గొనాలి. ఇంకా, రోజువారీ జీవితంలో ఎక్కువ కదలికను సమగ్రపరచడం ప్రయోజనకరంగా ఉంటుంది. ఇందులో లిఫ్ట్‌లను ఉపయోగించడం కంటే మెట్లు ఎక్కడం లేదా రవాణాపై ఆధారపడకుండా తక్కువ దూరం నడవడం వంటి ఆచరణాత్మక మార్పులు ఉంటాయి.

ప్రవర్తనా మార్పులు: కొన్ని కార్యక్రమాలు రోగి జీవనశైలిలోని కొన్ని అంశాలపై దృష్టి పెడతాయి, ప్రస్తుత అలవాట్లు, భావోద్వేగ ప్రేరేపకాలు లేదా ఒత్తిడి వంటివి జీవనశైలిలో మార్పులు చేయడంలో వారికి సహాయపడతాయి. మానసిక ఆరోగ్య నిపుణుడిని సంప్రదించడం వల్ల తినడం వల్ల కలిగే భావోద్వేగ మరియు ప్రవర్తనా సమస్యలను పరిష్కరించడంలో సహాయపడుతుంది. అదేవిధంగా, మద్దతు బృందాలు మద్దతు ఇవ్వగలవు.

ఔషధ జోక్యాలు: జీవనశైలి జోక్యాలు సరిపోనప్పుడు, వైద్యులు వైద్య నిర్వహణ (సెమాగ్లుటైడ్, లిరాగ్లుటైడ్, మొదలైనవి), ఎండోస్కోపిక్ విధానాలు (ఇంట్రాగ్యాస్ట్రిక్ బెలూన్ లేదా ఎండోస్కోపిక్ స్లీవ్ గ్యాస్ట్రోప్లాస్టీ), లేదా బారియాట్రిక్ సర్జరీ (గ్యాస్ట్రిక్ స్లీవ్, గ్యాస్ట్రిక్ బైపాస్ సర్జరీ)లను సిఫారసు చేయవచ్చు.

విస్తృతంగా అధ్యయనం చేయబడినప్పటికీ, ఊబకాయం ఇప్పటికీ సౌందర్య సమస్యగా పరిగణించబడుతుంది. కేసులలో ఆందోళనకరమైన పెరుగుదల దృష్ట్యా, ఈ ఆలోచనకు ప్రాధాన్యత ఇవ్వడం ప్రమాదకరం. ఊబకాయం అనేది దీర్ఘకాలిక వ్యాధి అని గుర్తించడం చాలా ముఖ్యం, ఇది నెమ్మదిగా కానీ ఖచ్చితంగా ప్రాణాంతక పరిస్థితుల క్యాస్కేడ్‌కు దారితీస్తుంది. అధిక బరువు/ఊబకాయం ఉన్న వ్యక్తులు మరియు వారి కుటుంబాలు ఈ పరిస్థితి యొక్క దూరదృష్టి గల ఆరోగ్య చిక్కుల గురించి పూర్తిగా తెలుసుకోవాలి మరియు దాని నిర్వహణ మరియు నివారణకు అందుబాటులో ఉన్న వ్యూహాలను అర్థం చేసుకోవాలి.

## అధిక బరువు: జీవక్రియలో అంతరాయం, అవయవాలకు భారం



శరీర బరువు అనేది ఒక స్కేల్‌పై ఉన్న సంఖ్య కంటే ఎక్కువ. ఇది ఆరోగ్యం మరియు జీవన నాణ్యతతో లోతుగా ముడిపడి ఉంది. అయితే, చాలా మంది బరువు గురించి సౌందర్య పరంగా ఆలోచిస్తారు. దీనివల్ల అధిక శరీర బరువు తీవ్రమైన విషయం కాదని మరియు క్రాష్ డైట్‌తో సరిచేయవచ్చని అపోహకు దారితీసింది. ఉదాహరణకు ఊబకాయం, క్యాన్సర్‌తో సహా అనేక వ్యాధుల ప్రమాదాన్ని పెంచే తీవ్రమైన వ్యాధి.

ఊబకాయం నెమ్మదిగా మరియు నిశ్శబ్దంగా జీవక్రియ మరియు సాధారణ విధులను ప్రభావితం చేస్తుంది. ఈ మార్పులు మొదట్లో స్పష్టమైన లక్షణాలు లేకుండా సంభవిస్తాయి కాబట్టి, రోగులు చాలా కాలం తర్వాత వరకు పరిస్థితి యొక్క తీవ్రతను గ్రహించలేరు. పరిస్థితిని నివారించడానికి లేదా నిర్వహించడానికి మరియు దీర్ఘకాలం, ఆరోగ్యకరమైన జీవితాలను గడపడానికి మొదటి అడుగు దాని సమస్యల గురించి తెలుసుకోవడం మరియు ముందస్తు చర్యలు తీసుకోవడం.

ఊబకాయం మరియు శరీరంపై దాని ప్రభావాలు

ఊబకాయం అనేది ఒక సంక్లిష్టమైన దీర్ఘకాలిక వ్యాధి, దీనిలో అసాధారణమైన లేదా అధిక శరీర కొవ్వు (కొవ్వు) ఆరోగ్యాన్ని దెబ్బతీస్తుంది, దీర్ఘకాలిక వైద్య సమస్యల ప్రమాదాన్ని పెంచుతుంది మరియు జీవితకాలాన్ని తగ్గిస్తుంది. ప్రపంచ ఊబకాయ సమాఖ్య నివేదిక ప్రకారం, 2024లో ఒక బిలియన్ కంటే ఎక్కువ మంది ఊబకాయంతో జీవిస్తున్నారు. వారి అంచనాల ప్రకారం, 2035 నాటికి దాదాపు 1.53 బిలియన్ల మంది ప్రజలు ఊబకాయంతో బాధపడుతున్నారు, వీరిలో గణనీయమైన సంఖ్యలో తక్కువ మరియు మధ్య-ఆదాయ దేశాలలో నివసిస్తున్నారు.

ఊబకాయం యొక్క జీవక్రియ సమస్యలలో ఇన్సులిన్ నిరోధకత వంటి సమస్యలు ఉన్నాయి, దీని ఫలితంగా మధుమేహం, అధిక కొలెస్ట్రాల్ స్థాయిలు, రక్తపోటు పెరగడం మరియు గుండె జబ్బులు వచ్చే ప్రమాదం పెరుగుతుంది.

ఇవి కాకుండా, ఇది పిత్తాశయంలో రాళ్లు, ఉబ్బసం, పాలిసిస్టిక్ ఓవరీ సిండ్రోమ్, నాన్-ఆల్కహాలిక్ ఫ్యాటీ లివర్ డిసీజ్ మరియు గ్యాస్ట్రోఇంటెస్టినల్ రిఫ్లక్స్ డిసీజ్ వంటి 200 కంటే ఎక్కువ వ్యాధులతో సంబంధం కలిగి ఉంటుంది. ఇది ఎండోమెట్రియల్ క్యాన్సర్, ప్రోస్టేట్ క్యాన్సర్, కొలొరెక్టల్ క్యాన్సర్ మరియు అడెనోకార్సినోమా వంటి కొన్ని క్యాన్సర్ల ప్రమాదాన్ని కూడా పెంచుతుంది.

ఊబకాయాన్ని నివారించడానికి లేదా నిర్వహించడానికి చురుకైన చర్యలు

ఊబకాయాన్ని నివారించడం లేదా నిర్వహించడం వ్యాధిని గుర్తించడం మరియు ముందస్తు చర్యలకు నిబద్ధతతో ప్రారంభమవుతుంది. దాని పురోగతిని ఆపడానికి సకాలంలో జోక్యం చేసుకోవడం చాలా ముఖ్యం. ఊబకాయం నిర్వహణ యొక్క మూలస్తంభాలు:

ఆహార మార్పులు: మొత్తం కేలరీల వినియోగాన్ని తగ్గించే ఆరోగ్యకరమైన ఆహారాన్ని స్వీకరించడంతో ప్రభావవంతమైన నిర్వహణ ప్రారంభమవుతుంది. రోగులు తమ కేలరీల వినియోగాన్ని గుర్తుంచుకోవాలి మరియు దానిని తగ్గించడానికి మార్గాలను కనుగొనాలి. అలా చేయడానికి ఒక మంచి మార్గం ఏమిటంటే తక్కువ కేలరీలు మరియు అధిక ఫైబర్ కలిగిన ఆహారాలను ఎక్కువసేపు తీసుకోవడం, ఎందుకంటే ఇవి ఎక్కువసేపు కడుపు నిండిన అనుభూతిని కలిగిస్తాయి. ఇంకా, ఆహారంలో కూరగాయలు, పండ్లు, తృణధాన్యాలు, బీన్స్, కాయధాన్యాలు మరియు లీన్ మాంసాలు వంటి ఆరోగ్యకరమైన ఎంపికలు ఉండాలి. రోగులు చక్కెర మరియు ఉప్పు తీసుకోవడం పరిమితం చేయాలి మరియు అధికంగా ప్రాసెస్ చేయబడిన ఆహారాలను తొలగించాలి.


వ్యాయామం: శారీరక శ్రమ అనేది ఊబకాయం నిర్వహణలో మరొక ముఖ్యమైన భాగం. ప్రభావవంతమైన బరువు తగ్గడం మరియు నిర్వహణ కోసం, రోగులు ప్రతి వారం కనీసం 150 నిమిషాల మితమైన-తీవ్రత కలిగిన శారీరక శ్రమలో పాల్గొనాలి. ఇంకా, రోజువారీ జీవితంలో ఎక్కువ కదలికను సమగ్రపరచడం ప్రయోజనకరంగా ఉంటుంది. ఇందులో లిఫ్ట్‌లను ఉపయోగించడం కంటే మెట్లు ఎక్కడం లేదా రవాణాపై ఆధారపడకుండా తక్కువ దూరం నడవడం వంటి ఆచరణాత్మక మార్పులు ఉంటాయి.

ప్రవర్తనా మార్పులు: కొన్ని కార్యక్రమాలు రోగి జీవనశైలిలోని కొన్ని అంశాలపై దృష్టి పెడతాయి, ప్రస్తుత అలవాట్లు, భావోద్వేగ ప్రేరేపకాలు లేదా ఒత్తిడి వంటివి జీవనశైలిలో మార్పులు చేయడంలో వారికి సహాయపడతాయి. మానసిక ఆరోగ్య నిపుణుడిని సంప్రదించడం వల్ల తినడం వల్ల కలిగే భావోద్వేగ మరియు ప్రవర్తనా సమస్యలను పరిష్కరించడంలో సహాయపడుతుంది. అదేవిధంగా, సహాయక బృందాలు మద్దతు ఇవ్వగలవు.

ఔషధ జోక్యాలు: జీవనశైలి జోక్యాలు సరిపోనప్పుడు, వైద్యులు వైద్య నిర్వహణ (సెమాగ్లుటైడ్, లిరాగ్లుటైడ్, మొదలైనవి), ఎండోస్కోపిక్ విధానాలు (ఇంట్రాగ్యాస్ట్రిక్ బెలూన్ లేదా ఎండోస్కోపిక్ స్లీవ్ గ్యాస్ట్రోప్లాస్టీ), లేదా బారియాట్రిక్ సర్జరీ (గ్యాస్ట్రిక్ స్లీవ్, గ్యాస్ట్రిక్ బైపాస్ సర్జరీ)లను సిఫారసు చేయవచ్చు.

విస్తృతంగా అధ్యయనం చేయబడినప్పటికీ, ఊబకాయాన్ని ఇప్పటికీ సౌందర్య సమస్యగా చూస్తారు. కేసులలో ఆందోళనకరమైన పెరుగుదల దృష్ట్యా, ఈ ఆలోచనకు ప్రాధాన్యత ఇవ్వడం ప్రమాదకరం. ఊబకాయం అనేది దీర్ఘకాలిక వ్యాధి అని గుర్తించడం చాలా ముఖ్యం, ఇది నెమ్మదిగా కానీ ఖచ్చితంగా ప్రాణాంతక పరిస్థితుల క్యాస్కేడ్‌కు దారితీస్తుంది. అధిక బరువు/ఊబకాయం ఉన్న వ్యక్తులు మరియు వారి కుటుంబాలు ఈ పరిస్థితి యొక్క దూరదృష్టి గల ఆరోగ్య చిక్కుల గురించి పూర్తిగా తెలుసుకోవాలి మరియు దాని నిర్వహణ మరియు నివారణకు అందుబాటులో ఉన్న వ్యూహాలను అర్థం చేసుకోవాలి.

## మారుతీ కార్ల పై రూ.లక్ష 55వేల వరకు సేవింగ్స్..



జీఎస్టీ తగ్గింపుతో టాటా-మారుతీ కార్ల ప్రైస్ డ్రాప్.. రూ.లక్ష 55వేల వరకు సేవింగ్స్..భారత ప్రభుత్వం జీఎస్టీ రేట్ల తగ్గింపుల గురించి కీలక ప్రకటనలు చేసిన సంగతి తెలిసిందే. దీంతో కార్ల తయారీ సంస్థలు కూడా పండక్కి తమ వివిధ కార్ మోడళ్లపై భారీగా తగ్గింపులు ప్రకటిస్తున్నాయి. ఇప్పటికే టాటా మోటార్స్, మారుతీ వంటి సంస్థలు దసరా, దీపావళి అమ్మకాలను టార్గెట్ చేస్తూ తగ్గింపుల గురించి ప్రకటనలు చేస్తున్నాయి. తగ్గిన జీఎస్టీ బెనిఫిట్స్ నేరుగా కస్టమర్లకు అందించటానికి తాము సిద్ధంగా ఉన్నట్లు మహీంద్రా అండ్ మహీంద్రా వెల్లడించింది. మార్చిన జీఎస్టీ రేట్లకు అనుగుణంగా కొత్త తగ్గించిన రేట్లను ప్రకటించేందుకు కసరత్తు చేస్తున్నట్లు మారుతీ సుజుకీ ఇండియా చైర్మన్ ఆర్ సి. భార్గవ చెప్పారు. చాలా కాలంగా చిన్న కార్ల అమ్మకాలు తగ్గటాన్ని చూశామని అయితే రేట్ల తగ్గింపు వల్ల ఈ ఏడాది స్మాల్ కార్ల అమ్మకాలు 10 శాతం పెరుగుతాయని అంచనాలను పంచుకున్నారు. ఈ క్రమంలో మారుతీ ఆల్టో రేటు రూ.50వేల వరకు తగ్గొచ్చన్న భార్గవ.. వేగనార్ ఆర్ రేటు రూ.67వేల వరకు తగ్గే అవకాశం ఉన్నట్లు చెప్పారు. ఇదే క్రమంలో టాటా మోటార్స్ కూడా కస్టమర్లకు భారీ సేవింగ్స్ మోడళ్ల వారీగా ప్రకటించింది. దీంతో టియాగోపై రూ.75వేలు, ఆల్ట్రోజ్ పై రూ.లక్ష 10వేలు, పంచ్ పై రూ.85వేలు, నెక్సన్ పై రూ.లక్ష 55వేలు, టాటా హారియర్ పై రూ.లక్ష 40వేలు.., ఇక చివరిగా టాటా సఫారీ కార్ల రేటు రూ.లక్ష 45వేల వరకు తగ్గనున్నట్లు ప్రకటించింది. ఇదే సమయంలో టిగర్, కర్వ్ మోడళ్లపై కూడా ఆకర్షనీయమైన తగ్గింపులు ఉంటాయని కంపెనీ చెబుతోంది. సరైన సమయంలో మోడీ సర్కార్ జీఎస్టీ సంస్కరణలతో ముందుకొచ్చిందని టాటా మోటార్స్ పాసింజర్ వాహనాలు ఎండీ షైలేష్ చంద్ర వెల్లడించారు.

## జీఎస్టీ 2.0 సంస్కరణలు.. తగ్గనున్న బంగారం, వెండిపై పన్ను రేటు



జీఎస్టీ కౌన్సిల్ 56వ సమావేశంలో కీలక నిర్ణయాలు తీసుకుంది. ఈ క్రమంలో జిఎస్‌టి లో విస్తృతమైన సంస్కరణలను ప్రకటించింది. ఇప్పటివరకు అమల్లో ఉన్న నాలుగు శ్లాబ్ నిర్మాణం (5%, 12%, 18%, 28%) స్థానంలో ఇకపై రెండు శ్లాబులు మాత్రమే ఉండనున్నాయి.

అంటే 5%, 18% మాత్రమే అమల్లో ఉంటాయి. అయితే హై-ఎండ్ కార్లు, పొగాకు, సిగరెట్లు వంటి కొన్ని ప్రత్యేక వస్తువులపై ప్రత్యేకంగా 40% శ్లాబ్‌ను అమలు చేయాలని నిర్ణయించారు.

ఈ కొత్త జిఎస్‌టి రేట్లు సెప్టెంబర్ 22 నుంచి దేశవ్యాప్తంగా అమలులోకి రానున్నాయి. 2017 జూలై 1న జిఎస్‌టి అమలులోకి వచ్చినప్పటి నుంచి ఇదే అతిపెద్ద సంస్కరణగా పరిగణిస్తున్నారు.

**తక్కువ పన్ను శ్లాబ్ లోకి వచ్చే అవకాశం**

దీంతో ఎక్కువ శాతం రోజువారీ గృహావసర వస్తువులు తక్కువ పన్ను శ్లాబ్‌లోకి వచ్చే అవకాశం ఉంది. కొత్త రేట్లు అమల్లోకి వచ్చిన తర్వాత వీటి ధరలు మరింత చౌకయ్యే అవకాశం ఉంది. ఇక బంగారం, వెండి ఆభరణాలపై జిఎస్‌టి రేటు మాత్రం యథాతథంగా 3%వద్దనే కొనసాగుతుంది. అయితే తయారీ ఛార్జీలపై అదనంగా 5% జిఎస్‌టి చెల్లించాల్సి ఉంటుంది. బంగారు నాణేలు, కడ్డీలపైనా 3% జిఎస్‌టి వర్తిస్తుంది. దీంతో జిఎస్‌టి 2.0 సంస్కరణలు బులియన్ డిమాండ్‌పై పెద్దగా ప్రభావం చూపే అవకాశం లేదని నిపుణులు చెబుతున్నారు.

ఉదాహరణకు, భారతదేశంలో 10 గ్రాముల బంగారు ఆభరణాలను కొనుగోలు చేస్తే, మీరు బంగారం విలువపై 3% జిఎస్‌టి తో పాటు తయారీ ఛార్జీలపై అదనంగా 5%జిఎస్‌టి చెల్లించాల్సిందే.

## ఇన్‌స్టామార్ట్ క్విక్ ఇండియా మూవ్‌మెంట్




ఇన్‌స్టామార్ట్ తన తొలి వార్షిక భారీ సేల్ "క్విక్ ఇండియా మూవ్‌మెంట్ 2025"ను ప్రకటించింది. ఈ సేల్ సెప్టెంబర్ 19 నుండి 28, 2025 వరకు ఇన్‌స్టామార్ట్ మరియు స్విగ్గీ యాప్‌లపై జరగనుంది. వినియోగదారులు 50,000 కంటే ఎక్కువ ఉత్పత్తులపై 50% నుండి 90% వరకు భారీ డిస్కౌంట్ లను ఆస్వాదించవచ్చు. మొబైల్ ఫోన్లు, గ్యాడ్జెట్లు, హోమ్ అండ్ కిచెన్, బ్యూటీ, టాయ్స్ తదితర విభాగాల్లో ఈ ఆఫర్లు అందుబాటులో ఉంటాయి. ముఖ్యంగా, ఐఫోన్ 17 సహా ప్రముఖ బ్రాండ్లు 10 నిమిషాల్లో డెలివరీతో అందించబడతాయి.

బోట్, ఫిలిప్స్, ప్యాంపర్స్, లోరియల్ పారిస్, బార్బీ, లెగో వంటి ప్రముఖ బ్రాండ్లతో ఈ సేల్ నిర్వహించబడుతోంది. యాక్సిస్ బ్యాంక్ క్రెడిట్ కార్డ్ వినియోగదారులకు అదనంగా ₹1000 వరకు తక్షణ రాయితీ లభిస్తుంది. పండుగ సీజన్‌ను లక్ష్యంగా చేసుకుని ఇన్‌స్టామార్ట్ వేగంగా, సౌకర్యవంతంగా మరియు తక్కువ ధరలతో షాపింగ్‌ను మరింత ఆనందంగా మార్చుతోంది.

## ఏఐ.. దెబ్బకు 99 శాతం ఉద్యోగాలు హుష్



ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఉద్యోగాలకు ఎసరు పెట్టేస్తోంది. ఇప్పటికే, ఏఐ కారణంగా పలు టెక్ సంస్థలు తమ ఉద్యోగులకు లేఆఫ్స్ ప్రకటిస్తున్నాయి. రాబోయే కాలంలో ఇది మరింత ఎక్కువ కాబోతోంది. ఏఐ కారణంగా 2030 నాటికి 99 శాతం మంది ఉద్యోగులు ఏఐ కారణంగా నిరుద్యోగులుగా మారుతారని లూయిస్‌విల్లే యూనివర్సిటీ కంప్యూటర్ సైన్స్ ప్రొఫెసర్ రోమన్ యాంపోల్స్కి అన్నారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న కంపెనీలు ఖర్చులను తగ్గించడానికి, ఆదాయాన్ని పెంచడానికి ఏఐ వ్యవస్థలను వేగంగా అమలు చేస్తున్న సమయంలో, ఈ వ్యాఖ్యలు వచ్చాయి.

ఏఐ భద్రతలో గళం విప్పుతున్న యాంపోల్స్కీ ప్రకారం, దాదాపు అన్ని ఉద్యోగాలను ఆక్రమించే ఆటోమేషన్ తరంగం నుంచి కోడర్లు, ప్రాంప్ట్ ఇంజనీర్లు కూడా సురక్షితంగా ఉండలేరని అన్నారు. ఇప్పుడు చూస్తున్న 10 శాతం నిరుద్యోగం నుంచి 99 శాతానికి పెరిగే భయానక పరిస్థితి ఉందని యాంపోల్స్కి ది డైరీ ఆఫ్ ఎ సిఈఓ పాడ్‌కాస్ట్‌లో అన్నారు. మానవుడి మేధస్సువంటి కృత్రిమ జనరల్ ఇంటెలిజెన్స్ 2027 నాటికి వచ్చే అవకాశం ఉందని అన్నారు.

ఏజీఐ వచ్చిన మూడేళ్ల తర్వాత, ఏఐ టూల్స్, హ్యూమనాయిడ్ రోబోల కారణంగా ఉద్యోగాలకు మనుషులను నియమించుకోవడాన్ని తగ్గించడంతో లేబర్ మార్కెట్ కూలిపోతుందని అంచనా వేశారు. అన్ని ఉద్యోగాలు ఆటోమేటెడ్ అవుతాయని, అప్పుడు ప్లాన్ బీ ఉండదని, మీరు కొత్తగా నేర్చుకోవడం, తిరిగి శిక్షణ పొందడం అనేవి కూడా పనిచేయమని అన్నారు. ఏఐ ఉపయోగంతో నిరుద్యోగ సమస్య గణనీయంగా పెరుగుతుందని, ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రభుత్వాలు ఈ ముప్పును తక్కువగా అంచనా వేస్తున్నాయని ఆయన అన్నారు.

## ఫుడ్ డెలివరీపై 18% జీఎస్టీ పెంచిన జొమాటో,స్విగ్గీ




సెప్టెంబర్ 22 నుండి ఫుడ్ డెలివరీ,క్విక్ కామర్స్ కంపెనీలు వసూలు చేసే ఛార్జీలపై వస్తు,సేవల జీఎస్టీ కౌన్సిల్ క్రింద 18 శాతం జీఎస్టీ విధించనుంది. ఈనెల 22నుంచి జీఎస్టీ పెరగనుండడంతో ఈనిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. వివారాల్లోకి వెళితే.. ఫుడ్ డెలివరీ ప్లాట్‌ఫారమ్‌లు,క్విక్ కామర్స్ కంపెనీలు వసూలు చేసే సర్వీస్ ఛార్జీలపై 18శాతం జీఎస్టీ అమలు చేయబడనుంది. ఈకొత్త పన్నుసెప్టెంబర్ 22నుంచి ప్రారంభం కానుంది. ఫుడ్ డెలివరీ కంపెనీలు, ముఖ్యంగా స్విగ్గీ, జొమాటో వంటి ఫ్లాట్‌ఫార్మ్‌లపై ఇది ప్రత్యక్ష ప్రభావం చూపుతుందని అంచనా వేస్తున్నాయి. మోర్గాన్ స్టాన్లీ విశ్లేషకుల ప్రకారం,ఈకొత్త పన్ను విధించిన తర్వాత జొమాటో ఆర్డర్‌పై సుమారుగా రూ.2 అదనపు ఖర్చును పెంచవచ్చని..దీనికంటే స్విగ్గీ వినియోగదారుల ఖర్చులు ఎక్కువగా పెరగవచ్చని కూడా సూచన ఉంది.

## 10 భారీ ఆఫర్స్‌తో భారత్‌లో గూగుల్ పిక్సెల్ లాంచ్



స్మార్ట్‌ఫోన్‌లపై మనిషికి ఆసక్తి రోజురోజుకూ పెరుగుతోంది. ఒకప్పుడు ఫోన్ అంటే కేవలం మాట్లాడటానికే ఉపయోగించేవాళ్లం. కానీ ఇప్పుడు ఫోన్ అంటే చిన్న కంప్యూటర్ అన్నట్టే మారిపోయింది. ఇంటర్నెట్ నుంచి వినోదం వరకు, చదువు నుంచి వ్యాపారం వరకు ప్రతి ఒక్క పనికీ స్మార్ట్‌ఫోన్ తప్పనిసరి అయ్యింది. ప్రతి కొత్త మోడల్‌తో మరిన్ని సౌకర్యాలు వస్తుండటంతో, ప్రజలలో ఆకర్షణ పెరుగుతూనే ఉంది. కెమెరా, డిజైన్, కొత్త ఫీచర్లు ఇవన్నీ కలిసి స్మార్ట్‌ఫోన్‌ను కేవలం పరికరం కాకుండా జీవిత భాగస్వామిగా మార్చేశాయి. స్మార్ట్ ఫోన్ లేని జీవితం ఒక్క క్షణం కూడా ఊహించుకోవడమే కష్టంగా మారుతుంది. ఈ నేపథ్యంలో గూగుల్ పిక్సెల్ 10 స్మార్ట్ ఫోన్ ఇప్పుడు భారీ ఆఫర్స్‌తో అందుబాటులోకి వచ్చింది. గూగుల్ పిక్సెల్ 10 స్మార్ట్ ఫోన్ రూ. 79,999 ధరతో ఇండియాలో లాంచ్ అయ్యింది. ఇది నాలుగు సరికొత్త రంగుల్లో (నీలి, తెలుపు, పచ్చ, నలుపు) కస్టమర్లకు ఆకట్టుకుంటోంది.

ఈ ఫోన్‌ను ఫ్లిప్‌కార్ట్, గూగుల్ అధికారిక ఆన్‌లైన్ స్టోర్ ద్వారా కొనుగోలు చేసుకోవచ్చు. లాంచ్ చేసిన ఆఫర్‌లో హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ క్రెడిట్ కార్డ్ ఈఎంఐ ద్వారా కొనుగోలు చేసినవారికి రూ. 7,000 అదనపు డిస్కౌంట్ లభిస్తుంది. అదనంగా ఎక్స్‌చేంజ్ బోనస్ ద్వారా రూ.5,000 తగ్గింపు కూడా ఉంటుంది. ఈ రెండు ఆఫర్స్‌తో ఫోన్ ధర కేవలం రూ. 67,999కి మాత్రమే రానుంది. పిక్సెల్ 10 ఫోన్‌లో కెమెరా సెటప్ మరింత ప్రత్యేకంగా తీర్చిదిద్దారు. వెనుక భాగంలో 48ఎంపీ క్వాడ్ పీడీ కెమెరాతో పాటు, 13ఎంపీ అల్ట్రా వైడ్ కెమెరా, 10.8ఎంపీ డ్యూయల్ పీడీ టెలిఫోటో కెమెరా కలిపి మొత్తం మూడు కెమెరాలు అమర్చారు. ముందు భాగంలో 10.5ఎంపీ కెమెరా అమర్చడంతో మొబైల్ అందరిని అకట్టుకునేలా ఉంది. ఈ కెమెరాల ద్వారా 5ఎక్స్ ఆప్టికల్ జూమ్ చేయగలుగుతారు. అలాగే 60ఎఫ్‌పీఎస్ 4కే వీడియోలను రికార్డ్ చేయగల సదుపాయం ఉంది. అదనంగా, ఏఐ ఆధారిత కెమెరా ఫీచర్లు, ప్రత్యేక గూగుల్ కెమెరా ఫిల్టర్‌ను కూడా అందించారు. మొత్తం మీద పిక్సెల్ 10 కెమెరా సెటప్ ఫోటోలు, వీడియోలు తీసుకోవడంలో వినియోగదారులకు ప్రత్యేక అనుభవాన్ని ఇస్తుంది.

ఈ ఫోన్‌లో 6.3 అంగుళాల ఓఎల్ఈడి ఆక్టువా డిస్‌ప్లేను అందించారు. క్వాడ్ హెచ్‌డీ రిజల్యూషన్‌తో పాటు 3000 స్క్రీన్ బ్రైట్‌నెస్, 120హెచ్‌జెడ్ అంటే స్క్రీన్ ఒక సెకనులో ఎన్ని సార్లు కొత్త ఇమేజ్‌ను రిఫ్రెష్ సదుపాయం అమర్చారు. రిఫ్రెష్ రేట్ ఫీచర్లను కలిపి మరింత నాణ్యమైన అనుభవాన్ని ఇస్తుంది.

ఇన్-స్క్రీన్ ఫింగర్ ప్రింట్ సెన్సార్

ఫోన్ భద్రత పరంగా చూసుకుంటే, ఇన్-స్క్రీన్ ఫింగర్ ప్రింట్ సెన్సార్‌ను కలిపారు. మొబైల్ ప్రాసెసింగ్ విషయంలో తాజా టెన్ సర్ జీ5 చిప్ సెట్, టైటాన్ ఎం2 సెక్యూరిటీ ప్రాసెసర్‌ను ఉపయోగించారు. అదనంగా 12జీబీ ర్యామ్, 256జీబీ ఇంటర్నల్ స్టోరేజ్ ఉండటంతో ఫోన్ చాలా స్పీడ్‌గా పనిచేస్తుంది, దీనివల్ల ఫోన్‌లో ఎక్కువ స్టోరేజ్ ఉంటుంది. మొత్తంగా డిస్ ప్లే, భద్రత, పనితీరు పరంగా ఈ ఫోన్ వినియోగదారులకు ప్రీమియం అనుభూతిని అందిస్తుంది. ఈ ఫోన్‌లో ఏఐ ఆధారంగా ప్రత్యేక ఫీచర్లుగా జెమినీ నానో, జెమినీ లైవ్, సర్కిల్‌తో సెర్చ్ వంటి సౌకర్యాలను అందించారు. ఇంటికి తీసుకెళ్లండి.



"నమ్మశక్యం కాని విషయాలను సులభంగా చేయవచ్చు, మేము వాటిని సాధించడానికి కట్టుబడి ఉంటే."
- సద్గురు



"మీరు ప్రజలను ప్రేరేపించకపోతే, మీకు ఫలితాలు రావు. విధించడం మీకు ఎప్పటికీ ఫలితాలను ఇవ్వదు. ప్రేరణ ఎల్లప్పుడూ మీకు ఫలితాలను ఇస్తుంది."
- నరేంద్ర మోడీ



"మన దృఢమైన సంకల్పమే మన విజయానికి బలమైన మాతృక."
- సరోజినీ నాయుడు

# ఐరాస సమావేశాలకు ప్రధాని మోడీ దూరం

● ట్రంప్ టారిఫ్లే కారణమంటూ ప్రచారం ● ఈ నెల చివరిలో అమెరికాలో ఐక్యరాజ్య సమితి సర్వసభ్య సమావేశాలు
● ఐక్యరాజ్యసమితి తాత్కాలిక వక్తల జాబితాతో కనిపించని భారత ప్రధాని మోడీ





న్యూఢిల్లీ : అమెరికాలో జరిగే ఐక్యరాజ్య సమితి సర్వసభ్య సమావేశాలకు భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ హాజరు కావడం లేదని సమాచారం. ఈ మేరకు ఐక్యరాజ్యసమితిలో విడుదల చేసిన తాత్కాలిక వక్తల జాబితా ద్వారా తెలుస్తోంది. రష్యా నుంచి చమురు దిగుమతి చేసుకుంటుందని అమెరికా భారత్పై అదనపు సుంకాలు విధించిన వేళ ఇరుదేశాల మధ్య సంబంధాలు దెబ్బతిన్నాయి. ఈ క్రమంలో భారత్ ఈ కీలక నిర్ణయం తీసుకున్నట్లుగా సమాచారం. యూఎన్ జనరల్ అసెంబ్లీ 80వ సెషన్ సెప్టెంబర్ 9న ప్రారంభంకానుంది. ఇవి సెప్టెంబర్ 23 నుంచి 29 వరకు కొనసాగనున్నాయి. ఇందులో సర్వసభ్య దేశాల ప్రతినిధుల అత్యున్నత స్థాయి సమావేశాలు జరుగుతాయి. కాగా ఈ సమావేశాల్లో బ్రెజిల్ దేశాధినేత ప్రసంగంతో సమావేశాలు ప్రారంభమవుతాయి. ఆ తర్వాత అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రపంచ నాయకులను ఉద్దేశించి ప్రసంగిస్తారు. జనరల్ అసెంబ్లీ 80వ సెషన్ ఉన్నత స్థాయి జనరల్ చర్చకు, వక్తల సవరించిన తాత్కాలిక జాబితాను శుక్రవారం విడుదల చేసింది. దాని ప్రకారం భారతదేశానికి ఒక 'మంత్రి' ప్రాతినిధ్యం వహిస్తారని ఉంది. దీంతో ప్రధాని మోదీ యూఎన్ సమావేశాలకు దూరంగా ఉన్నట్లుగా తెలుస్తోంది. జులైలో విడుదల చేసిన తాత్కాలిక వక్తల జాబితా ప్రకారం, మోదీ సెప్టెంబర్ 26న జనరల్ డిబేట్లో ప్రసంగించాల్సి ఉంది. అయితే సెప్టెంబర్ 27న మోదీ స్థానంలో విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ ప్రసంగించనున్నారని సమాచారం. ఇది తుది షెడ్యూల్ కానందున యూఎన్ సమావేశాల ప్రారంభానికి ముందు కొన్ని మార్పులు జరిగే అవకాశం ఉంది. కాగా ఈ సమావేశాల్లో చైనా, ఇజ్రాయెల్, పాకిస్థాన్, బంగ్లాదేశ్ దేశాధినేతలు సెప్టెంబర్ 26న ప్రసంగించనున్నారు. ఐక్యరాజ్యసమితి ప్రధాన కార్యాలయంలో ఏటా సెప్టెంబర్లో ఉన్నత స్థాయి సమావేశాలు ప్రారంభమౌతాయి. ఈ ఏడాది సెప్టెంబర్ 22న ఐక్యరాజ్యసమితి 80వ వార్షికోత్సవాన్ని స్మరించుకోవడం అనే సమావేశంతో ఈ సెషన్ ప్రారంభమౌతుంది. ఇదిలా ఉండగా ఈ ఏడాది ఫిబ్రవరిలో ద్వైపాక్షిక సమావేశం కోసం మోదీ అమెరికాకు వెళ్లారు. వాషింగ్టన్లోని శ్వేతసౌధంలో డొనాల్డ్ ట్రంప్తో మోదీ భేటీ అయ్యారు.

**ఎస్సీఓ సదస్సులో ముగ్గురు దేశాధినేతలు**

రష్యా నుంచి భారత్ అధికంగా చమురు దిగుమతి చేసుకుంటోందని ట్రంప్ భారత్పై 50శాతం సుంకాలు విధించారు. దీంతో కొద్దికాలంగా ఇరుదేశాల మధ్య సంబంధాలు దెబ్బతిన్నాయి. తాజాగా షాంఘై శిఖరాగ్ర సదస్సులో రష్యా అధ్యక్షుడు పుతిన్తో మోదీ భేటీ అయ్యారు. ఎస్సీఓ సదస్సులో చైనా అధ్యక్షుడు షీ జిన్పింగ్, రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్, ప్రధాని మోదీ పాల్గొన్నారు. దీనిపై ట్రంప్ స్పందించారు. తమ దేశంపై భారత్ అధిక సుంకాలు విధిస్తోందని ఆరోపించారు. ఇదిలా ఉండగా రష్యా అధ్యక్షుడు అమెరికా విధిస్తున్న సుంకాల గురించి తాజాగా ప్రస్తావించారు. భారత్, చైనా వంటి దేశాలపై సుంకాల పేరుతో చర్యలు తీసుకోవడం కాలం చెల్లిన వలసవాద మనస్తత్వాన్ని ప్రతిబింబిస్తోందని విమర్శించారు. ఆసియాలోని రెండు అతిపెద్ద శక్తులను అణగదొక్కడానికి, ట్రంప్ సర్కార్ ఆర్థిక ఒత్తిడిని ఒక సాధనంగా ఉపయోగిస్తోందని ఆరోపించారు. చైనాలో జరిగిన సైనిక కవాతులో పాల్గొన్న పుతిన్ అనంతరం మీడియాతో మాట్లాడారు.

# యుద్ధం ఆపడం ఈజీ కాదు

**ట్రంప్ ఆసక్తికర వ్యాఖ్యలు**



వాషింగ్టన్: 'అధికారంలోకి వస్తే ఒక్క రోజులోనే రష్యా-ఉక్రెయిన్ యుద్ధాన్ని ముగించేస్తా' - అధ్యక్ష ఎన్నికల సమయంలో డొనాల్డ్ ట్రంప్ పదే పదే చెప్పిన మాట ఇది. అయితే, ఆ హామీని తాను నెరవేర్చలేకపోతున్నానని ట్రంప్ తాజాగా అంగీకరించారు. ఆ యుద్ధం ఆపడం చాలా ఈజీ అనుకున్నానని, కానీ, తన హయాంలో చూసిన అత్యంత క్లిష్టమైన ఘర్షణ ఇదేనని వ్యాఖ్యానించారు. అమెరికా కాంగ్రెస్ సభ్యులకు ట్రంప్ వైట్హౌస్లో ప్రత్యేక విందు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇప్పటివరకు ప్రపంచవ్యాప్తంగా ఏడు సుదీర్ఘ యుద్ధాలను తాను ఆపానని మరోసారి చాటింపు వేసుకున్నారు. అయితే, రష్యా-ఉక్రెయిన్ యుద్ధాన్ని మాత్రం ఆపలేకపోయానని తెలిపారు.

**భారత్, రష్యాలకు దూరమయ్యాం: ట్రంప్**

"గత ఏడు నెలల కాలంలో నేను చేసినంతగా ఎవరూ చేయలేదు. ఏడు యుద్ధాలను ఆపా. 31 ఏళ్లుగా కొనసాగుతున్న ఓ ఘర్షణ ముగియడం అసాధ్యమని అంతా అనుకున్నారు. కానీ, నేను వెళ్లి రెండు గంటల్లో దాన్ని ముగించా. 35-37 ఏళ్లుగా జరుగుతున్న యుద్ధాలను కూడా ఆపా. రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ తో నాకు ఉన్న స్నేహబంధం కారణంగా మాస్కో-కీవ్ యుద్ధాన్ని ముగించడం చాలా సులువైన పని అని భావించా. కానీ, అది అంత ఈజీ కాదు. ఈ రెండు దేశాల మధ్య ఘర్షణను ఆపడం అత్యంత కష్టతరంగా మారింది" అని ట్రంప్ వెల్లడించారు. రష్యా-ఉక్రెయిన్ మధ్య శాంతి ఒప్పందం కోసం ట్రంప్ గత కొంతకాలంగా తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. ఇటీవల అలాస్కా వేదికగా రష్యా అధ్యక్షుడు పుతిన్తోనూ భేటీ అయ్యారు. ఆ చర్చలు ఫలప్రదమైనట్లు ట్రంప్ చెబుతున్నప్పటికీ.. కాల్పుల విరమణకు అధికారిక ఒప్పందం మాత్రం జరగట్లేదు.

# సుంకాల వివాదాల నడుమ తొలిసారిగా

**ట్రంప్ కామెంట్స్ పై స్పందించిన ప్రధాని మోడీ**



న్యూఢిల్లీ: భారత్పై సుంకాలు విధించిన కొన్ని రోజుల్లోనే అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ స్వరం మారినట్లు కనిపిస్తోంది. భారతదేశంపై సుంకాలు విధించిన తర్వాత, ఆయన ప్రధాని మోదీని తన మంచి స్నేహితుడు అని పిలుస్తున్నారు. మరోవైపు, ఆయనను ప్రశంసించే ఏ అవకాశాన్ని కూడా ఆయన వదులుకోవడం లేదు. ఇంతలో, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఇప్పుడు ట్రంప్ ప్రశంసలకు ప్రతిస్పందించారు. భారత్-అమెరికా సంబంధాలపై ట్రంప్ చేసిన సానుకూల ప్రకటనలను ప్రధాని మోదీ ప్రశంసించారు. ట్రంప్ భావాలను తాను ఎంతో గౌరవిస్తానని, ఆయనకు పూర్తిగా మద్దతు ఇస్తున్నానని ప్రధాని మోదీ అన్నారు. "అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భావాలను, మా సంబంధాలపై ఆయన సానుకూల అంచనాను హృదయపూర్వకంగా అభినందిస్తున్నామని, పూర్తిగా మద్దతు ఇస్తున్నామని ఆయన అన్నారు. భారతదేశం-అమెరికా చాలా సానుకూల, దార్శనికత, భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని సమగ్ర, ప్రపంచ వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని కలిగి ఉన్నాయి." అని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సోషల్ మీడియా ఎక్స్ వేదకగా పేర్కొన్నారు. శుక్రవారం (సెప్టెంబర్ 5) వైట్ హౌస్ లోని తన ఓవల్ కార్యాలయంలో అమెరికా అధ్యక్షులు డొనాల్డ్ ట్రంప్ మాట్లాడుతూ, "నేను ఎల్లప్పుడూ భారత ప్రధాని నరేంద్ర మోదీకి స్నేహితుడిగానే ఉంటాను. ఆయన అద్భుతమైన గొప్ప ప్రధానమంత్రి, కానీ ప్రస్తుతం ఆయన చేస్తున్న పని నాకు నచ్చడం లేదు, కానీ భారతదేశం-అమెరికా మధ్య ప్రత్యేక సంబంధం ఉంది, ఆందోళన చెందడానికి ఏమీ లేదు. కొన్నిసార్లు అలాంటి క్షణాలు వస్తాయి."

అని అన్నారు. అంతకుముందు, ట్రంప్ ఒక సోషల్ మీడియా పోస్ట్లో భారత్-రష్యాను అత్యంత చీకటి చైనా చేతిలోకి వెళ్లిపోయామని అన్నారు. వారి భవిష్యత్తు దీర్ఘంగా, సంపన్నంగా ఉండాలని కోరుకుంటున్నాను. రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్, చైనా నాయకుడు జి జిన్పింగ్లతో ప్రధాని మోదీ ఉన్న పాత ఫోటోను కూడా ట్రంప్ పోస్ట్ చేశారు. చైనాలో జరిగిన శిఖరాగ్ర సమావేశం నుండి ట్రంప్ వైఖరి మారడం ప్రారంభమైంది.

కొన్నిసార్లు భారతదేశాన్ని కోల్పోయినందుకు ఆయన ప్రశ్చాత్తాపడుతున్నట్లు సమాచారం. అదే సమయంలో, అతను సాధారణ సంభాషణలలో బెదిరింపులకు గురవుతున్నట్లు కనిపిస్తుంది. మొత్తంమీద, అమెరికా సుంకంపై భారతదేశం ఎటువంటి స్పందన తెలియజేయలేదు. దీంతో పాటు, రష్యా నుండి చమురు కొనుగోళ్లు కూడా కొనసాగుతున్నాయి. ట్రంప్ ఇప్పుడు భారతదేశాన్ని కోల్పోతామని భయపడటానికి ఇదే కారణం..!

## ఎర్రకోటలో రూ.కోటి విలువైన బంగారు కలశాలు చోరీ



న్యూఢిల్లీ : దిల్లీలోని ఎర్రకోటలో భారీ దొంగతనం జరగడం కలకలం రేపింది. ఇటీవల ఎర్రకోటలో జరిగిన ఓ మతపరమైన కార్యక్రమంలో రూ.కోటి విలువగల రెండు కలశాలు చోరీకి గురైనట్లు అధికారులు పేర్కొన్నారు. సెప్టెంబర్ 3న ఉదయం ఎర్రకోటలో ఓ ఆధ్యాత్మిక కార్యక్రమం జరిగింది. కార్యక్రమం అనంతరం పూజ కోసం తాను తీసుకువచ్చిన 760 గ్రాములు బంగారు కలశం, వజ్రాలు, మాణిక్యాలు, పచ్చలతో పొదిగిన 115 గ్రాముల మరో చిన్న బంగారు కలశం కనిపించలేదని వ్యాపారవేత్త సుధీర్ కుమార్ జైన్ ఎర్రకోట నిర్వాహకులకు ఫిర్యాదు చేశారు. పూజా కార్యక్రమానికి ప్రముఖులు హాజరవ్వడంతో తాము పక్కకు వెళ్లామని.. అంతలోనే ఈ దొంగతనం జరిగిందని పేర్కొన్నారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలంలోని సీసీ కెమెరాలను పరిశీలించగా.. ఎవరూ లేని సమయంలో ఓ వ్యక్తి పూజాసామగ్రి ఉన్న గదిలోకి వెళ్లి.. రెండు కలశాలను సంచిలో వేసుకుంటున్న దృశ్యాలు కనిపించాయి. అనంతరం అతడు అక్కడి నుంచి బయటకు జారుకున్న దృశ్యాలు రికార్డయ్యాయి. దీంతో కేసు నమోదు చేసి.. గాలింపు చర్యలు చేపడుతున్నట్లు పోలీసులు తెలిపారు. నిందితుడిపై ఇప్పటికే పలు ఆలయాల్లో దొంగతనానికి యత్నించినట్లు ఆరోపణలు ఉన్నాయన్నారు. కలశాలను దొంగలిస్తున్న దృశ్యాలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్గా మారాయి.

# వరద ప్రభావిత రాష్ట్రాలకు ప్రధాని మోడీ

● పంజాబ్ , హిమాచల్, జమ్ముకశ్మీర్తో పాటు ఢిల్లీలో పర్యటనకు అవకాశం ● ఇప్పటికే వరదలతో ప్రజలు నానా అవస్థలు
● వరదల వల్ల కలిగిన విధ్వంసం, నష్టాన్ని ప్రధాని సమీక్షిస్తారని వార్తలు



న్యూఢిల్లీ: ఉత్తర భారతంలో వరదల విలయం కొనసాగుతోంది. పంజాబ్ , హిమాచల్, జమ్ముకశ్మీర్తో పాటు ఢిల్లీలో కూడా వరదలతో ప్రజలు నానా అవస్థలు పడుతున్నారు. ఈ నేపథ్యంలోనే భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ త్వరలో వరదల బారిన పడిన రాష్ట్రాలను సందర్శించనున్నారు. వరదల వల్ల కలిగిన విధ్వంసం, నష్టాన్ని ఆయన సమీక్షిస్తారు. ప్రభుత్వ వర్గాల సమాచారం ప్రకారం, పరిస్థితిని అంచనా వేయడానికి, కొనసాగుతున్న సహాయ, రక్షణ కార్యకలాపాలను సమీక్షించడానికి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అనేక వర్ష ప్రభావిత రాష్ట్రాల్లో పర్యటించనున్నారు. దశాబ్ద కాలంలో ఎన్నడూ లేని విధంగా ఉత్తరాది రాష్ట్రాలు ఎదుర్కొన్న అత్యంత దారుణమైన వాతావరణ విపత్తులో 500 మందికి పైగా మరణించారు. గత కొన్ని రోజులుగా కొండచరియలు విరిగిపడటం, ఆకస్మిక వరదలు, కూలిపోతున్న భవనాలు డజన్ల కొద్దీ ప్రాణాలను బలిగొన్నాయి. రహదారులు మూసుకుపోయాయి. నదులు ప్రమాద స్థాయిలను మించి ప్రవహిస్తున్నాయి. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షం కారణంగా భూముల్లో పంటలు నాశనమయ్యాయి. ముఖ్యంగా జమ్మూ కాశ్మీర్, హిమాచల్ ప్రదేశ్, పంజాబ్, ఉత్తరాఖండ్ రాష్ట్రాలు ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా సంభవించిన ఆకస్మిక వరదలు నిండా ముంచాయి. ప్రధానమంత్రి మోదీ ఈ నాలుగు రాష్ట్రాలను సందర్శించి సహాయక చర్యలను సమీక్షిస్తారు. దేశంలోని అనేక రాష్ట్రాల్లో రుతుపవన వర్షాలు నిరంతరం కురుస్తున్నాయి. ఈ రాష్ట్రాల్లో ప్రధానంగా జమ్మూ కాశ్మీర్, హిమాచల్ ప్రదేశ్, పంజాబ్, హర్యానా ఉన్నాయి, ఈ భయంకరమైన వాతావరణం కారణంగా ఇప్పటివరకు 500 మందికి పైగా మరణించారు. అదే సమయంలో, కొండచరియలు విరిగిపడటం, ఆకస్మిక వరదలు మరియు ఇళ్ళు కూలిపోవడం వల్ల డజన్ల కొద్దీ ప్రజలు ప్రాణాలు కోల్పోయారు. ఈ భయంకరమైన విపత్తును ఎదుర్కోవడానికి కొన్ని రాష్ట్ర ప్రభుత్వాలు కేంద్ర సహాయ నిధులను డిమాండ్ చేస్తున్నాయని ప్రభుత్వ అధికారులు వార్తా సంస్థ కి తెలిపారు. ఇంతలో, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ స్వయంగా వరదలు, కుండపోత వర్షాల ప్రభావిత రాష్ట్రాలను సందర్శించి పరిస్థితిని సమీక్షిస్తారు. ఈ భయంకరమైన విపత్తు హిమాచల్ ప్రదేశ్లోని 12 జిల్లాల్లో విధ్వంసం సృష్టించింది. రాష్ట్రం పూర్తిగా వినాశకరమైన రుతుపవనాల భారాన్ని ఎదుర్కొంటోంది. రాష్ట్ర విపత్తు నిర్వహణ అథారిటీ డేటా ప్రకారం, జూన్ 20 నుండి రాష్ట్రంలో 355 మంది మరణించారు. ఇందులో 194 మంది కొండచరియలు విరిగిపడటం, ఆకస్మిక వరదలు, పిడుగులు, నీటిలో మునిగిపోవడం వల్ల మరణించగా, భారీ వర్షాల సమయంలో రోడ్డు ప్రమాదాల్లో 161 మంది మరణించారు. ప్రతికూల వాతావరణం కారణంగా శుక్రవారం (సెప్టెంబర్ 5) నాటికి 1,087 రోడ్లు మూసుకుపోయాయని రాష్ట్ర విపత్తు నిర్వహణ అథారిటీ తెలిపింది. అదనంగా, రాష్ట్రవ్యాప్తంగా 2,838 విద్యుత్ సరఫరా లైన్లు, 509 నీటి సరఫరా పథకాలకు అంతరాయం ఏర్పడింది. హిమాచల్ ప్రదేశ్లో మొత్తం ఆర్థిక నష్టం రూ.3,979.52 కోట్లకు పైగా ఉంటుందని అంచనా వేస్తున్నారు. ప్రభుత్వ, ప్రైవేట్ మౌలిక సదుపాయాలకు తీవ్ర నష్టం వాటిల్లినట్లు నివేదించింది. మణిమహేష్ యాత్రలో భారత వైమానిక దళం సహాయక చర్యలను ప్రారంభించింది. పంజాబ్ దశాబ్దాలలో ఎన్నడూ లేనంత దారుణమైన విపత్తును ఎదుర్కొంటోంది, 23 జిల్లాల్లోని 1,900 కి పైగా గ్రామాలు జలమయం అయ్యాయి. కనీసం 43 మంది మరణించారు. 1.71 లక్షల హెక్టార్ల భూమిలో పంటలు దెబ్బతిన్నాయి. రాష్ట్రంలో భారీ వరదలు సృష్టించిన విపత్తును ఎదుర్కోవడానికి పంజాబ్ ప్రభుత్వం ప్రధానమంత్రి నుండి ప్రత్యేక ఆర్థిక ప్యాకేజీని కోరింది. దాదాపు 1,48,590 హెక్టార్ల వ్యవసాయ భూమి మునిగిపోయింది. అన్ని నదులు ప్రమాద స్థాయిని మించి ప్రవహిస్తున్నాయి. నష్టాన్ని అంచనా వేయడానికి కేంద్ర ప్రభుత్వం రెండు అంచనా బృందాలను నియమించింది. కేంద్ర వ్యవసాయ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ పంజాబ్లోని వర్ష ప్రభావిత జిల్లాలను సందర్శించి, ప్రధాని మోదీకి వివరణాత్మక నివేదికను సమర్పించనున్నారు.


# ఖలిస్తానీలకు కెనడా ఫండ్స్




న్యూఢిల్లీ : ఖలిస్తానీలకు కెనడా ఫండ్స్.. అప్పట్లో ఇండియా చెబితే నమ్మలే.. సంచన రిపోర్ట్.. ఖలిస్తానీ ఉగ్రవాదులతో సంబంధాలు కలిగిన కొన్ని గ్రూప్స్ ఇప్పటికీ కెనడా నుంచి ఆర్థిక సహాయం పొందుతున్నాయని స్వయంగా కెనడా ప్రభుత్వం అధికారికంగా అంగీకరించటం సంచలనంగా మారింది. 2025లో విడుదల చేసిన నివేదికలో ఈ వివరాలను పంచుకుంది కెనడా. బబర్ ఖాల్సా ఇంటర్నేషనల్, ఇంటర్నేషనల్ సిక్ యువ ఫెడరేషన్ సంస్థలకు కెనడా నుంచే ఫండింగ్ జరుగుతోందని రిపోర్టులో కెనడా పేర్కొంది. ఖలిస్తానీ ఉగ్రవాద గ్రూపులు భారత్ లోని పంజాబ్ రాష్ట్రంలో స్వతంత్ర ఖలిస్తాన్ రాష్ట్రాన్ని స్థాపించేందుకు హింసాత్మక మార్గాలను తమ వ్యూహంగా ఎంచుకున్నట్లు నివేదిక వెల్లడించింది. ఇది "పొలిటికల్ మోటివేటెడ్ వైలెంట్ ఎక్స్ట్రీమిజం" అనే విభాగం కిందకు వస్తుంది. అయితే తమ లక్ష్యాలను చేరుకునేందుకు ఈ సంస్థలు హింసను ప్రోత్సహించే మార్గాలను ఫాలో అవుతున్నట్లు రిపోర్ట్ పేర్కొంది. ఖలిస్తానీ గ్రూపులు హమాస్, హెజ్బోల్లా వంటి అంతర్జాతీయ ఉగ్రవాద సంస్థలతో కలిసి కెనడాలో నిధులు సేకరించడంలో యాక్టివ్ గా ఉన్నట్లు వెల్లడైంది. ఈ సంస్థలు పంజాబీలు, చారిటీ సంస్థల ద్వారా నిధులు సమీకరిస్తున్నాయని కెనడా ప్రభుత్వం గుర్తించింది. హమాస్, హెజ్బోల్లా వంటి ఉగ్ర సంస్థలు నిధుల కోసం క్రిప్టోకరెన్సీ, పేరుపొందిన చారిటీ సంస్థలు, బ్యాంకింగ్ వ్యవస్థలో దోపిడీలు, మోసాలతో పాటు మాదక ద్రవ్యాలు వంటి మార్గాలను వినియోగిస్తున్నాయని నివేదిక వెల్లడించింది. కెనడా ఆర్థిక వ్యవస్థలోని కొన్ని నేరాలు కూడా ఇందులో భాగంగా ఉండే ప్రమాదం ఉందని రిపోర్ట్ వెల్లడించింది. గతంలో కెనడా తన భూభాగంలో ఖలిస్తానీ కార్యకలాపాలకు నిర్లక్ష్యం చేస్తుందని భారత ప్రభుత్వం తరచూ ఆందోళన వ్యక్తం చేస్తూ వచ్చినప్పటికీ దానిపై ఎక్కువగా కెనడా నేతలు ఫోకస్ పెట్టలేదని తెలుస్తోంది. కెనడియన్ సెక్యూరిటీ ఇంటెలిజెన్స్ సర్వీస్ కూడా ఈ ఉగ్రవాద కార్యకలాపాలను గుర్తించింది. 2025లో ఈ ఖలిస్తానీ గ్రూప్స్ కెనడా నుంచి హింసాత్మక చర్యలకు ప్రోత్సాహించటంతో పాటు నిధుల సేకరణ చేస్తాయని తెలిపింది. తాజా నివేదిక కెనడాలో ఖలిస్తాని ఉగ్రవాదం ఇంకా పూర్తిగా అంతం కాలేదని సుస్పష్టం చేస్తోంది. దీని వల్ల కెనడా భద్రతా వ్యవస్థపై, భారత్-కెనడా సంబంధాలపై తీవ్ర ప్రభావం ఉండే అవకాశం ఉంది.

## "డ్రాగన్-ఏనుగు"కు "ఎలుగుబంటి" తోడవుతుంది..

● భారత్, చైనా, రష్యా సంబంధం గురించి పుతిన్ వ్యాఖ్యలు
● అమెరికాను ఉద్దేశించి వ్యంగ్యాస్త్రాలు



మాస్కో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారత్పై ప్రపంచంలోనే అత్యధికంగా 50 శాతం సుంకాలను విధించారు. ఈ నేపథ్యంలో, భారత్, చైనాలు గత ఘర్షణలను మరించి స్నేహంగా మెల గాలని నిర్ణయించుకున్నాయి. దీనికి ఇటీవల చైనాలో జరిగిన ఎస్సీఓ సమ్మిట్ వేదికగా నిలిచింది. ఏడేళ్ల తర్వాత ప్రధాని నరేంద్రమోడీ చైనా పర్యటనకు వెళ్లడం ప్రాధాన్యత సంతరించుకుంది. మోడీ-జిన్పింగ్-పుతిన్ ఉల్లాసంగా మాట్లాడుకుంటున్న ఫోటో ప్రపంచ వ్యాప్తంగా వైరల్గా మారింది. అయితే, తాజాగా రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ అమెరికాకు పరోక్ష హెచ్చరికలు జారీ చేశారు. ఇండియా-చైనా సంబంధాలను ఉద్దేశిస్తూ "డ్రాగన్-ఏనుగు" డ్యాన్స్కు మీడియా రష్యా "ఎలుగుబంటి"ని జోడించిందని ఆయన అన్నారు. తరుచుగా చైనాను డ్రాగన్తో, భారత్ని ఏనుగులో పోలుస్తారు. ఇటీవల, చైనా అధ్యక్షుడు జిన్పింగ్ భారత్-చైనాలను ఉద్దేశిస్తూ..డ్రాగన్-ఎలిఫెండ్ డ్యాన్స్ ప్రపంచానికి మంచిదని అన్నారు. ఇక్కడ "ఎలుగుబంటి" రష్యాకు ప్రతీక. పుతిన్ ఈ వ్యాఖ్యల్ని 2025 ఈస్టర్న్ ఎకనామిక్ ఫోరంలో చేర్చారు. " ఎలుగుబంటి రష్యాకు ప్రతీక, కానీ ఇది తూర్పు సరిహద్దు ప్రాంతం కాబట్టి, ఇక్క ఉన్న అమూర్ పులి(సైబీరియన్ టైగర్) ను ఉపయోగిస్తే బాగుండేది" అని పుతిన్ చమత్కరించారు. ఇదిలా ఉంటే, పరోక్షంగా ట్రంప్కు, అమెరికాకు పుతిన్ వార్నింగ్ ఇచ్చారు. అమెరికా జాతీయ చిహ్నమైన రెండు తలల గద్ద గురించి ప్రస్తావిస్తూ.. తూర్పు, పశ్చిమం వైపు చూస్తుంది, కానీ "దక్షిణం" కూడా ఉంటుందని మీకు తెలుసు అని వ్యంగ్యాస్త్రాలు సంధించారు. భారత్, చైనా వంటి దేశాలతో పాటు వర్ధమాన దేశాలను "గ్లోబల్ సౌత్"గా వ్యవహరిస్తారు. ఈ ఉద్దేశంతోనే పుతిన్ ఈ వ్యాఖ్యలు చేశారు.

## దేశవ్యాప్తం "సర్"కు కేంద్ర ఎన్నికల సంఘం కసరత్తు

● 10న అన్ని రాష్ట్రాలు, యూటీల అధికారులతో సమావేశం
● అక్రమ ఓట్ల తొలగింపే లక్ష్యం

పట్నా ఇటీవల బీహార్ రాష్ట్రంలో కేంద్రం ఎన్నికల సంఘం చేపట్టిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ అమలు చేయడం సంచలనంగా మారింది. అక్రమ ఓటర్ల గుర్తించి, ఎన్నికల జాబితా నుంచి వారి పేర్లను తొలగిస్తోంది. అయితే, ఈ ప్రక్రియను ప్రతిపక్షాలైన కాంగ్రెస్, ఆర్జేడీ వంటి పార్టీలు తీవ్రంగా వ్యతిరేకిస్తూ, ఎన్నికల కమిషన్పై విమర్శలు చేస్తున్నాయి. బీజేపీ-ఈసీ కలిసి ఓట్ల చోరీకి పాల్పడుతోందని కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ ఆరోపించారు. ఇదిలా ఉంటే, బీహార్ తరహాలోనే దేశవ్యాప్తంగా ఓటర్ జాబితాలపై ఎస్ఐఆర్ అమలు చేయడానికి కేంద్ర ఎన్నికల సంఘం సిద్ధమవుతోందని తెలుస్తోంది. ఈ మేరకు అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల ప్రధాన ఎన్నికల అధికారులతో సెప్టెంబర్ 10న ఢిల్లీలో కేంద్ర ఎన్నికల సంస్థ సమావేశమవుతోంది.

# ధర్మస్థలపై తప్పుడు ప్రచారం

● దేశవ్యాప్తంగా సంచలనంగా "ధర్మస్థల"కేసు ● ధర్మస్థల పవిత్రతను దెబ్బతీయడానికి కుట్ర
● పలువురు యూట్యూబర్లకు వ్యతిరేక కథనాల కోసం నిధులు ● కన్నడ యూట్యూబర్ సంచలన వాదన..



బెంగళూరు : ఇటీవల కర్ణాటక రాష్ట్రంలోని దక్షిణ కన్నడ జిల్లాలోని ధర్మస్థల వార్తల్లో ప్రధానాంశంగా మారింది. ప్రధాన మీడియాతో పాటు సోషల్ మీడియా వ్యాప్తంగా ఇదే హెూరు. హిందువులకు ఎంతో పవిత్రమైన స్థలంలో వందలాది మృతదేహాలను బలవంతంగా ఖననం చేశానని అక్కడ పనిచేసిన పారిశుద్ధ్య కార్మికుడు ఆరోపించడం సంచలనంగా మారింది. ఇది దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. చాలా మంది యూట్యూబర్లు, సోషల్ మీడియా ఇన్ఫ్లూయెన్సర్లు "ధర్మస్థలం"పై అనేక వీడియోలు చేశారు. వందలాది శవాలు దొరుకుతున్నాయని హెూరెత్తించారు. చివరకు ఎవరైతే ఈ ఆరోపణలు చేశాడో, అవన్నీ తప్పుడు ఆరోపణలే అని తేలింది. అయితే, ఇప్పుడు ఓ యూట్యూబర్ చేసిన వాదన సంచలనంగా మారింది. ధర్మస్థలను అవమానపరిచేలా, ధర్మస్థలకు వ్యతిరేకంగా కంటెంట్ చేయడానికి అనేక మంది ఇన్ఫ్లూయెన్సర్లకు డబ్బు చెల్లించారని ఆ యూట్యూబర్ పేర్కొన్నారు. యూట్యూబ్లో "గోల్డెన్ కన్నడిగ" వ్లాగ్ ఛానెల్ నిర్వహిస్తున్న సుమంత్ గౌడ ఈ సంచలన ఆరోపణలు చేశారు. హిందువులకు ఎంతో పవిత్రమైన పట్టణమైన "ధర్మస్థల"కు వ్యతిరేకంగా ప్రచారాన్ని నిర్వహించాలని తనకు కూడా డబ్బులు ఆఫర్ చేసినట్లు పేర్కొన్నారు. ధర్మస్థలపై కంటెంట్ చేయడానికి డబ్బు తీసుకున్న అనేక మంది యూట్యూబర్లతో తాను మాట్లాడానని సుమంత్ వెల్లడించారు. దీని వెనక ఎవరున్నారు.. ఎవరు నిధులు ఇచ్చారు అనే విషయాలను మనం కనుక్కోవాలి. వారు నాకు డబ్బులు ఆఫర్ చేశారు." అని అన్నారు. తన తోటి యూట్యూబర్ కూడా అలాంటి కంటెంట్ చేసినందుకు డబ్బులు వస్తున్నాయిని చెప్పాడని, డజన్ల కొద్దీ కంటెంట్ క్రియేటర్లుఈ విషయాన్ని వైరల్ చేశారని అన్నారు. ఈ కేసులో, గతంతో ధర్మస్థల పర్యటనకు వచ్చి తన కూతురు తప్పిపోయిందని చెప్పిన ఒక మహిళ, తనను ఓ యూట్యూబర్ తప్పుడు ఆరోపణలు చేయాల్సిందిగా బలవంతపెట్టాడని ఆరోపించింది. లైంగిక వేధింపులకు గురైన అనేక మంది యువతుల మృతదేహాలతో సహా అనేక మంది మృతదేహాలను ఖననం చేసినట్లు చెప్పిన సీఎన్ చిన్నయ్య కూడా అబద్ధాలు చెప్పినట్లు సిట్ కనుగొంది. అతడిని అరెస్ట్ చేశారు. ఈ కేసు కర్ణాటకలో రాజకీయంగా ఉద్రిక్తతలకు కారణమైంది. బీజేపీ దీనిని "హిందుత్వ వ్యతిరేక కుట్ర"గా అభివర్ణించింది.

## పాకిస్థాన్‌లో ఘనంగా వినాయక నిమజ్జనం

● ప్రపంచ వ్యాప్తంగా నిర్వహిస్తున్న వినాయక ఉత్సవాలు
● దాయాది దేశంలో నిర్వహించిన వినాయక చవితి ఉత్సవాలు



గణపతి ఉత్సవాలను దేశ వ్యాప్తంగానే కాదు ప్రపంచ దేశాల్లో ఉన్న హిందువులు ఘనంగా జరుపుకున్నారు. వినాయక విగ్రహానికి పూజలను చేసి నిమజ్జనం చేశారు. మన దాయాది దేశం పాకిస్తాన్ లో గణపతి ఉత్సవాలకు సంబంధించిన వీడియోలు వైరల్ అవుతున్నాయి. తాజాగా పాకిస్థాన్ లో ఘనంగా గణేష్ నిమజ్జనం నిర్వహించారు. పాకిస్థాన్ లోని హిందువులు ఘనంగా గణేష్ ఉత్సవాలను నిర్వహించారు. కరాచీలో గణపతి నవరాత్రి ఉత్సవాలను అక్కడి హిందువులు ఘనంగా జరుపుకున్నారు. ఉత్సవాల్లో భాగంగా నిర్వహించే గణపతి విగ్రహాన్ని గంగమ్మ ఒడికి చేర్చే సమయంలో కరాచీ వీధుల్లో ఒక ఆటో మీద పెట్టి వైభవంగా ఊరేగిస్తూ తీసుకుని వెళ్తున్నారు.

ఇలా గణపయ్య తన తల్లి ఒడిలో చేరేందుకు వెళ్తున్న సమయంలో వీధిలో ఉన్నవారిని ఆశీర్వదిస్తున్నట్లు కనిపిస్తుంటే నిమజ్జనం కోసం ఆటోలో తీసుకెళ్తున్న సన్నివేశాన్ని పాకిస్థానీ ముస్లింలు నోరు ఎల్లబెట్టి మరీ చూస్తున్నారు. భక్తులు 'గణపతి బప్పా మోరియా' అని జపిస్తూ నృత్యం చేస్తూ కనిపించారు. ప్రస్తుతం ఈ వీడియో సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతోంది.

# కేంద్ర కేబినెట్‌లోకి జనసేన ఎంపీ?




న్యూఢిల్లీ: దక్షిణాది రాష్ట్రాలకు భారతీయ జనతా పార్టీ అత్యంత ప్రాధాన్యత ఇస్తుంది. గతంలో దక్షిణాది రాష్ట్రాల విషయంలో చిన్న చూపు చూసిన కేంద్ర ప్రభుత్వం ఇప్పుడు నిధుల విషయంలో కూడా కాస్త పెద్ద చేయి అందిస్తోంది. ఇదే సమయంలో రాజకీయ పార్టీలకు కూడా బిజెపి నుంచి పూర్తిస్థాయిలో సహాయ సహకారాలు అందుతున్నాయి. ఆంధ్రప్రదేశ్ లో అధికారంలో ఉన్న జనసేన, తెలుగుదేశం పార్టీలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, ఇతర కేంద్ర మంత్రులు అత్యంత సన్నిహితంగా మెలుగుతున్నారు. గత ఏడాది పార్లమెంట్ ఎన్నికల తర్వాత తెలుగుదేశం పార్టీని కేంద్ర క్యాబినెట్లోకి తీసుకున్నారు. అదే సమయంలో జనసేన పార్టీ నుంచి కూడా క్యాబినెట్ లో ఒకరికి చోటు దక్కే అవకాశం ఉందని భావించారు. కానీ కొన్ని కారణాలతో పదవి కేటాయించలేకపోయారు. అయితే డిసెంబర్ లో జరగబోయే కేంద్ర క్యాబినెట్ మార్పుల్లో భాగంగా జనసేన పార్టీకి అవకాశం కల్పించాలని భావిస్తున్నట్లు సమాచారం. దీనికి సంబంధించి ఇప్పటికే జనసేన క్లారిటీ కూడా ఇచ్చినట్లు సమాచారం. దాదాపుగా బందరు ఎంపీ బాలసౌరి కేంద్ర మంత్రి అయ్యే అవకాశాలు కనబడుతున్నాయి. ఆయనక కేంద్ర పెద్దలతో మంచి సంబంధాలు ఉండటమే కాకుండా.. కష్టపడే తత్వం ఉన్న నాయకుడిగా కూడా గుర్తింపు ఉంది. 2019లో బందరు నుంచి తొలిసారి గెలిచిన బాలసౌరి ఆ తర్వాత నియోజకవర్గానికి పెద్దపీట వేశారు. ఎంపీ నిధులను భారీగా ఖర్చుపెట్టారు. సొంత డబ్బు కూడా ఖర్చు చేస్తారు అనే పేరు ఉంది. దానికి తోడు తెలుగుదేశం పార్టీతో కూడా ఆయన సన్నిహితంగానే ఉంటారు. దీనితో ఇవన్నీ లెక్కేసుకుని బిజెపి ఆయనను క్యాబినెట్లోకి తీసుకుంటున్నట్లు సమాచారం. ఈ నిర్ణయానికి తెలుగుదేశం పార్టీ కూడా మద్దతు పలికినట్లు సమాచారం.



"ఎప్పుడూ నేర్చుకుంటూ ఉండండి - విజయం అందులోనే దాగి ఉంటుంది."- సత్య నాదెళ్ల



పరాజయం నా మనస్సు కోల్పోయింది కానీ, నా మనోధైర్యం కాదు." - పి.వి. సింధు



"మీరు ఎంతకాలం జీవించారో కాదు, మీరు ఎలా జీవించారనేదే ముఖ్యం."- అబ్రహాం లింకన్

# సీడాప్ ద్వారా 5ఏళ్లలో 50వేలమందికి విదేశీ ఉద్యోగాలు లక్ష్యం

● 5ఏళ్లలో 20లక్షల ఉద్యోగాల కల్పనకు ప్రణాళికాబద్ధంగా కృషి ● అంతర్జాతీయ స్థాయి అవకాశాలకు సీడాప్ ద్వారా శిక్షణ ఇస్తున్నాం ● ఇకపై చదువుతోపాటే విదేశీ భాషల్లో శిక్షణ ఇచ్చేలా చర్యలు ● జర్మనీలో ఉద్యోగాలు పొందిన యువతకు మంత్రి లోకేష్ అభినందన



అమరావతి: రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక సీడాప్, ఓంక్యాప్ బలోపేతంపై దృష్టిసారించామని, సీడాప్ ద్వారా రాబోయే అయిదేళ్లలో ఇతర దేశాల్లో 50వేలమందికి ఉద్యోగావకాశాలు కల్పించాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. సొసైటీ ఫర్ ఎంప్లాయ్ మెంట్ జనరేషన్ ఎంటర్ ప్రైజ్ డెవలప్ మెంట్ ఇన్ ఆంధ్రప్రదేశ్ (ఎస్ఈఈడిఏపి), ఇండో యూరో సింక్రనైజేషన్ జర్మన్ హెల్త్ కేర్ సంయుక్త భాగస్వామ్యంతో అంతర్జాతీయ ప్లేస్ మెంట్ పథకం (నర్సింగ్ ప్రొఫెషనల్స్) (ఓవర్సీస్ ప్లేస్మెంట్ పథకం)కింద 14మంది నర్సింగ్, హెల్త్ కేర్ ప్రొఫెషనల్స్ కి జర్మనీలోని ప్రముఖ ఆసుపత్రుల్లో ఉద్యోగాలు కల్పిస్తూ కాల్ లెటర్స్ అందాయి. ఈ సందర్భంగా ఉండవల్లి నివాసంలో జరిగిన కార్యక్రమంలో జర్మనీలో ఉద్యోగాలు పొందిన అభ్యర్థులను రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ అభినందించారు. మంత్రి లోకేష్ మాట్లాడుతూ... తొలిబ్యాచ్ లో సీడాప్ ద్వారా మొత్తం 171 మందికి శిక్షణ ఇవ్వగా, ఇప్పటికే వివిధ విభాగాల్లో 40మంది ఎంపికయ్యారని, 14 మంది త్వరలోనే జర్మనీ వెళ్తున్నారని అన్నారు. మిగిలిన అభ్యర్థులు కూడా వివిధ దశల్లో శిక్షణ పూర్తి చేస్తున్నారు, వారికి త్వరలోనే ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని తెలిపారు. కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలోని దీన్ దయాళ్ ఉపాధ్యాయ గ్రామీణ కౌశల్ యోజన (డి డి యు జికెవై) - విదేశ్ అనుసంధానంతో గ్రామీణ యువతకు అంతర్జాతీయ ప్లేస్ మెంట్స్ లక్ష్యంగా సీడాప్ ద్వారా శిక్షణ ఇస్తున్నట్లు చెప్పారు. లిఅంతర్జాతీయ అవకాశాలే చంద్రబాబు లక్ష్యంలి అంతర్జాతీయస్థాయి ఉద్యోగావకాశాలను ఆంధ్రప్రదేశ్ యువత అందిపుచ్చుకోవాలన్నదే ముఖ్యమంత్రి చంద్రబాబుగారి లక్ష్యం. చంద్రబాబు గారు ముందుచూపుతో ఐటిని ప్రోత్సహించడంవల్ల ఈరోజు విదేశాల్లో పనిచేసే భారత ఐటి ప్రొఫెషనల్స్ లో 30శాతం తెలుగువారే ఉన్నారు. ఇప్పుడు ఎఐ ఎంఎల్, క్వాంటమ్ టెక్నాలజీలపై దృష్టిసారించారు. ప్రస్తుతం జర్మనీ వెళ్తున్న ప్రతిఒక్కరూ మరో 10మందికి స్ఫూర్తిగా నిలవాలి. విదేశీ ఉద్యోగాల వల్ల మీ కుటుంబాల ఆర్థిక స్థితిగతులు మారిపోతాయి. అంతర్జాతీయ స్థాయి అవకాశాలను మన విద్యార్థులు అందిపుచ్చుకునే విధంగా సీడాప్-ఓంక్యాప్ ద్వారా విదేశీ భాషల్లో శిక్షణ ఇస్తున్నాం. హార్డ్ వర్క్ కు ప్రత్యామ్నాయం లేదు, పట్టుదల, కమిట్ మెంట్ తో యువత ముందుకు సాగాలి. బాబు సూపర్ - 6 లో ప్రధాన హామీ అయిదేళ్లలో 20లక్షల ఉద్యోగాల కల్పన. ఈ లక్ష్యాన్ని అధిగమించేందుకు ప్రణాళికా బద్ధంగా ముందుకు సాగుతున్నాం. ఈనెలలోనే నైపుణ్యం పోర్టల్ ను ప్రారంభించబోతున్నాం. ఇకపై చదువు పూర్తయిన తర్వాత కాకుండా చదువుకునేటప్పుడే జర్మనీ, జపాన్ వంటి విదేశీ భాషల్లో శిక్షణ ఇస్తాం. మన బిడ్డలకు ఇమిగ్రేషన్ ద్వారా మెరుగైన విదేశీ ఉద్యోగాలు కల్పించాలన్న ప్రధాని మోడీ, ముఖ్యమంత్రి చంద్రబాబు లక్ష్యం. జర్మనీ, జపాన్ లో హెల్త్ కేర్, నర్సింగ్ ప్రొఫెషనల్స్ కు మంచి డిమాండ్ ఉందని అన్నారు. లిమహిళా సాధికారిత ద్వారా సమాజాభివృద్ధిలి ఆర్థిక స్వాతంత్ర్యం ద్వారానే సమాజంలో మార్పు సాధ్యం. విదేశీ ఉద్యోగాల ద్వారా మీ కలలను సాకారం చేసుకొని కుటుంబాలకు గర్వకారణంగా నిలవండి. సమాజాభివృద్ధిలో మహిళా సాధికారిత కీలక పాత్ర పోషిస్తుంది. అందుకోసమే స్త్రీశక్తి వంటి పథకాలు, దీపం-2 వంటి పథకాల ద్వారా వారికి చేదోడుగా నిలుస్తున్నాం. మహిళలను గౌరవించేలా కెజి టు పిజి కరిక్యులమ్ లో మార్పులు తెస్తున్నాం. మహిళలను కించపర్చే సినిమాలను సైతం రిలీజ్ కాకుండా అడ్డుకోవాలన్నదే తమ అభిమతం. సీడాప్ ద్వారా ఇస్తున్న శిక్షణా కార్యక్రమాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలి. ప్రస్తుతం నర్సింగ్ విద్యను అభ్యసిస్తూ విదేశాలకు వెళ్లాలనుకునే యువతకు మీరు టార్చ్ బేరర్లుగా నిలవాలి. విదేశీ భాషలకు సంబంధించిన పరీక్ష కేంద్రాలను రాష్ట్రంలో ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటామని మంత్రి లోకేష్ తెలిపారు. జర్మనీలో ఉద్యోగాలు సాధించిన నర్సింగ్ విద్యార్థులను లోకేష్ సన్మానించి, వారి వృత్తికి ఉపయోగపడేలా ట్యాబ్స్ అందజేశారు. లిరూ.2.8లక్షల ఉద్యోగం... కలగా ఉండేది లివిన్స్ నర్సింగ్ కోర్సు చదివిన తాము స్థానిక ఆసుపత్రుల్లో నెలకు 15వేల నుంచి రూ.20వేల జీతానికి పనిచేసే వాళ్లం. సీడాప్ ద్వారా శిక్షణ తర్వాత నెలకు రూ.2.8లక్షల శాలరీతో జర్మనీలో ఉద్యోగం లభించడం తమకు కలగా ఉందని జర్మనీలో ఉద్యోగాలు సాధించిన విద్యార్థులు భావోద్వేగానికి గురయ్యారు. సీడాప్ ద్వారా శిక్షణ పొంది జర్మనీలో ఉద్యోగాలు సాధించిన 14మంది యువతీయువకులతో మంత్రి లోకేష్ సమావేశమయ్యారు. వీరిలో 9మంది నిరుపేద ఎస్సీలు కాగా, ముగ్గురు బి.సిలు ఉన్నారు. విదేశీ ఉద్యోగాలు పొందిన వారు మంత్రి లోకేష్ ఎదుట తమ మనోభావాలను తెలియజేస్తూ... తాము ప్రైవేటు కన్సల్టెన్సీల వద్ద ఇదే ఉద్యోగాల శిక్షణ కోసం సంప్రదిస్తే 8లక్షల వరకు అడిగారు. అంత డబ్బు భరించే స్థోమత మా కుటుంబాలకు లేదు. సీడాప్ ద్వారా ఒక్కరూపాయి తీసుకోకుండా 8నెలలపాటు ఎ1 నుంచి బి2 వరకు జర్మన్ భాషల్లో శిక్షణ ఇచ్చి, ఉద్యోగం వచ్చేలా చేశారు. వివిధ కారణాల వల్ల తొలిప్రయత్నంలో ఫెయిలైన వారికి సైతం మళ్లీ శిక్షణ ఇచ్చి పాసయ్యేలా చేశారు. జర్మనీ వెళ్లక మా జీవితాలు మారిపోతున్నాయి. తమ కలను సాకారం చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, మంత్రి నారా లోకేష్ చేసిన సహాయాన్ని జీవితంలో మరువబోమని వారు పేర్కొన్నారు. దీనికి మంత్రి లోకేష్ స్పందిస్తూ... కూటమి ప్రభుత్వం ద్వారా శిక్షణ పొంది విదేశాల్లో ఉద్యోగాలు పొందిన ఒక్కొక్కరు పదిమంది జర్మనీలో ఉద్యోగాలు సాధించేలా గైడెన్స్ ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీడాప్ చైర్మన్ గునిపాటి దీపక్ రెడ్డి, ఏపి స్కిల్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ ఎండి గణేష్ కుమార్, స్కిల్ ఇంటర్నేషనల్ యాక్టివిటీస్ సలహాదారు సీతాశర్మ, సీడాప్ సిఇఓ పి.నారాయణస్వామి, సీడాప్ ఎగ్జిక్యూటివ్ డైరక్టర్ కె.శ్యామ్ ప్రసాద్, సీడాప్ స్టేట్ మిషన్ మేనేజర్ ఎల్.ప్రసాద్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## చంద్ర గ్రహణం కారణంగా పౌర్ణమి గరుడసేవ రద్దు



తిరుమల : సెప్టెంబర్ 7న చంద్ర గ్రహణం కారణంగా తిరుమలలో ప్రతి నెల నిర్వహించే పౌర్ణమి గరుడ సేవను టీటీడీ రద్దు చేసింది.అదేవిధంగా ఊంజల్ సేవ, ఆర్జిత బ్రహ్మోత్సవం, సహస్ర దీపాలంకార సేవలను కూడా రద్దు చేయడం జరిగింది.

## వైద్య విద్యార్థులకు అన్యాయం చేసిన జగన్

● 5 మెడికల్ కాలేజీలను సగం నిర్మించి వదిలేసిన గత సర్కార్
● అట్టహాసంగా 17 మెడికల్ కాలేజీలు తెచ్చామంటూ గొప్పలు
● ఏ ఒక్కదానిని పూర్తి చేయని ఘనత వైసీపీ సర్కారుదే
● ఏపీ స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో శనివారం ఏపీ స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్ మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జగన్మోహన్ రెడ్డి తన ఐదేళ్ల పాలనలో 17 మెడికల్ కాలేజీలు స్థాపించినట్టు ప్రచారం చేసినప్పటికీ, కేవలం 5 కాలేజీల (విజయనగరం, మచిలీపట్నం, ఏలూరు, రాజమండ్రి, నంద్యాల) నిర్మాణం మాత్రమే ప్రారంభించి, అవి కూడా అసంపూర్తిగా వదిలేశారని విమర్శించారు. గతంలో 14 సంవత్సరాల తన పరిపాలనలో 22 మెడికల్ కళాశాలలు రాష్ట్రంలో ఏర్పాటు చేసిన చరిత్ర చంద్రబాబు నాయుడు గారిదేనని చెప్పారు. కూటమి ప్రభుత్వం పబ్లిక్-ప్రైవేట్ భాగస్వామ్య మోడల్లో 10 కొత్త మెడికల్ కాలేజీలను స్థాపించేందుకు పనిచేస్తున్నదని తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో 8,480 కోట్లు అంచనాతో 17 మెడికల్ కాలేజీ నిర్మాణానికి ఖర్చు చేసింది కేవలం 1,451 కోట్లు మాత్రమే. అందులోను 975 కోట్లు కేంద్ర ప్రభుత్వ నిధులని వెల్లడించారు. కేంద్రం రూ.975 కోట్లు ఇచ్చినప్పటికీ, జగన్ రెడ్డి సొంత నియోజకవర్గం పులివెందులలో సైతం మెడికల్ కాలేజీ నిర్మాణానికి సంబంధించిన రూ.168 కోట్ల రూపాయల పనులు ఇంకా పెండింగ్ లోనే ఉన్నాయన్నారు. జాతీయ వైద్య మండలి పాడేరు, మార్కాపురం, మదనపల్లి, ఆదోని, పులివెందుల కాలేజీలపై అసంతృప్తి వ్యక్తం చేసిందని, కనీస సౌకర్యాలు, బోధనా సిబ్బంది కొరత వల్ల అడ్మిషన్లను నిరాకరించిందని తెలిపారు. కూటమి ప్రభుత్వం ఈ అసంపూర్తి పనులను వేగంగా పూర్తి చేస్తూ, పీపీపీ మోడల్లో 10 కొత్త కాలేజీలను స్థాపించనుందని, ఇవి చారిటబుల్ ట్రస్ట్ లేదా సెక్షన్ 8 కంపెనీల ద్వారా లాభాపేక్ష లేకుండా సేవాభావంతో నిర్వహించబడతాయని స్పష్టం చేశారు. చంద్రబాబు నాయుడు నాయకత్వంలో గతంలో ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ, ఎయిమ్స్, బర్డ్ ఆస్పత్రి, టాటా క్యాన్సర్ ఇన్స్టిట్యూట్ స్థాపించబడ్డాయని, కూటమి ప్రభుత్వం ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మద్దతుతో ప్రపంచ స్థాయి సౌకర్యాలతో కాలేజీలు, ఆస్పత్రులు ఏర్పాటు చేస్తోందని తెలిపారు. విద్యార్థులకు ఉన్నత విద్య, పరిశోధన అవకాశాలు, పేదలకు ఉచిత వైద్య సేవలు అందించడమే తమ లక్ష్యమని, కూటమి ప్రభుత్వం పారదర్శకంగా, నిజాయితీతో పనిచేస్తోందని ఆయన పేర్కొన్నారు.

# జీఎస్టీ కొత్త స్లాబులతో రాష్ట్రానికి మరింత ఆదాయం

● కేంద్రం తీసుకొచ్చిన జీఎస్టీ సంస్కరణలను కూటమి ప్రభుత్వం స్వాగతిస్తోంది ● కొత్త స్లాబులతో వ్యవసాయ, వ్యాపార, రియల్ ఎస్టేట్ రంగాలకు భారీ ఊరట ● పాల్ట్రీ, పాడి పరిశ్రమల అభివృద్ధికి మరింత ఉపయోగకరం ● కొనుగోలు శక్తి పెరిగేలా నూతన జీఎస్టీ స్లాబులు తీసుకొచ్చిన కేంద్రం ● ఏపీ బయోడైవర్సిటీ బోర్డు చైర్మన్ నీలాయపాలెం విజయ్ కుమార్



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : పన్ను విధానంలో గత 50 ఏళ్ల చరిత్రలో పన్నులు తగ్గిస్తున్నామని ప్రకటించిన ప్రభుత్వం ఎన్డీయే ప్రభుత్వమేనని ఏపీ బయోడైవర్సిటీ బోర్డు చైర్మన్ నీలాయపాలెం విజయ్ కుమార్ అన్నారు. శనివారం మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో ఆయన మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... 5 %, 10% చొప్పున పన్నులు తగ్గించడం స్వాగతించదగ్గ విషయం. జీఎస్టీలోని నాలుగు స్లాబులను రెండింటికి కుదించారు. ఈ విధానంతో పన్నులు తగ్గుతాయి. తద్వారా ఆంధ్రప్రదేశ్ కు అదనపు ఆదాయం వస్తుంది. కూటమి ప్రభుత్వం కొత్త జీఎస్టీ స్లాబులను స్వాగతిస్తుంది. [illegible]

జీవన ప్రమాణాలు పెరిగేందుకు కేంద్ర ప్రభుత్వం ఈ ఆర్థిక సంస్కరణలు తీసుకురావడం చాలా ఉపయోగకరం. పీవీ నరసింహారావు ఆర్థిక సంస్కరణలు తీసుకురావడంతో ఈ రోజు ఆర్థికంగా పురోగమనం సాధించామని పేర్కొన్నారు. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ ద్వారా చంద్రబాబు దూరదృష్టితో ఆలోచించి సంస్కరణలు తీసుకొచ్చారు. సంస్కరణలు అడ్డుకు చంద్రబాబు. ఈ రోజు సంపద మరింత పెరిగేందుకు ప్రజలు ఇంకా సంపూర్ణ ఆనందంతో జీవనం సాగించేలా ఈ కొత్త జీఎస్టీ సంస్కరణలు దోహదపడతాయని ఆయన వివరించారు.

### అభివృద్ధి పరుగులు పెట్టాలి...

# మహానగరం ఖ్యాతి మరింత పెరగాలి...

● విశాఖపట్టణం డీఆర్సీ సమావేశంలో మంత్రి డోలా శ్రీబాల వీరాంజనేయ స్వామి ● పలు అంశాలపై కలెక్టరేట్లో సుదీర్ఘంగా సాగిన సమీక్ష, భాగస్వామ్యమైన ప్రజా ప్రతినిధులు ● పారిశుద్ధ్యానికి పెద్దపీట వేయాలని, తాగునీటి నిల్వ సామర్థ్యాలను పెంచాలని సూచనలు ● క్లీన్ సిటీ, స్మార్ట్ సిటీ అయిన విశాఖ ప్రగతిపై అధికారులు దృష్టి సారించాలని మంత్రి నిర్దేశం



సూర్య ఉత్తరాంధ్ర ప్రత్యేక ప్రతినిధి : క్లీన్ సిటీ, స్మార్ట్ సిటీ అయిన విశాఖ మహానగరం అభివృద్ధిపై అధికార యంత్రాంగం ప్రధాన దృష్టి సారించాలని, ఖ్యాతి మరింత పెరిగేలా పటిష్ట చర్యలు చేపట్టాలని జిల్లా ఇన్చార్జ్ మంత్రి డోలా శ్రీబాల వీరాంజనేయ స్వామి పేర్కొన్నారు. [illegible]

#### పలు అంశాలపై సుదీర్ఘ సమీక్ష...

[illegible]

#### కనకత్వ చేయాలి... నాణ్యమైన పరిష్కారం చూపాలి

[illegible]

#### ప్రజాప్రతినిధులు లేవనెత్తిన అంశాలు...

[illegible]

## సూపర్ సిక్స్ - సూపర్ హిట్ సభలో రాప్తాడు సత్తా చూపాలి

● మహిళా లోకం పెద్ద ఎత్తున తరలిరావాలి ● పార్టీ శ్రేణులకు దిశా నిర్దేశం చేసిన నేతలు ● కూటమి పాలనలో ప్రజలు సంతోషంగా ఉన్నారు ● దుర్మార్గపు పాలనలో ప్రజలకు తీవ్ర ఇబ్బందులు ● ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తున్నాం ● ప్రణాళికాబద్ధంగా రాష్ట్ర సమగ్రాభివృద్ధి : పర్చూరు ఎమ్మెల్యే సాంబశివ రావు, రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత పిలుపు



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : అనంతపురంలో జరగబోయే సూపర్ సిక్స్-సూపర్ హిట్ విజయోత్సవ సభకు పెద్ద ఎత్తున తరలివచ్చి రాప్తాడు నియోజకవర్గం సత్తా చూపాలని పిలుపునిచ్చారు. [illegible]



ఆంధ్రప్రదేశ్ రాజకీయాలు ఊహించని మలుపులు తిరిగాయి. ఓడలు బండ్లు అయ్యాయి. బండ్లు ఓడలయ్యాయి. వైఎస్ఆర్‌సీపీ ప్రధాన ప్రతిపక్ష హెూదాకు దూరమయింది. పూలమ్మిన చోట రాళ్లమ్మడం ఎలా అని జగన్ అనుకుంటున్నారేమో కానీ అసెంబ్లీ వైపు రావాలని ఆయన అనుకోవడం లేదు. ప్రమాణ స్వీకారం తప్పనిసరి కాబట్టి ఆ తంతు పూర్తి చేసి పది నిమిషాలు కూడా అసెంబ్లీలో ఉండకుండా వెళ్లిపోయారు. స్పీకర్ ఎన్నికలకు తాను డుమ్మా కొట్టారు. తన పార్టీ సభ్యులను కూడా వెళ్లనీయలేదు. భవిష్యత్ లో కూడా అసెంబ్లీకి హాజరయ్యే అవకాశాలు లేవని ఎక్కువ మంది నమ్ముతున్నారు. గతంలో అలా అసెంబ్లీని బహిష్కరించిన ట్రాక్ రికార్డు జగన్‌కు ఉండటమే దీనికి కారణం. ప్రతిపక్ష నేత హెూదా కూడా లేకుండా అసెంబ్లీకి వచ్చేందుకు జగన్ సిద్ధంగా లేరు. ముఖ్యంగా అయ్యన్న పాత్రుడు స్పీకర్ గా ఉన్నారు. ఆయనను అధ్యక్షా అని సంబోధించేందుకు జగన్ మనస్థత్వం అంగీకరించని వైఎస్ఆర్‌సీపీ నేతలే చెబుతూంటారు. ఈ క్రమంలో 18 నుంచి ఆరంభం కానున్న అసెంబ్లీ సమావేశాలకు హాజరు కాకుంటే వేటు తప్పదన్న వాదనలు వినిపిస్తున్న నేపధ్యంలో ప్రత్యేక కథనం.

# వేటు తప్పదా?

## అసెంబ్లీకి వైసిపి హాజరయ్యేనా?

***ఆంధ్రప్రదేశ్ శాసనసభ వర్షాకాల సమావేశాలు సెప్టెంబర్ 18, 2025 నుంచి వెలగపూడితోని అసెంబ్లీ హాలులో ప్రారంభం కానున్నాయి. ఈ సమావేశాలకు గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ నోటిఫికేషన్‌జారీ చేశారు. సమావేశాలు 10 రోజుల పాటు జరిగే అవకాశం ఉంది. బీఏసీ సమావేశంలో తుది నిర్ణయం తీసుకుంటారు శాసనసభ సమావేశాలు సెప్టెంబర్ 18న ఉదయం 9 గంటలకు ప్రారంభం కానుం డగా, శాసనమండలి సమావేశాలు అదే రోజు ఉదయం 10 గంటలకు మొదలవుతాయి. సమావేశాల వ్యవధిని ఉభయ సభలు విడివిడిగా బిజినెస్ అడ్వైజరీ కమిటీ (బీఏసీ) సమావేశాల ద్వారా నిర్ణయిస్తారు. స్పీకర్ అయ్యన్నపాత్రుడు ఈ సమావేశాల ఏర్పాట్ల గురించి ముందుగానే వివరాలు వెల్లడించారు.***

ఈ సమావేశాల్లో రాష్ట్రంలో అమలవుతున్న సూపర్ సిక్స్ పథకాలు, అమరావతి అభివృద్ధి, బనకచర్ల ప్రాజెక్ట్ వంటి కీలక అంశాలపై చర్చలు జరగనున్నాయి. పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ల ద్వారా రాష్ట్రంలోని ముఖ్యమైన సమస్యలు , ప్రభుత్వ పథకాల పురోగతిని వివరించే అవకాశం ఉంది. పలు కీలక బిల్లులకు కూటమి ప్రభుత్వం ఆమోదం తెలిపే అవకాశం ఉంది. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి, మునుపటి ప్రభుత్వం నుంచి వచ్చిన సవాళ్లు, ప్రస్తుత ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలపై కూడా చర్చలు జరిగే అవకాశం ఉంది.

సమావేశాలకు ముందు, సెప్టెంబర్ 14 మరియు 15 తేదీల్లో మహిళా ఎమ్మెల్యేల కోసం ఒక ప్రత్యేక సదస్సు నిర్వహించనున్నారు. దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల నుంచి సుమారు 300 మంది మహిళా ఎమ్మెల్యేలు ఈ సదస్సుకు హాజరవుతారని స్పీకర్ అయ్యన్నపాత్రుడు తెలిపారు. మొదటి రోజు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, లోక్‌సభ స్పీకర్ హాజరవుతారు, ముగింపు రోజున గవర్నర్ కూడా పాల్గొంటారు. ఈ సదస్సుకు హాజరయ్యే ఎమ్మెల్యేలకు తిరుమల శ్రీవారి దర్శనం కల్పించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు.

వైఎస్ఆర్‌సీపీ సభ్యులు ఈ సమావేశానికి హాజరయ్యే అవకాశం కనిపించడం లేదు. జగన్ కు ప్రతిపక్ష నేత హెూదా ఇవ్వకపోతే తాము వచ్చేది లేదని ఇప్పటికే తేల్చేశారు. అయితే వరుసగా అరవై రోజుల పాటు సభకు రాకపోతే అనర్హతా వేటు వేసే అధికారం సభకు ఉంది. ఈ దిశగా చర్యల గురించి ఆలోచిస్తామని డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు చెప్పారు. అందుకే ఈ అసెంబ్లీ సమావేశాలు హాట్ టాపిక్ గా మారనున్నాయి.


గత సమావేశాల్లో గవర్నర్ ప్రసంగానికి జగన్ సహా ఎమ్మెల్యేలు హాజరయ్యారు. అయితే ప్రసంగం ప్రారంభమైన ఐదు నిమిషాల్లోనే వారు గవర్నర్ ప్రసంగ పాఠాలు చించి వేస్తూ.. నినాదాలు చేస్తూ బయటకు వెళ్లిపోయారు. అధికారికంగా తాము సభకు హాజరైనట్లేనని..అందుకే అనర్హతా వేటు పడదని వారు భావించారు. అది గవర్నర్ ప్రసంగం అనేది బిజినెస్ డే కాదని.. అది లెక్కలోకి రాదని తర్వాత అసెంబ్లీ వర్గాలు చెప్పాయి. అందుకే వైసీపీ ఎమ్మెల్యేల హాజరుపై ఉత్కంఠ ఏర్పడింది.

అసెంబ్లీకి వద్దులే.. సింపతీ వస్తే చాలులే

### నాలుగో సమావేశాలు.

కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఇవి నాలుగో సమావేశాలు. అయితే ఈ సమావేశాలకి వైసీపీ ఎమ్మెల్యేలు హాజరవుతారా లేదా అనేది సందిగ్ధంగా మారింది. ప్రతిపక్ష నేత హెూదా ఇవ్వకపోతే తాను అసెంబ్లీకి రానని తెగేసి చెప్పారు జగన్. అన్నట్టుగానే గత సమావేశాలకు ఆయనతోపాటు ఎమ్మెల్యేలెవరూ రాలేదు. ఈసారి కూడా ఆయన అసెంబ్లీకి వచ్చేలా లేరు. జగన్ సహా ఎమ్మెల్యేలెవరూ అసెంబ్లీలో అడుగు పెట్టడానికి ఇష్టపడుతున్నట్టుగా లేరు. ఒకవేళ టీడీపీ నేతలు హెచ్చరించినట్టుగా అనర్హత వేటు వేసి ఉప ఎన్నికలు తెస్తే, పార్టీపై కాస్తో కూస్తో సింపతీ వస్తుందనే ఆశలో వారు ఉన్నట్టు తెలుస్తోంది. జగన్ సహా అసెంబ్లీ సమావేశాలపై ఎవరూ స్పందించకపోవడానికి కారణం ఇదేనంటున్నారు.

## భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 191 ప్రకారం,




ఒక ఎమ్మెల్యేను అనర్హుడిని చేయాలంటే- కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల్లో లాభదాయకమైన హెూదాల్లో ఉంటే చేయొచ్చు. అలాగే ఎమ్మెల్యే మానసిక స్థితి సరిగా లేది కోర్టు ప్రకటిస్తే ఇలా అనర్హుడిని చేయొచ్చు. ఎమ్మెల్యే ఏదైనా అప్పు తీసుకుని చెల్లించలేక దివాళా తీస్తే కూడా చేయొచ్చు. అలాగే భారత దేశ పౌరుడై ఉండి ఇతర దేశాల పౌరసత్వం తీసుకుంటే అనర్హత వేటు వేయవచ్చు. ఇలా ఆర్టికల్ 191లోని షరతుల వల్ల ఎవరినైనా అనర్హులుగా ప్రకటించవలసి వస్తే ఈ నిర్ణయం అంతిమంగా రాష్ట్ర గవర్నర్ తీసుకోవాలి. ఈ నిర్ణయానికి వచ్చే ముందు గవర్నర్ ఎన్నికల కమిషన్తో సంప్రదింపులు జరపాల్సి ఉంటుంది. ఫిరాయింపుల నిరోధక చట్టం, రాజ్యాంగంలోని షెడ్యూల్ 10 ప్రకారం కూడా ఎమ్మెల్యేలను అనర్హులుగా ప్రకటించవచ్చు.ఎమ్మెల్యే రాజకీయ పార్టీ సభ్యత్వాన్ని స్వచ్ఛందంగా వదులుకుంటే. ఎమ్మెల్యే తమ రాజకీయ పార్టీ జారీ చేసిన ఆదేశాల ప్రకారం, పార్టీ నుండి ముందస్తు అనుమతి పొందకుండా సభలో ఓటు వేసినా లేదా ఓటు వేయకుండా దూరంగా ఉంటే కూడా అనర్హత వేటు వేయవచ్చు. ఏ పార్టీకి సంబంధం లేకుండా ఎమ్మెల్యేగా ఎన్నికైతే, ఎన్నికల తర్వాత రాజకీయ పార్టీలో చేరవచ్చు. కానీ పార్టీలోని మూడింట ఒక వంతు మంది ఎమ్మెల్యేలు తమ సభ్యత్వాన్ని వదులుకుంటే ఫిరాయింపుల నిరోధక చట్టంలోని నిబంధనలు వర్తించవు. బదులుగా దీన్ని విభజనగా పరిగణిస్తారు.ఫిరాయింపుల నిరోధక చట్టం కింద అనర్హత వేటు స్పీకర్ నిర్ణయం పై ఆధారపడి ఉంటుంది.


అయితే పార్లమెంట్ వరకూ మాత్రం ఓ ఎంపీ స్పీకర్ కు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా వరుసగా 60 రోజుల పాటు సమావేశాలకు హాజరు కాకపోతే మాత్రం అనర్హత వేటు వేసే అవకాశం ఉంది. దీంతో గతంలో ఎంపీగా పనిచేసిన రఘురామ.. ఈ నియమాన్ని అసెంబ్లీకి వర్తింపచేసి చెప్పి ఉంటారని భావిస్తున్నారు. ఇది కాకపోతే మాత్రం ఎమ్మెల్యేపై అసెంబ్లీకి 60 రోజులు రాలేదన్న కారణంతో అనర్హత వేటు కుదరదని నిపుణులు చెప్తున్నారు. మరోవైపు అసెంబ్లీ అధికారులు మాత్రం సభ్యుల అనర్హతపై స్పీకర్ నిర్ణయమే అంతిమం అంటున్నారు.

### సాక్షిలో పోరాటం..

ప్రతిపక్ష పార్టీ ఎమ్మెల్యేలకు అసెంబ్లీ సమావేశాలు ఓ వరం అని చెప్పాలి. ప్రభుత్వంపై విమర్శలు చేయాలన్నా, ఆ విమర్శలతో ప్రజల్లో ఆసక్తి రేకెత్తించాలన్నా అసెంబ్లీ సమావేశాలను ఉపయోగించుకుంటారు. కానీ వైసీపీ మాత్రం ఆ పని చేయడం లేదు. ఎంతసేపు సాక్షి ఛానెల్ లో విమర్శలు చేస్తే చాలు, తమ ప్రసంగాలు సాక్షి పేపర్ లో వస్తే చాలు అనుకుంటున్నారు. జగన్ కూడా అసెంబ్లీలో మాట్లాడాల్సిన మాటలన్నీ ప్రెస్ మీట్ లో చెబుతుంటారు. పోనీ ఆ ప్రెస్ మీట్ లో జర్నలిస్ట్ లందరికీ ప్రశ్నలు వేసే అవకాశం ఇస్తారా అంటే అదీ లేదు. కొంతమందిని సెలక్టివ్ గా ప్రెస్ మీట్ కి పిలిపించుకుని, తమకి నచ్చిన ప్రశ్నలకు మాత్రమే ఆయన సమాధానం చెబుతారు. అది కూడా కష్టం అనుకుంటే ఆయన మీడియా సమావేశాన్ని ఎడిట్ చేసి, ఆ తర్వాత లైవ్ టెలికాస్ట్ చేస్తుంటారు.

### జగన్‌అసెంబ్లీకి రాకపోతే ఏం జరుగుతుంది?

జగన్ సహా వైసీపీ ఎమ్మెల్యేలు అసెంబ్లీకి రాకపోతే వారిపై నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుంటామని ఈపాటికే హెచ్చరించారు ఉప సభాపతి రఘురామకృష్ణంరాజు. జగన్ అసెంబ్లీకి రాకపోతే పులివెందులకు ఉప ఎన్నికలొస్తాయని చురుకలంటించారు. కానీ ఈ మాటల్ని వైసీపీ సీరియస్ గా తీసుకున్నట్టు లేదు. అసలు డిప్యూటీ స్పీకర్ వ్యాఖ్యలపై వైసీపీ అస్సలు స్పందించలేదు. అసెంబ్లీ సమావేశాల షెడ్యూల్ విడుదలైనా కూడా ఎమ్మెల్యేలలో కదలిక లేదు. సో.. వారంతా అసెంబ్లీకి వచ్చేందుకు వెనకాడుతున్నారనే అనుకోవాలి. ఒకవేళ నిజంగానే నిబంధనల ప్రకారం అసెంబ్లీకి రాని వైసీపీ ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేసి, ఉప ఎన్నికలు జరిపిస్తే అంతకంటే కావాల్సిందేముంది అన్నట్టుగా వైసీపీ ఎదురు చూస్తోంది. సింపతీ కోసం జనంలోకి వెళ్లేందుకు ఓ అవకాశం కోసం వారు ఎదురు చూస్తున్నారు. గెలుపు, ఓటములు పక్కనపెడితే.. కూటమి ప్రభుత్వం తమపై కక్షసాధింపు చర్యలకు పాల్పడుతోందని వారు ప్రజలకు చెప్పే అవకాశం ఉంది.






### మరి మండలి సంగతేంటి?

అసెంబ్లీకి రాలేమని మారాం చేస్తున్నారు వైసీపీ ఎమ్మెల్యేలు, అదే పార్టీ ఎమ్మెల్సీలు మాత్రం ఠంచనుగా మండలికి హాజరవుతున్నారు. మండలిలో వైసీపీ నేత బొత్స సత్యనారాయణ ఆధ్వర్యంలో ప్రభుత్వంపై విమర్శలు ఎక్కుపెడుతున్నారు. అదే పని జగన్ ఆధ్వర్యంలో అసెంబ్లీలో కూడా చేయొచ్చు కదా అంటే వారి నుంచి సమాధానం లేదు. మండలికి వస్తాం, అసెంబ్లీకి రాలేము అని చెబుతున్న వైసీపీ నేతల మాటల్లో లాజిక్ ఏంటో వారికే తెలియాలి.

**– బి.వి.రమణ, 94407 40015**

## జగన్ పై తిరుగుబాటేనా?

వైసీపిలో తిరుగుబాటు జరగనుందా? మరీ ముఖ్యంగా ఇప్పుడు వైసీపీకి ఉన్న 11 మంది ఎమ్మెల్యేలలో ఆరుగురు జగన్ ను ధిక్కరించనున్నారా? త్వరలో అంటే ఈ నెలలోనే అసెంబ్లీ వర్షాకాల సమావేశాలు జరగనున్న నేపథ్యంలో ఇప్పుడు ఏపీ పొలిటికల్ సర్కిల్స్ లో ఆ చర్చ జోరుగా సాగుతోంది. జగన్ ప్రతిపక్ష హెూదా కోసం మంకుపట్టుపట్టి కూర్చున్నారు. హెూదా ఇస్తే తప్ప తానూ, తన పార్టీ ఎమ్మెల్యేలూ అసెంబ్లీ ముఖం కూడా చూడమని తెగేసి చెబుతున్నారు. హేతురహితంగా జగన్ వ్యవహరిస్తున్న తీరు పట్ల సొంత పార్టీలోనే తీవ్ర అసంతృప్తి వ్యక్తం అవుతున్నట్లు వైసీపీ వర్గాలే చెబుతున్నాయి. జగన్ హెూదా పిచ్చి కారణంగా అసెంబ్లీకి ఈ సమావేశాలకూ గైర్హాజరైతే అనర్హత వేటు తథ్యమన్న భయం వైసీపీ ఎమ్మెల్యేలలో వ్యక్తం అవుతోంది. వైసీపీకి ఉన్న 11 మంది ఎమ్మెల్యేలలో జగన్ ను మినహాయిస్తే.. పది మంది ఉన్నారు. వారిలో ఓ ఆరుగురు ఇటీవల రహస్యంగా సమావేశం అయ్యారని విశ్వసనీయంగా తెలుస్తోంది. ఆ సందర్భంగా ప్రతిపక్ష నేత కోసం జగన్ పట్టుబట్టి ఈ సారి కూడా అసెంబ్లీకి బాయ్ కాట్ చేయాలని నిర్ణయించుకుంటే.. జగన్ ను ధిక్కరించైనా సరే అసెంబ్లీ సెషన్ కు హాజరవ్వాలని తీర్మానించుకున్నట్లు తెలుస్తోంది. ఆ ఆరుగురు ఎవరు అన్నది అలా ఉంచితే.. జగన్ నిర్ణయాన్ని కాదని ఓ ఆరుగురు వైసీపీ ఎమ్మెల్యేలు ఈ సారి అసెంబ్లీ సమావేశాలకు హాజరైతే జగన్ కు ఉన్న అంతంత మాత్రం పరువు కూడా గంగలో కలిసినట్లేనని పరిశీలకులు విశ్లేషిస్తున్నారు. ఇక ఆ ఆరుగురూ జగన్ పై తిరుగుబాటు చేసైనా సరే అసెంబ్లీకి హాజరు కావాలన్న నిర్ణయానికి రావడానికి మాత్రం అనర్హత వేటు భయమేనంటున్నారు. అనర్హత వేటు పడి ఉప ఎన్నికలు వచ్చినా మళ్లీ విజయం సాధించే అవకాశాలు ఇసుమంతైనా లేవని వారు భావిస్తున్నారని చెబుతున్నారు.

### స్పీకర్ కు ,సభకు సమాచారం ఇవ్వకుండా

రాజ్యాంగం ప్రకారం స్పీకర్ కు ,సభకు సమాచారం ఇవ్వకుండా అరవై పని దినాలు సభకు హాజరు కాకపోతే అనర్హత వేటు వేయవచ్చు. అసెంబ్లీలో ప్రమాణం చేసిన తర్వాత వైసీపీ సభ్యులు హాజరు కాలేదు. ఒక్క రోజు హాజరు వేయించుకోవడానికి గవర్నర్ ప్రసంగానికి వచ్చారు కానీ.. అది ఉభయ



సభల సంయుక్త సమావేశం కావడంతో ఆ హాజరు చెల్లదని తేలింది. ఆ తరువాత తర్వాత ఏదో రహస్యోద్యమంలా రహస్యంగా అసెంబ్లీకి వచ్చి సంతకాలు పెట్టేసి జారుకున్నారు. ఈ విషయం స్పీకర్ దృష్టికి రావడంతో దానిపై సీరియస్ అయిన స్పీకర్ అయ్యన్న పాత్రుడు.. కొందరు వైసీపీ ఎమ్మెల్యేలు సభకు రాకుండా సంతకాలు పెట్టి వెళ్లిన విషయం తన దృష్టికొచ్చిందని సభలోనే ప్రకటించి అవన్నీ దొంగ సంతకాలంటూ రూలింగ్ ఇచ్చారు. దీంతో తాము దొంగచాటుగా వెళ్లి పెట్టిన సంతకాలు కూడా చెల్లవా? ఈ సారి సభకు హాజరు కాకపోతే అనర్హత వేటు తప్పదా? అన్న భయం వైసీపీ ఎమ్మెల్యేలలో వ్యక్తం అవుతోంది. అందుకే పార్టీ అధినేత ఆదేశాలను ధిక్కిరించైనా అసెంబ్లీకి వెళ్లాలని నిర్ణయించుకున్నట్లు తెలుస్తోంది.

అది పక్కన పెడితే స్వయంగా జగన్ కూడా అనర్హతా వేటు పడితే పులివెందుల నుంచి మరోసారి గెలిచే అవకాశాలు అంతంత మాత్రమేనని భయపడుతున్నట్లు కనిపిస్తోంది. దీంతో ప్రతిపక్ష నేత హెూదానా, అనర్హత వేటా తేల్చుకోలేక సతమతమౌతున్నారంటున్నారు. ఆ కారణంగానే సజ్జల చేత ప్రెస్ మీట్ పెట్టించి మరీ అసెంబ్లీకి హాజరయ్యేదీ లేనిదీ జగన్ నిర్ణయిస్తారంటూ చెప్పించారని అంటున్నారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 190(4) ప్రకారం ఒక సభ్యుడు వరుసగా 60 రోజులు సభకు హాజరుకాకపోతే స్పీకర్ ఆ సభ్యుడిని అనర్హుడిగా ప్రకటిస్తారు. ఆ సభ్యుడు ప్రాతినిధ్యం వహించే స్థానం ఖాళీగా ఉన్నట్లు ప్రకటిస్తారు. ఈ నేపథ్యంలో జగన్మోహన్ రెడ్డి తనకు ప్రతిపక్ష హెూదా ఇచ్చే వరకు సభకు దూరంగా ఉంటారా? లేక ఎమ్మెల్యే పదవిని కాపాడుకునేందుకు మెట్టుదిగి అసెంబ్లీకి హాజరౌతారా అన్న చర్చ పొలిటికల్ సర్కిల్స్ లో సాగుతోంది. గతంలో ఎన్టీఆర్, చంద్రబాబు శాసనసభ సమావేశాలకు హాజరు కాకుండా బహిష్కరించారు. అయితే నిర్ణీత గడువు అంటే 60 పనిదినాలకు ముందుగానే.. అసెంబ్లీ గడువు తీరిపోయి ఎన్నికలు రావడంతో వారిపై అనర్హత వేటుప్రశ్నే తలెత్తలేదు. అయితే ఇప్పుడు జగన్ విషయంలో ఆ పరిస్థితి లేదు. అసెంబ్లీ గడువు ముగియడానికి ఇంకా మూడున్నరేళ్లకు పైగా సమయం ఉంది. దీంతో ఈ సారి జగన్, ఆయన పార్టీ సభ్యులు అసెంబ్లీకి డుమ్మా కొడితే.. అనర్హత వేటు ఖాయం. ఈ నేపథ్యంలోనే ఓ అరడజను మంది వైసీపీ ఎమ్మెల్యేలు జగన్ నిర్ణయంతో సంబంధం లేకుండానే అసెంబ్లీ సమావేశాలకు హాజరు కావాలని నిర్ణయించుకున్నారు. గతంలొ మండలి సమావేశాలకు జగన్ ఆదేశాలను ధిక్కరించి మరీ ఇద్దరు వైసీపీ ఎమ్మెల్సీలు హాజరయ్యారు. దీంతో జగన్ తన నిర్ణయాన్ని పునస్సమీక్షించుకుని మండలిలో విపక్ష హెూదా ఉంది కనుక ఎమ్మెల్సీలు హాజరౌతారని ప్రకటించారు. ఇప్పుడు ఎమ్మెల్యేల వంతు వచ్చింది. తనను ధిక్కరించి ఎమ్మెల్యేలు హాజరయ్యే పరిస్థితి ఉండటంతో జగన్ హెూదా కంటే ప్రజా సమస్యలపై చర్చే ప్రధానం అంటూ మెట్టు దిగి అసెంబ్లీకి హాజరయ్యే అవకాశాలు కూడా లేకపోలేదని పరిశీలకులు అంటున్నారు. ఎమ్మెల్యే పదవి కోల్పోవడం కంటే.. హెూదా కోసం పట్టుబట్టడం మానుకోవడమే బెటరని పార్టీ సీనియర్లు కూడా జగన్ కు సలహా ఇచ్చినట్లు చెబుతున్నారు.

మరో వైపు.. ముఖ్యమంత్రి చంద్రబాబు కూడా దమ్ముంటే అసెంబ్లీకి రావాలంటూ జగన్ కు సవాల్ విసిరారు. ప్రతిపక్ష హెూదా అన్నది ప్రభుత్వం కాదు, ప్రజలివ్వాలని కుండబద్దలు కొట్టేయడం ద్వారా హెూదా ఇచ్చే ప్రశక్తే లేదని తేల్చేశారు. దీంతో ఇక శాసనసభ సభ్యత్వాన్ని కాపాడుకోవడమా? లేదా? అన్నది తేల్చుకోవలసింది జగనే అన్న పరిస్దితి ఏర్పడింది. పరిశీలకులు మాత్రం జగన్ పట్టు వీడకుంటే.. ఆయనను ధిక్కరించైనా కొందరు ఎమ్మెల్యేలు అసెంబ్లీ సమావేశాలకు హాజరు కావడం ఖాయమని అంటున్నారు.

సూర్య
విజయవాడ
ఆదివారం
7 సెప్టెంబరు 2025
9

# ఇండియా ఏ జట్టు కెప్టెన్‌గా శ్రేయస్ అయ్యర్

● సెప్టెంబర్ మూడో, నాలుగో వారాల్లో రెండు అనధికారిక టెస్ట్ మ్యాచ్లు ● ఆస్ట్రేలియా-ఎ తో ఆడనున్న ఇండియా-ఎ జట్టు



ఆస్ట్రేలియా-ఆటో సెప్టెంబర్ 16 నుంచి ఆడనున్న 2 అనధికారిక టెస్ట్ మ్యాచ్ల కోసం ఇండియా-ఎ జట్టును భారత క్రికెట్ బోర్డు ప్రకటించింది. శ్రేయస్ అయ్యర్ను భారత్ ఏ జట్టుకు కెప్టెన్గా నియమించారు. ఇండియా-ఎ, ఆస్ట్రేలియా-ఎ మధ్య లక్నోలో 2 అనధికారిక టెస్ట్ మ్యాచ్లు జరుగుతాయి. సెప్టెంబర్ 16 నుంచి 19 వరకు మొదటి మ్యాచ్, సెప్టెంబర్ 23 నుంచి 25 వరకు రెండవ మ్యాచ్ జరుగుతుంది. ఆస్ట్రేలియా-ఎతో 2 టెస్ట్ కోసం ఇండియా-ఎ జట్టు: శ్రేయస్ అయ్యర్ (కెప్టెన్), అభిమన్యు ఈశ్వరన్, ధ్రువ్ జురెల్ (వైస్ కెప్టెన్, వికెట్ కీపర్), ఎన్ జగదీశన్ (వికెట్ కీపర్), సాయి సుదర్శన్, హర్ష్ దూబే, ఆయుష్ బదోని, దేవదత్ పడిక్కల్, నితీష్ కుమార్ రెడ్డి, తనుష్ కోటియన్, గుర్నూర్ బరాడ్, ఖలీల్ అహ్మద్, ప్రసిద్ధ కృష్ణ, మానవ్ సుతార్, యష్ ఠాకూర్.కెఎల్ రాహుల్, మహ్మద్ సిరాజ్ కూడా ఆస్ట్రేలియా-ఎతో మ్యాచ్ ఆడతారు. ఈ ఇద్దరు భారత స్టార్ క్రికెటర్లు రెండవ టెస్ట్ మ్యాచ్ ఆడతారు. కెఎల్ రాహుల్, మహ్మద్ సిరాజ్లను రెండవ అనధికారిక టెస్ట్ మ్యాచ్ కోసం జట్టులో చేరతారు. తొలి అనధికారిక టెస్ట్ మ్యాచులో యువకులకు అవకాశం కల్పిస్తున్నారు.

**ఇండియా-ఎ, ఆస్ట్రేలియా-ఎ మ్యాచ్ల షెడ్యూల్ ఇదే**

ఇండియా-ఎ, ఆస్ట్రేలియా-ఎ మధ్య మొదటి అనధికారిక సెప్టెంబర్ మ్యాచ్ మ్యాచ్ లక్నో వేదికగా 16న ప్రారంభం. రెండవ అనధికారిక టెస్ట్ సెప్టెంబర్ 23 నుంచి లక్నోలోనే జరుగుతుంది. తరువాత, కాన్పూర్లో మూడు వన్డే మ్యాచ్లు కూడా ఆడతారు. అయితే వన్డే సిరీస్ కోసం బీసీసీఐ ఇంకా భారత జట్టును ప్రకటించలేదు. బిసిసిఐ ప్రస్తుతం మల్టీ డే మ్యాచ్లు అంటే.. అనధికారిక టెస్ట్ మ్యాచ్ల కోసం మాత్రమే ప్రకటించింది.

**రోహిత్ శర్మ ఆస్ట్రేలియా-ఎతో 3 వేలు ఆడతాడా..**

మీడియా నివేదిక ప్రకారం వన్డే కెప్టెన్ రోహిత్ శర్మ సెప్టెంబర్ 30 నుండి అక్టోబర్ 5 వరకు ఆస్ట్రేలియా-ఎతో జరిగే అనధికారిక వన్డే సిరీస్లో ఆడాలని కోరుకుంటాడు. ఆస్ట్రేలియా పర్యటన తర్వాత వన్డే కెరీర్ గురించి రోహిత్ ఏదైనా నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. అటువంటి స్థితిలో తన కొరకు నిలబెట్టుకోవడానికి పరిస్థితి ఏర్పడింది, ముఖ్యంగా వన్డే కెప్టెన్సీనిబెట్టే ప్రయత్నం చేయబద్దాడు. ఆస్ట్రేలియా ఎతో ఆడటానికి సిద్ధమవుతున్న విమర్శకులకు తన ప్రదర్శన ద్వారా సమాధానం చెబుతాడని హిట్ మ్యాన్ అభిమానులు కోరుకుంటున్నారు. వన్ వరల్డ్ కప్ 2027లో జరగనుంది కాబట్టి, సీనియర్లు తప్పుకోవాలని, కొత్త వారికి అవకాశం ఇవ్వాలన్న మాజీ గొంతు పెరుగుతోంది. అదే సమయంలో రోహిత్, కోహ్లీలు ఫిట్గా ఉండే వన్డే వరల్డ్ కప్ ఆడి రిటైర్మెంట్ ప్రకటించడం మంచిదని మరికొందరు సూచిస్తున్నారు.

# కోహ్లీ, రోహిత్ కంటే హషీమ్ ఆమ్లాని ఔట్ చేయడం కష్టం




ప్రస్తుత జనరేషన్ లో బెస్ట్ బౌలర్ల లిస్ట్ లో పాకిస్థాన్ స్టార్ పేసర్ షహీన్ అఫ్రిది కూడా ఒకడు. స్వింగ్, యార్కర్లతో ఇప్పటికే ప్రపంచానికి తానేంటో నిరూపించుకున్నాడు. టీమిండియా స్టార్ ఆటగాళ్లు విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మలను సైతం అఫ్రిదీ బోల్తా కొట్టించాడు. తనదైన రోజున తన మొదటి స్పెల్ తో మ్యాచ్ ఫలితాన్ని మార్చేస్తాడు. ప్రస్తుతం ఆసియా కప్ కోసం సిద్ధమవుతున్న ఈ పాక్ పేసర్ తన కెరీర్ లో ఔట్ చేయడానికి అత్యంత కఠిన బ్యాటర్ ఎవరో చెప్పుకొచ్చాడు. కోహ్లీ, రోహిత్ కాకుండా సౌతాఫ్రికా దిగ్గజ క్రికెటర్ పేరు చెప్పడం విశేషం.సౌతాఫ్రికా మాజీ ఓపెనర్, బ్యాటింగ్ లెజెండ్ హషీమ్ ఆమ్లాను అత్యంత కఠిన బ్యాటర్ గా ఎంచుకున్నాడు. తాను ఆడే రోజుల్లో ఆమ్లాను ఔట్ చేయడానికి చాలా కష్టపడేవాడినని తెలిపాడు. " నేను ఆమ్లాతో టెస్ట్, వన్డే మ్యాచ్ లు ఆడాను. అతన్ని ఔట్ చేయడం చాలా ఛాలెంజింగ్ గా అనిపించేది. ఇటీవలే ఇంగ్లాండ్లో జరిగిన వైటాలిటీ టీ20 బ్లాస్ట్లో ఆమ్లాతో ఒక మ్యాచ్ ఆడాను. నేను చుసిన వాళ్లలో గొప్ప బ్యాటర్. అతను ఏం చేయాలనుకుంటాడో పక్కాగా చేస్తాడు". అని అఫ్రిది ఒక పోడ్ కాస్ట్ లో తెలిపాడు. అఫ్రిది వన్డే కెరీర్ లో ఆమ్లాను రెండు సార్లు ఔట్ చేశాడు.42 ఏళ్ల ఆమ్లా 15 ఏళ్ల ఇంటర్నేషనల్ కెరీర్లో అన్ని ఫార్మాట్లో కలిపి 349 మ్యాచ్లాడి 18000 పైగా పరుగులు చేశాడు. ఇందులో 55 సెంచరీలు, 88 హాఫ్ సెంచరీలు ఉన్నాయి. 181 వన్డేల్లో 8113 పరుగులు చేశాడు. వీటిలో 27 సెంచరీలు, 39 హాఫ్ సెంచరీలున్నాయి. 124 టెస్టులు ఆడిన ఆమ్లా 9282 పరుగులు చేశాడు. ఇందులో 28 సెంచరీలుండగా, 41 హాఫ్ సెంచరీలున్నాయి. 44 టీ20ల్లో ఆమ్లా 8 హాఫ్ సెంచరీలతో 1277 రన్స్ చేశాడు. సౌతాఫ్రికా తరపున అత్యధిక టెస్టు పరుగులు చేసిన రెండో ఆటగాడు హషీమ్ ఆమ్లా నిలిచాడు. ఇక అఫ్రిది విషయానికి వస్తే పాకిస్థాన్ తరపున 84 టీ20ల్లో 107, 66 వన్డేల్లో 131, 31 టెస్టుల్లో 116 వికెట్లు పడగొట్టాడు.

# టీమిండియాకు నో స్పాన్సర్

● కొత్త స్పాన్సర్ ఎంపిక ప్రక్రియ పూర్తికాకపోవడమే దీనికి ప్రధాన కారణం.. ● టోర్నమెంట్లో అన్ని మ్యాచ్ లకు స్పాన్సర్ లేకుండానే ఆడనున్న భారత్ జట్టు..

ఆసియా కప్ టోర్నీ మరో మూడు రోజుల్లో ప్రారంభం కానుంది. అయితే, ఈ మెగా ఈవెంట్లో టీమిండియా ప్లేయర్స్ స్పాన్సర్షిప్ లేకుండానే గ్రౌండ్ లోకి అడుగు పెట్టబోతున్నారు. ఈ టోర్నమెంట్లో ఆడే భారత జట్టు జెర్సీపై ఎలాంటి ప్రధాన స్పాన్సర్ పేరు కనిపించడం లేదు. కొత్త స్పాన్సర్ ఎంపిక ప్రక్రియ ఇప్పటి వరకు పూర్తికాకపోవడమే దీనికి ప్రధాన కారణం అని చెప్పాలి. అయితే, బీసీసీఐ ప్రస్తుతం టీమిండియా కొత్త జెర్సీ స్పాన్సర్ కోసం వేట కొనసాగిస్తుంది. ఇందుకోసం ఇంట్రెస్ట్ ఉన్న కంపెనీల నుంచి దరఖాస్తులను స్వీకరిస్తుంది. కానీ, ఈ బిడ్డింగ్ ప్రక్రియ పూర్తి కావడానికి మరికొంత సమయం పట్టే ఛాన్స్ ఉండటంతో, ఆసియా కప్ తర్వాతే కొత్త స్పాన్సర్పై తుది నిర్ణయం వెలువడనుంది. అప్లికేషన్స్ సమర్పించడానికి సెప్టెంబర్ 16ను చివరి తేదీగా ఫిక్స్ చేశారు.అయితే, బీసీసీఐ ఈసారి జెర్సీ స్పాన్సర్షిప్ ధరలను భారీగా పెంచినట్లు సమాచారం. రాబోయే మూడేళ్లలో ఈ కాంట్రాక్టుల ద్వారా రూ. 400 కోట్లకు పైగా ఆదాయం ఆర్జించాలని టార్గెట్ గా పెట్టుకుంది. దీని ప్రకారం, ద్వైపాక్షిక సిరీస్లలో ఒక్కో మ్యాచ్కు రూ. 3.5 కోట్లు, ఐసీసీ లేదా ఆసియా కప్ లాంటి టోర్నమెంట్లలో మ్యాచ్కు రూ. 1.5 కోట్లుగా ధరను ఫిక్స్ చేసినట్లు టాక్. గతంలో జెర్సీ స్పాన్సర్షిప్ ధరలు వరుసగా రూ. 3.17 కోట్లు, రూ. 1.12 కోట్లుగా ఉన్నాయి. ఇక, ద్వైపాక్షిక సిరీస్లకు, ఐసీసీ టోర్నీలకు ధరలో తేడా ఉండటానికి ప్రధాన కారణం ఉంది. ద్వైపాక్షిక మ్యాచ్లలో స్పాన్సర్ పేరు జెర్సీ ముందు భాగంలో క్లియర్ గా కనిపిస్తుంది. కానీ, ఐసీసీ నిబంధనల ప్రకారం ప్రపంచ కప్ లాంటి టోర్నీలలో స్పాన్సర్ పేరును అలా ప్రదర్శించడానికి అవకాశం లేదు. అందుకే ఆ మ్యాచ్లకు తక్కు ధరను నిర్ణయించారు.ఇక, కొత్త స్పాన్సర్షిప్ కోసం బీసీసీఐ మరికొన్ని కఠిన రూల్స్ విధించింది. బిడ్డింగ్లో పాల్గొనే కంపెనీలకు బెట్టింగ్, ఆన్లైన్




గేమింగ్, గ్యాంబ్లింగ్తో ఎలాంటి సంబంధం ఉండొద్దని తేల్చి చెప్పింది. అలాగే, సెప్టెంబర్ 9వ తేదీన ప్రారంభం కానున్న ఆసియా కప్లో భారత్ తన తొలి మ్యాచ్ను సెప్టెంబర్ 10న యూఏఈతో ఆడబోతుంది. ఆ తర్వాత సెప్టెంబర్ 14వ తేదీన పాకిస్థాన్తో, సెప్టెంబర్ 19న ఒమన్తో పోటీ పడనుంది. ఈ మ్యాచ్లన్నికి టీమిండియా స్పాన్సర్ లోగో లేకుండానే బరిలోకి దిగుతుంది.

# రూ.10వేల కోట్ల ఆస్తి..
# ఫుట్‌బాల్ స్టార్‌కి రాసిచ్చేసిన బిలియనీర్



సాధారణంగా కొందరూ సేవా భావం గల వారు ఉంటారు. మరికొందరూ మాత్రం సేవా గుణం తక్కువ..సంపాదించుకోవాలనే ఆశ ఎక్కువగా ఉంటుంది. వాస్తవానికి ఈ రంగంలోనైనా సేవ చేసే వారు చాలా తక్కువ మందే ఉంటారు. కొందరూ ఎవరైనా సహాయం చేస్తే.. ఆ దేవుడు మాకు సాయం చేస్తారని కొందరూ ఆలోచిస్తే.. మరికొందరూ మాత్రం ఎవ్వరికీ సాయం చేస్తే మనకేమీ వస్తుంది. మనకెవ్వడు ఏమి ఇవ్వడు కదా అనే ఆలోచనలు ఇలా రకరకాలుగా వస్తుంటాయి. అయితే ఇదంతా ఎందుకు చెబుతున్నానంటే..? ఓ అజ్ఞాత బిలియనీర్ బ్రెజిల్ ఫుట్ బాల్ సూపర్ స్టార్ నెయ్ మర్ పై ఉన్నటువంటి అభిమానంతో సంచలన నిర్ణయం తీసుకున్నాడు. ఇప్పటివరకు అతడిని ఒక్కసారి కూడా కలువకుండానే తన యావదాస్తిని రాసిచ్చాడట. ప్రస్తుతం ఈ వార్త సోషల్ మీడియాలో తెగ వైరల్ కావడం విశేషం.

**జూన్ లో వీలునామా రిజిస్ట్రర్**

బ్రెజిల్ లోని పోర్టో అలెగ్రికి చెందిన యంగ్ బిజినెస్ మెన్ (31) రాసినటువంటి వీలునామా బయటికి వచ్చింది. వాస్తవానికి బ్రెజిల్ రియల్స్ లో 6.1 బిలియన్ అంటే.. భారత కరెన్సీలో దాదాపు 10వేల కోట్లు అన్నమాట. ఇంత విలువైన తన యావదాస్తిని ఫుట్ బాల్ సూపర్ స్టార్ నెయ్ మర్ కి దక్కాలని ఆ బిజినెస్ మెన్ తన వీలునామాలో రాశాడు. దీంతో బ్రెజిల్ మీడియా దీనిపై పలు కథనాలను వెల్లడించింది. ఇది ప్రపంచ వ్యాప్తంగా ప్రచారం జరిగి సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఇటీవలే ఆ యంగ్ బిజినెస్ మెన్ 31 సంవత్సరాల వయస్సులోనే మరణించగా.. అతనికి భార్య, పిల్లలు లేరని బ్రెజిల్ మీడియా వర్గాలు పేర్కొన్నాయి. 2025 జూన్ 12వ తేదీన ఆ వీలునామాను అధికారికంగా రిజిస్టర్ చేయించినట్టు సమాచారం.

**అతనికి-ఇతనికి ఎలాంటి సంబంధం లేదు**

వాస్తవానికి ఆ యంగ్ బిజినెస్ మెన్ కి నెయ్ మర్ తో ఎలాంటి వ్యక్తి గత, వృత్తి పరమైన సంబంధం కూడా లేదు. అయితే ఫుట్ బాల్ ప్లేయర్ కి యావదాస్తి ని రాసి ఇవ్వడం ఇప్పుడు ప్రపంచ వ్యాప్తంగా చర్చనీయాంశం అయింది. నెయ్ మర్ పట్ల ఉన్న ఆరాధనా భావంతోనే ఆ వ్యాపారవేత్త ఈ నిర్ణయం తీసుకున్నట్టు వార్తలు వినిపిస్తున్నాయి. నాకు నెయ్ మర్ అంటే చాలా ఇష్టం. అతన్ని చూసినప్పుడల్లా నన్ను నేను చూసుకుంటున్నట్టు అనిపిస్తుంది. తండ్రితో నెయ్ మర్ అనుబంధం నాకు చాలా స్పూర్తిని ఇచ్చింది. కేవలం అతడు అథ్లెట్ మాత్రమే కాదు. కుటుంబం విలువలు తెలిసిన గొప్ప వ్యక్తి ష అని వీలునామాలో రాశాడు. ఈ వార్తలపై నెయ్ మర్ టీమ్ స్పందించింది. తమకు ఎలాంటి అధికారిక సమాచారం రాలేదని పేర్కొనడం గమనార్హం. ప్రస్తుతం ఈ వీలునామా కోర్టు పరిధిలో ఉంది. దీనిని సవాల్ చేస్తూ.. పిటిషన్లు దాఖలయ్యే అవకాశాలు ఉన్నట్టు సమాచారం. ఫైనల్ గా ఆ ఆస్తి ఎవ్వరికీ దక్కుతుందో వేచి చూద్దాం.

# బిసిసిఐపై నెత్తురు మరుగుతోందని అభిమానుల ఆగ్రహం

ఇండియా వర్సెస్ పాకిస్తాన్ మ్యాచ్ పై సంచలన ప్రకటన..కారణం




సెప్టెంబర్ 09 నుంచి యూఏఈలో ఆసియా కప్ ప్రారంభం కానున్న విషయం తెలిసిందే. ఈ ఏడాది యూఏఈ ఆతిథ్యం ఇవ్వనుంది. మ్యాచ్ లు యూఏఈలోని అబుదాబి, దుబాయ్ వేదికల్లో జరగనున్నాయి. ఫైనల్ మ్యాచ్ సెప్టెంబర్ 28న దుబాయ్ వేదికగా జరగనుంది. అయితే తొలి మ్యాచ్ హాంకాంగ్ వర్సెస్ ఆఫ్గానిస్తాన్ జట్ల మధ్య జరగనుంది. భారత్ తొలి మ్యాచ్ సెప్టెంబర్ 10న యూఏఈతో తలపడనుంది. ఇక సెప్టెంబర్ 14న దాయాది పాకిస్తాన్ తో తలపడనుంది. అయితే ఈ హై వోల్టేజ్ మ్యాచ్ సెప్టెంబర్ 14న దుబాయ్ ఇంటర్నేషనల్ స్టేడియంలో జరగనుంది. ముఖ్యంగా పహల్గామ్ ఉగ్రదాడి తరువాత ఇండియా వర్సెస్ పాకిస్తాన్ మ్యాచ్ జరుగుతుందా..? లేదా అని పలు సందేహాలు వ్యక్తం అవుతున్నాయి. బీసీసీఐ కార్యదర్శి దేవజిత్ సైకియా మీడియాతో మాట్లాడి క్లారిటీ ఇచ్చారు.

**బీసీసీఐ పై టీమిండియా అభిమానులు ఆగ్రహం**

ముఖ్యంగా టీమిండియా ఆసియా కప్ 2025లో అన్ని మ్యాచ్ లు ఆడుతుందని స్పష్టం చేశారు. పహల్గామ్ ఉగ్రదాడి తరువాత భారత్ వర్సెస్ పాకిస్తాన్ మ్యాచ్ ఆడొద్దని పలువురు అభిప్రాయపడ్డారు. కానీ టీమిండియా-పాక్ మ్యాచ్ విషయంలో బీసీసీఐ పూర్తిగా కేంద్ర ప్రభుత్వ విధానాన్ని అనుసరిస్తుందని.. ఈ విషయంలో బోర్డుకు ఎలాంటి ఇబ్బంది లేదని తెలిపారు. పాకిస్తాన్ తో మ్యాచ్ విషయంలో బీసీసీఐ వైఖరి చాలా స్పష్టంగా ఉందన్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయానికి మద్దతు ఇస్తున్నామని.. భారత ప్రభుత్వం ఒక విధానాన్ని రూపొందించింది. ఆ విధానాన్ని అనుసరించడంలో ఎలాంటి ఇబ్బంది లేదన్నారు. సోషల్ మీడియాలో మాత్రం బీసీసీఐ పై రకరకాలుగా ట్రోలింగ్స్ చేస్తున్నారు. ఇటీవల పాకిస్తాన్ తో జరిగిన మ్యాచ్ లో మాత్రం ఆడలేదు.. కానీ ఆసియా కప్ లో ఎందుకు ఆడుతున్నారని నెత్తురు మరుగుతుందని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

**తొలిసారి పాకిస్తాన్ తో..**

ఆసియా కప్ లో టీమిండియా కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్, వైస్ కెప్టెన్ శుబ్ మన్ గిల్ నేతృత్వంలో టీమిండియా తొలిసారిగా పాకిస్తాన్ తో తలపడనుంది. ఇప్పటివరకు వీరు ఆటగాళ్లుగా మాత్రమే ఆడారు. కానీ కొత్త కెప్టెన్, వైస్ కెప్టెన్లు. టీ-20 ఆసియా కప్ కి కొత్త కెప్టెన్ ఏవిధంగా దాయాది జట్టు కు సమాధానం చెబుతాడో అని క్రికెట్ అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తుండటం విశేషం. మరోవైపు ఆసియా కప్ 2025 యూఏఈలో జరుగుతుండటంతో అక్కడ ఎండలు ఎక్కువగా ఉండటం.. ఉక్కపోత కారణంగా మ్యాచ్ ను అరగంట ఆలస్యంగా నిర్వహిస్తున్నారు.

అంటే వాస్తవానికి 7.30 గంటలకు ప్రారంభం కావాల్సిన మ్యాచ్.. రాత్రి 8 గంటలకు ప్రారంభం కానుంది. ఆసియా కప్ లో భారత పేసర్ అర్ష్ దీప్ సింగ్ కేవలం ఒక్క వికెట్ తీస్తే.. టీ-20 ఫార్మాట్ లో 100 వికెట్లు తీసిన తొలి భారతీయ బౌలర్ గా చరిత్ర సృష్టిస్తాడు. మరోవైపు టీమిండియా ఆల్ రౌండర్ హార్దిక్ పాండ్యా అరుదైన రికార్డును నెలకొల్పడానికి సిద్ధంగా ఉన్నాడు. కేవలం 17 పరుగులు చేస్తే.. తన పేరును చరిత్రలో లిఖించుకోనున్నాడు. ఆసియా కప్ 2025 కోసం ఇప్పటికే టీమిండియా జట్టు దుబాయ్ కి చేరుకొని అక్కడ ప్రాక్టీస్ ని ప్రారంభించింది.

# రాస్ టేలర్‌తో రెండు దేశాల తరఫున ఆడిన క్రికెటర్లు వీళ్లే



సాధారణంగా క్రికెట్ లో రకరకాల సంఘటనలు చోటు చేసుకుంటున్నాయి. ఒకరు చాలా తొందరలో రిటైర్మెంట్ అయితే.. మరికొందరూ చాలా ఆలస్యంగా క్రికెట్ కి రిటైర్మెంట్ కి చెబుతుంటారు. కొందరూ అద్భుతంగా ఆడితే.. మరికొందరూ పేలవ ప్రదర్శన కనబరుస్తుంటారు. కొందరూ తమ దేశానికి క్రికెట్ ఆడి రిటైర్మెంట్ ప్రకటించిన తరువాత మళ్లీ రి ఎంట్రీ ఇస్తే.. ఇంకొందరూ మరో దేశం తరపున ఆడటానికి రీ ఇంట్రీ ఇవ్వనున్నారు. తాజాగా న్యూజిలాండ్ మాజీ కెప్టెన్ రాస్ టేలర్ ఇలాగే చేయబోతున్నాడు. తన రిటైర్మెంట్ ను వెనక్కి తీసుకుంటున్నట్టు ప్రకటించారు. తన తల్లి పుట్టిన సమోవా దేశం తరపున త్వరలో బరిలోకి దిగనున్నట్టు వెల్లడించారు. ఇప్పటికే ఆ దేశ పాస్ పోర్ట్ కూడా సిద్ధం చేసుకున్నట్టు తెలుస్తోంది. 41 ఏళ్ల టేలర్ వీస్ తరపున అన్ని ఫార్మాట్లలో కలిపి 18 వేలకు పైగా పరుగులు సాధించారు. 2022లో అంతర్జాతీయ క్రికెట్ నుంచి వైదొలిగారు.

**సామీ గిల్లెన్ :** ప్రముఖ క్రికెటర్ సామీ గిల్లెన్ స్పెయిన్ లో జన్మించాడు. ఇతను వెస్టిండీస్, న్యూజిలాండ్ రెండు జట్ల తరపున ఆడాడు.

**కోరీ అండర్సన్ :** కోరీ అండర్సన్ న్యూజిలాండ్ లో జన్మించిన అమెరికన్ క్రికెటర్. ఇతను న్యూజిలాండ్, అమెరికా దేశాల తరపున అంతర్జాతీయ క్రికెట్ మ్యాచ్ ఆడాడు.

**మార్క్ చాప్మన్ :**మార్క్ చాప్మన్ హాంకాంగ్ లో జన్మించిన న్యూజిలాండ్ క్రికెటర్. ఇతను హాంకాంగ్, న్యూజిలాండ్ రెండు దేశాల తరపున అంతర్జాతీయ స్థాయిలో క్రికెట్ మ్యాచ్ లను ఆడాడు. ప్రస్తుతం ఇతను న్యూజిలాండ్ తరపున ఆడుతున్నాడు.టామ్ బ్రూస్ :న్యూజిలాండ్ క్రికెట్ ఆటగాడు టామ్ బ్రూస్.. ఇతను ఫస్ట్ క్లాస్ క్రికెట్ లో తొలి ట్రిపుల్ సెంచరీని 401 బంతుల్లో 345 పరుగులు సాధించాడు.

**రాస్ టేలర్** : న్యూజిలాండ్ మాజీ కెప్టెన్ రాస్ టేలర్ నాలుగో స్థానంలో బ్యాటింగ్ చేసేవాడు. అయితే అతను 2021లో అంతర్జాతీయ క్రికెట్ కి గుడ్ బై చెప్పేశాడు. ఐపీఎల్ లో తొలుత ఆర్సీబీ తరపున ఆడాడు 2020లో చివర్లో గయానా అమెజాన్ వారియర్స్ తరపున ఆడాడు. టేలర్స్.ఇప్పటివరకు న్యూజిలాండ్ తరపున ఆడి రిటైర్మెంట్ ప్రకటించిన తరువాత.. ప్రస్తుతం సమోవా దేశం తరపున ఆడేందుకు సిద్ధం అవుతున్నాడు. త్వరలోనే ఆడనున్నట్టు సమాచారం.

# దుబాయ్ చేరుకున్న భారత జట్టు

హార్దిక్ పాండ్యా న్యూ లుక్ వైరల్



ఆసియా కప్ టి20 2025 కోసం భారత జట్టు శుక్రవారం దుబాయ్ చేరుకుంది. జట్టు కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్, శుభ్మాన్ గిల్, ప్రధాన కోచ్ గౌతమ్ గంభీర్, హార్దిక్ పాండ్యా అకాడమీ గ్రౌండ్లో కనిపించారు. అయితే, జట్టు రాక కంటే హార్దిక్ లుక్ గురించి ఎక్కువగా చర్చించుకుంటున్నారు. ఆసియా కప్ టి20 సెప్టెంబర్ 9 నుండి ప్రారంభమై సెప్టెంబర్ 28 వరకు జరుగుతుంది. భారతదేశం సెప్టెంబర్ 10న యుఏఈతో తన ప్రచారాన్ని ప్రారంభిస్తుంది. సెప్టెంబర్ 14న పాకిస్తాన్తో, సెప్టెంబర్ 19న ఒమన్తో తలపడుతుంది.. అతను స్పైక్ కట్ చేయించుకున్నాడు, దీనిలో సైడ్ హెయిర్ చిన్నగా ఉంటుంది, వెనుక భాగంలో పొడవాటి జడ లాంటి జుట్టు ఉంటుంది. గ్రూప్లోని అన్ని జట్లు ఒకదానితో ఒకటి 1-1 మ్యాచ్లు ఆడతాయి. భారతదేశం, పాకిస్తాన్ సూపర్-4 దశకు చేరుకుంటే, రెండు జట్లు సెప్టెంబర్ 21న మరోసారి తలపడతాయి.ఈ టోర్నమెంట్ ఫైనల్ సెప్టెంబర్ 28న జరుగుతుంది. సూపర్-4 దశలో భారత్, పాకిస్తాన్ అగ్రస్థానంలో ఉంటే, టోర్నమెంట్లో ఈ రెండింటి మధ్య మూడవ మ్యాచ్ జరిగే అవకాశం ఉంది. ఆసియా కప్ 1984లో ప్రారంభమైంది. ఈ టోర్నమెంట్ ఇప్పటివరకు 16 సార్లు జరిగింది. భారతదేశం అత్యధిక సార్లు అంటే 8 సార్లు గెలిచింది. శ్రీలంక ఈ టోర్నమెంట్ను 6 సార్లు, పాకిస్తాన్ 2 సార్లు గెలుచుకుంది.

సూర్య
విజయవాడ
ఆదివారం
7 సెప్టెంబర్ 2025
10
suryachitramagazine@gmail.com
సూర్య సినిమా

# అల్లరి నరేష్‌కి నాగ చైతన్య క్లాప్




యూనిక్ కాన్సెప్ట్ తో ఆకట్టుకున్న కామెడీ కింగ్ అల్లరి నరేష్ తన కొత్త చిత్రం నరేష్65 తో తిరిగి కామెడీ జానర్ లోకి వచ్చారు. ఈ ఎక్సయిటింగ్ ప్రాజెక్ట్ ను చంద్ర మోహన్ దర్శకత్వం వహిస్తున్నారు. అన్నపూర్ణ స్టూడియోస్, హాస్య మూవీస్ - బ్యానర్స్ పై రాజేష్ దండ, నిమ్మకాయల ప్రసాద్ నిర్మిస్తున్నారు. ఈ చిత్రం ఫాంటసీ, కామెడీ బ్లెండ్ తో రిఫ్రెషింగ్ గా ఉండబోతోంది. "కామెడీ గోస్ కాస్మిక్" అని మేకర్స్ చెప్పడం క్యురియాసిటీని పెంచింది. ఈ చిత్రం ఈరోజు అన్నపూర్ణ స్టూడియోస్‌లో పూజా వేడుకతో గ్రాండ్ గా లాంచ్ అయ్యింది. సినిమా యూనిట్, పరిశ్రమ నుండి ప్రత్యేక అతిథులు హాజరయ్యారు. ఈ ప్రారంభోత్సవం అట్టహాసంగా జరిగింది. నాగ చైతన్య ముహూర్తపు షాట్‌కు క్లాప్ కొట్టారు. స్టార్ డైరెక్టర్ బాబీ కెమెరా స్విచ్ ఆన్ చేశారు. దర్శకుడు వి.ఐ. ఆనంద్ ఫస్ట్ షాట్‌కు గౌరవ దర్శకత్వం వహించగా, దర్శకులు వశిష్ట, రామ్ అబ్బరాజు, విజయ్ కనకమేడల స్క్రిప్ట్‌ను నిర్మాతలకు అందజేశారు. హర్ష్ శంకర్, సుప్రియ యార్లగడ్డ, అనిల్ సుంకర, జెమిని కిరణ్ ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.మెయిన్‌స్ట్రీమ్ కామెడీ, డిఫరెంట్ ఆఫ్‌బీట్ పాత్రలను బ్యాలెన్స్ చేస్తూ తనకంటూ ప్రత్యేకమైన గుర్తింపును సంపాదించుకున్న అల్లరి నరేష్ 65తో సరికొత్త పాత్రలో కనిపించబోతున్నారు. వెన్నెల కిషోర్, నరేష్ వి.కె., శ్రీనివాస్ రెడ్డి, మురళీధర్ గౌడ్ ఈ చిత్రంలో కీలక పాత్రల్లో నటిసున్నారుఫాంటసీ ఎలిమెంట్స్ తో కూడిన ఈ చిత్రం టెక్నికల్‌గా గ్రాండ్‌గా రూపొందనుంది. రామ్ రెడ్డి సినిమాటోగ్రఫీని నిర్వహిస్తుండగా, చేతన్ భరద్వాజ్ సంగీతం అందిస్తున్నారు. బ్రహ్మ కడలి ఆర్ట్ డైరెక్టర్, చోటా కె ప్రసాద్ ఎడిటర్. నరేష్65 రెగ్యులర్ షూటింగ్ త్వరలో ప్రారంభం కానుంది.

# సత్తాచాటిన 'కమిటీ కుర్రోళ్లు'



పింక్ ఎలిఫెంట్ పిక్చర్స్, శ్రీ రాధా దామోదర్ స్టూడియోస్ బ్యానర్లపై పద్మజ కొణిదెల, జయలక్ష్మి అడపాక నిర్మించిన చిత్రం 'కమిటీ కుర్రోళ్లు'. నటిగా, నిర్మాతగా నిహారిక కొణిదెల ఈ చిత్రంతో అవార్డులు, రివార్డులు అందుకుంటూనే ఉన్నారు. థియేటర్లో కమర్షియల్‌గా మంచి విజయాన్ని సాధించింది. రూ.9 కోట్ల బడ్జెట్‌తో రూపొందిన ఈ మూవీ థియేట్రికల్‌గా రూ.18.5 కోట్లు వసూళ్లను రాబడితే, నాన్ థియేట్రికల్‌గా రూ.6 కోట్లు బిజినెస్ జరిగింది. మొత్తంగా సినిమా రూ.24.5 కోట్ల వసూళ్లను సాధించిన ఈ చిత్రం ఇప్పుడు అనేక వేదికలపై అవార్డుల్ని కొల్లగొట్టేస్తోంది. జాతీయ, రాష్ట్ర స్థాయిలో 'కమిటీ కుర్రోళ్లు' మూవీకి మంచి గుర్తింపు లభించింది.

# రూటెడ్ యాక్షన్ అడ్వెంచర్ మిరాయ్



సూపర్ హీరో తేజ సజ్జా మోస్ట్ ఎవైటెడ్ పాన్-ఇండియా విజువల్ వండర్ 'మిరాయ్'. ఈ చిత్రానికి కార్తీక్ ఘట్టమనేని దర్శకత్వం వహించారు. రాకింగ్ స్టార్ మనోజ్ మంచు పవర్ ఫుల్ పాత్ర పోషించారు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై టిజి విశ్వ ప్రసాద్, కృతి ప్రసాద్ భారీ స్థాయిలో నిర్మించారు. ఇప్పటికే గ్లింప్స్, టీజర్, ట్రైలర్ మ్యాసీవ్ బజ్‌ను క్రియేట్ చేశాయి. సెప్టెంబర్ 12న ఈ సినిమా గ్రాండ్ గా రిలీజ్ కాబోతుంది. ఈ సందర్భంగా డైరెక్టర్ కార్తీక్ ఘట్టమనేని విలేకరులు సమావేశంలో సినిమా విశేషాలు పంచుకున్నారు.

మిరాయ్ స్టోరీ ఐడియా ఎప్పుడు జనరేట్ అయింది? మిరాయ్ కథ ఎలా వుండబోతోంది ?

-ఏడేళ్ల క్రితమే ఈ ఐడియా పుట్టింది. ఈ ఆలోచనకి ఇతిహాసాలని ఎలా ముడి పెట్టొచ్చనే ప్రాసెస్ కి చాలా టైం పట్టింది.

-చిన్నప్పటి నుంచి పురాణ ఇతిహాసాలను గురించి విన్న కథలు, పాషనేటింగ్ ఎలిమెంట్స్ తో మిరాయ్ ని డెవలప్ చేయడం జరిగింది. ఇది మన రూటెడ్ కథలా వుంటుంది. ఆడియన్స్ అందరూ తప్పకుండా కనెక్ట్ అవుతారని నమ్ముతున్నాను. ఆడియన్స్ కి మంచి ఎక్స్ పీరియన్స్ ఉంటుంది.-అశోకుని వద్ద తొమ్మిది గ్రంథాలు ఉన్నాయానే ఒక మిత్ వుంది. ఆ తొమ్మిది పుస్తకాలు దుష్టుల బారిన పడితే, వాటిని మన ఇతిహాసాలు ఆధారంగా ఎలా కాపాడవచ్చనేది మిరాయ్ ఐడియా. ఏదైనా సమస్య వచ్చినప్పుడు దానికి పరిష్కారం ఇతిహాసాల్లో పురాణాల్లో వుందనే నమ్మకంతో చేసిన కథ. ఈ కథని యాక్షన్ అడ్వంచర్ గా ట్రీట్ చేశాం. ఇది కంప్లీట్ గా ఫిక్షనల్. ఈ కథ దాదాపు ప్రజెంట్ లోనే జరుగుతుంది.

మీరు డీవోపీ కావడం వలనే ఇంత పెద్ద కాన్వాస్ లో చేయగలిగారా?

-ఈ సినిమా మొదలుపెట్టినప్పుడు యాంబిషన్ పెద్దదని తెలుసు. ఈ సినిమా చేసిన ప్రాసస్ డిఫరెంట్. నటీనటులందరినీ రియల్ లోకేషన్స్ లోకి తీసుకెళ్ళాం. మంచు పర్వతాల్లో , ఎడారుల్లో, అడవుల్లో .. అన్నిట్లో రియల్ గా చేశాం. మొత్తం షూటింగ్ లో ఒక్క సీనియర్ యాక్టర్ కి కూడా కార్వాన్ లేదు. వారి సపోర్ట్ వలన ఈ సినిమాకి అంత అద్భుతంగా కుదిరింది.

-శ్రీలంక, నేపాల్, రాజస్తాన్, బుర్జు, థాయిలాండ్.. మొత్తం ఏసియా అంతా తిరిగేశాం.

యాక్షన్ బ్లాక్స్ గురించి ?

-ఇందులో ఆరేడు యాక్షన్ సీక్వెన్స్ లు వుంటాయి. ఇందులో ఫాస్ట్ యాక్షన్ ని ట్రై చేశాం.

- తేజ ఈ సినిమా కోసం థాయిలాండ్ లో ప్రత్యేకం శిక్షణ తీసుకున్నారు. చాలా హార్డ్ వర్క్ చేశారు.

తేజకి హనుమాన్ తర్వాత ఈ సినిమా వస్తుంది కదా.. ఒత్తిడికి లోనయ్యారా?

-లేదండి. రెండు కథలు వేరు. మిరాయ్ ని ఎంత అద్భుతంగా తీయాలనేది అలోచించాను.

మంచు మనోజ్ గారిని తీసుకోవడానికి కారణం?

-పాజిటివ్ సైడ్ ఉంటూ నేచురల్ అగ్రేషన్ ఉన్న ఒక యాక్టర్ కావాలి. మనోజ్ గారు కరెక్ట్ గా ఈ క్యారెక్టర్ కి ఫిట్ అవుతారు. మనోజ్ గారికి మార్షల్ ఆర్ట్స్ లో కూడా అనుభవం వుంది. అది మాకు హెల్ప్ అయ్యింది.

శ్రియా గారిని ఎంపిక చేయడానికి కారణం ?

-వనరబుల్ గా ఉంటూ అదే సమయంలో స్ట్రెంత్ గా కూడా కనిపించే ఒక పాత్ర కావాలి. ఆలాంటి పాత్రకి శ్రీయా గారు పర్ఫెక్ట్ గా ఫిట్ అవుతారనిపించి చేశాం. తల్లి కొడుకుల ఎమోషన్ ఈ సినిమాకి చాలా కీలకం. శ్రియాగారు అద్భుతంగా చేశారు.

వీఎఫ్ఎక్స్ గురించి ?

మా నిర్మాణ సంస్థ పీపుల్ మీడియానే వీఎఫ్ఎక్స్ వర్క్ కూడా చేయడంతో మాకు చాలా హెల్ప్ అయ్యింది. ఈ సినిమా కావాల్సినంత సమయం, మనీ.. రెండూ ఖర్చు చేశాం. అవుట్ పుట్ అద్భుతంగా వచ్చింది.

-బడ్జెట్ మేము అనుకున్న దానికంటే కొంచెం క్రాస్ అయ్యింది. నిర్మాత విశ్వప్రసాద్ గారు మా విజన్ పూర్తిగా సపోర్ట్ ఇచ్చారు. ఆయన పాషన్ తోనే సినిమా ఇంత గ్రాండ్ గా వచ్చింది. ఫస్ట్ కాపీ చూసి ఆయన చాలా హ్యాపీగా ఫీలయ్యారు.

ఇందులో జటాయువు పాత్ర వుంటుందా?

- అజటాయు బ్రదర్ సంపాతి పాత్రని స్ఫూర్తిగా తీసుకొని ఒక సీక్వెన్స్ చేశాం, అది చాలా సర్ ప్రైజ్ గా వుంటుంది. దీనికోసం యానిమేట్రానిక్ టెక్నాలజీ ఉపయోగించాం.

# 'సైమా' 2025 అవార్డ్స్





'సైమా' 2025 అవార్డ్స్ విజేతలు(తెలుగు): ఉత్తమ చిత్రం 'కల్కి', ఉత్తమ నటుడు అల్లు అర్జున్, ఉత్తమ నటుడు (క్రిటిక్స్) తేజ సజ్జా, ఉత్తమ దర్శకుడు సుకుమార్, ఉత్తమ దర్శకుడు (క్రిటిక్స్) ప్రశాంత్ వర్మ ప్రతిష్ఠాత్మక సౌత్ ఇండియన్ ఇంటర్నేషనల్ మూవీ అవార్డ్స్ 2025 వేడుకలు దుబాయ్‌లో ఘనంగా జరిగాయి. దుబాయ్ ఎగ్జిబిషన్ సెంటర్, ఎక్స్‌పో సిటీలో అంగరంగవైభవంగా జరిగిన ఈ కార్యక్రమంలో తొలిరోజు తెలుగు చిత్రాలకు అవార్డులు అందజేశారు.

ఉత్తమ చిత్రంగా 'కల్కి' ఎంపికైంది.

ఉత్తమ నటుడిగా అల్లు అర్జున్, ఉత్తమ దర్శకుడిగా సుకుమార్ అవార్డులు అందుకున్నారు. ఉత్తమ దర్శకుడు (క్రిటిక్స్)గా ప్రశాంత్ వర్మ, ఉత్తమ నటుడు (క్రిటిక్స్)గా తేజ సజ్జా అవార్డులు అందుకున్నారు.

# కిష్కింధపురికి ఆడియెన్స్ థ్రిల్



బెల్లంకొండ సాయి శ్రీనివాస్ మిస్టీరియస్ కల్ట్ థ్రిల్లర్ 'కిష్కింధపురి'. అనుపమ పరమేశ్వరన్ హీరోయిన్ గా నటిస్తున్న ఈ చిత్రానికి కౌశిక్ పెగల్లపాటి దర్శకత్వం వహించారు. షైన్ స్క్రీన్స్ బ్యానర్‌పై సాహు గారపాటి నిర్మించారు. ఇప్పటికే విడుదలైన ప్రమోషనల్ కంటెంట్ సినిమాపై అంచనాలు పెంచింది. ఈ చిత్రం సెప్టెంబర్ 12న విడుదల కానుంది. ఈ సందర్భంగా నిర్మాత సాహు గారపాటి విలేకరుల సమావేశంలో సినిమా విశేషాలు పంచుకున్నారు.

**కిష్కిందపురి కథ ఎప్పుడు విన్నారు?**

-డైరెక్టర్ కౌశిక్ ఈ కథని గత ఏడాది ఫిబ్రవరిలో చెప్పారు. చాలా నచ్చింది. జూలై నుంచి షూటింగు మొదలుపెట్టాము. చాలా ఇంట్రెస్టింగ్ హారర్ బ్యాక్ డ్రాప్ ఉన్న కథ ఇది.

- ఇప్పటివరకు చాలా హారర్ కథలు వచ్చాయి. అయితే ఈ కథ మాత్రం చాలా యూనిక్ గా ఉంటుంది. హారర్ థ్రిల్లర్, హారర్ మిస్టరీ ఈ రెండిటి బ్లెండ్ తో చాలా కొత్త కథ చెప్పా దర్శకుడు. ఒక రేడియో నుంచి వచ్చే వాయిస్ దాని చుట్టూ ఉండే హారర్ ఎలిమెంట్స్ ని చాలా అద్భుతంగా ప్రజెంట్ చేయడం జరిగింది. ఇప్పటివరకు ఇలాంటి హారర్ థ్రిల్లర్ రాలేదు.

**ఒక నిర్మాతగా మీ కథల ఎంపిక ఎలా ఉంటుంది?**

-ఒక కథ విన్నప్పుడు ఇంట్రెస్ట్ క్రియేట్ చేసి, ఇలాంటి పాయింట్ ఇప్పటివరకు రాలేదనిపిస్తే అలంటి పాయింట్ తో సినిమా చేయాలనే ఆసక్తి కలుగుతుంది. కమర్షియల్, ఫ్యామిలీ కథలకు కాంబినేషన్ చూస్తాం గానీ కిష్కిందపురి లాంటి కథకు మాత్రం అందులో ఉన్న యూనిక్ పాయింట్ ఎమిటనేది చూస్తాము.

**ఈ కథ విన్నప్పుడు ఉన్న ఎక్సైట్మెంట్ సినిమా చూసిన తర్వాత కలిగిందా?**

ఖచ్చితంగా. కథ విన్నప్పుడు ఎంత ఎక్సైట్మెంట్ కలిగిందో సినిమా చూసిన తర్వాత ఎక్సైట్మెంట్ ఇంకా పెరిగింది. ఈ సినిమాకి అందరూ టాప్ టెక్నీషియన్స్ పనిచేశారు. యానిమల్ పుష్ప సినిమాలు చేసిన టెక్నీషియన్స్ మిక్సింగ్ చేస్తున్నారు. రన్ టైం కూడా చాలా క్రిస్ప్ గా ఉంటుంది. తప్పకుండా ఆడియన్స్ ఎంగేజ్ అవుతారు.

**బెల్లంకొండ సాయి శ్రీనివాస్ గారు ఫస్ట్ టైం హారర్ సినిమా చేస్తున్నారు కదా.. ఎలా అనిపించింది?**

-సాయి గారు ఎప్పటి వరకు కమర్షియల్ మాస్ సినిమాలు చేశారు. ఈ సినిమాలో ఆయన ప్రజెన్స్ చాలా కొత్తగా ఉంటుంది. ఈ కథకి ఆయన పూర్తి న్యాయం చేశారు.

-ఇందులో రెండు యాక్షన్ సీక్వెన్స్ లు కూడా వున్నాయి. ఫస్ట్ హాఫ్ కొంత ఎంటర్టైన్మెంట్ ఉంటుంది. సెకండ్ హాఫ్ నుంచి సీరియస్ హారర్ ఫిల్మ్ గా టర్న్ అవుతుంది.

**ఈ సినిమా కోసం భారీ సెట్ వేసినట్టుగా ఉన్నారు?**

-దాదాపు రెండు కోట్లతో సెట్ వేయడం జరిగింది. సెట్ వెయ్యడానికే నెల రోజులు సమయం పట్టింది.

**ఈ సినిమాకి మ్యూజిక్ డైరెక్టర్ గా ముందు అజినిష్ లోకనాథ్ అని అనుకున్నారని విన్నాం?**

-మా డైరెక్టర్ గారు ముందు అజినిష్ తో ట్రావెల్ అయ్యారు. అయితే ఆయన షెడ్యూల్ కుదరకపోవంతో సాంగ్స్ ని చైతన్ భరత్ తో చేయించాం. రీరికార్డింగ్ కోసం ఒకటి రెండు రీల్స్ ఇచ్చాం. తను చేసింది అద్భుతంగా ఉంది. తననే కంటిన్యూ చేసాం.

**మీరు పెద్ద సినిమాలు చిన్న సినిమాలు రెండిటిని బ్యాలెన్స్ చేసి తీయాలని ఆలోచనలో ఉన్నారా?**

-మేము పెద్ద సినిమాలే చేయాలని ఆలోచనలో ఉన్నాం. ఇప్పుడున్న పరిస్థితుల్లో చిన్న సినిమాలు బడ్జెట్లో అవుతాయని తెలిస్తేనే చేయడం ఎవరికైనా మంచిది.

ఈ సినిమా బిజినెస్ ఎలా జరిగింది?

-బిజినెస్ విషయంలో మేము చాలా కంఫర్టబుల్ గా ఉన్నాము.

**డైరెక్టర్ కౌశిక్ గురించి?**

-కౌశిక్ చాలా మంచి నేరేటర్. కథని చాలా అద్భుతంగా చెబుతాడు. చాలా మంచి మేకర్. మోడరన్ ఫిల్మ్ మేకింగ్ స్టయిల్ తో సినిమాని తీశారు.

కిష్కిందపురి టైటిల్ గురించి?

కిష్కిందపురి అనే ఒక ఊర్లో జరిగే కతిహ ఇది. అలా ఈ సినిమాకి టైటిల్ పెట్టడం జరిగింది.

**అనుపమ గురించి?**

-తనకి ఎప్పటినుంచో ఇలాంటి హారర్ కంటెంట్ చేయాలని ఉండేది. ఈ సినిమాకి ఫస్ట్ ఛాయిస్ తనే. కథ వినగానే ఓకే చెప్పారు. తనకి ఈ సినిమాలో మంచి పెర్ఫామెన్స్ ఓరియంటెడ్ క్యారెక్టర్ దొరికింది. తన క్యారెక్టర్ అద్భుతంగా వుంటుంది.

**భగవంత్ కేసరి సినిమాకి నేషనల్ అవార్డు వచ్చింది కదా.. ఆ సినిమా చేస్తున్నప్పుడు మీరు ఊహించరా?**

-నేషనల్ అవార్డు వస్తుందని అనుకోలేదు గాని అనిల్ ఎప్పుడు కూడా ఆ సినిమా తనకి ప్రత్యేకమైన సినిమా అని చెప్తుండేవాడు. ఒక పెద్ద హీరోతో ఇంత మంచి సందేశాత్మక పాయింట్ తో కమర్షియల్ సినిమా అద్భుతంగా కుదిరిందని అంటుండేవారు. కచ్చితంగా దీనికి చాలా మంచి అప్రిషియేషన్ వస్తుందని తన నమ్మకం. ఆ నమ్మకం నిజమైనందుకు చాలా ఆనందంగా ఉంది.

కిష్కిందపురి ఆడియన్స్ కి ఎలాంటి ఎక్స్పీరియన్స్ ఇవ్వబోతుంది?

-ఈ సినిమా చూసిన ఆడియన్స్ తప్పకుండా మంచి థ్రిల్ ఫీల్ అవుతారు. విజువల్ , మ్యూజికల్ గా చాలా ఎక్సైట్మెంట్ ఉంటుంది.

చాలా షాక్ ఫ్యాక్టర్స్, ఆడియన్స్ భయపడే మూమెంట్స్ చాలా వున్నాయి.

-సినిమా అద్భుతంగా వచ్చింది. హాలీవుడ్ సినిమా చూసిన ఫీలింగ్ కలుగుతుంది. టెక్నికల్ గా సినిమా టాప్ నాచ్ ఉంటుంది.

**సెన్సార్ రిపోర్ట్ ఏమిటి?**

-సెన్సార్ ఎలాంటి కట్స్ ఇవ్వలేదు. సీరియస్ హారర్ సినిమాని చాలా ఎంగేజింగ్ గా చేశారు, చాలా బాగుంది అని చెప్పారు.

**కార్మికుల సమ్మె ఎఫెక్ట్ సంక్రాంతికి రాబోయే మీ సినిమా మీద పడిందా?**

-15 రోజుల షూటింగ్ ఎఫెక్ట్ అయింది. అయితే ఆర్టిస్టులందరూ ఫుల్ సపోర్ట్ చేస్తున్నారు. కొత్త షెడ్యూల్ మొదలైపోయింది. నవంబర్ 15కి సినిమా షూటింగ్ పూర్తి అయిపోతుంది. సంక్రాంతికి సినిమా వచ్చేస్తుంది.

**కిష్కింధపురి ప్రీమియర్స్ వేయాలని ఆలోచన ఉందా?**

-దానిపై వర్క్ జరుగుతుంది. సోమవారం ఒక నిర్ణయం తీసుకుంటాం

# విద్రోహి 1st సాంగ్

టాలీవుడ్ మాస్ యాక్షన్ చిత్రాల దర్శకుడు వివి వినాయక్ చేతుల మీదుగా 'విద్రోహి' 1 st సాంగ్ విడుదల రవి ప్రకాష్, శివకుమార్, చరిష్మా శ్రీఖర్, సాయికి ప్రధాన పాత్రల్లో నటిస్తున్న సినిమా 'విద్రోహి'. వి ఎస్ వి దర్శకత్వంలో సస్పెన్స్ క్రైమ్ థ్రిల్లర్‌గా రూపుదిద్దుకున్న ఈ చిత్రాన్ని విజ్జన వెంకట సుబ్రహ్మణ్యం నిర్మిస్తున్నారు. ఇటీవల ఈ చిత్ర ఫస్ట్ లుక్‌ని హీరో శ్రీకాంత్ గారు విడుదల చేసి, చిత్ర యూనిట్‌కు శుభాకాంక్షలు తెలిపారు. ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ పనులు పూర్తయ్యాయి. త్వరలోనే ప్రేక్షకుల ముందుకు రానున్న ఈ చిత్ర ప్రమోషన్స్‌పై మేకర్స్ దృష్టి పెట్టారు. అందులో భాగంగా ఈ చిత్ర సాంగ్‌ని మాస్, యాక్షన్ చిత్రాల దర్శకుడు వి వి వినాయక్ గారి చేతుల మీదుగా విడుదల చేసి, మ్యూజిక్ ప్రమోషన్స్‌ని స్టార్ట్ చేశారు.సాంగ్ విడుదల అనంతరం వి వి వినాయక్ మాట్లాడుతూ.. "విద్రోహి ఫస్ట్ లుక్ చూశాను. అలాగే ఈ కథ గురించి కూడా విన్నాను. చాలా మంచి కథ. ప్రేక్షకులకు బాగా కనెక్ట్ అవుతుందని అనుకుంటున్నాను. నేను విడుదల చేసిన సాంగ్ కూడా చాలా బాగుంది. దర్శక నిర్మాతలకు ఆల్ ది బెస్ట్. ఇందులో పోలీస్ ఆఫీసర్‌గా చేసిన రవి ప్రకాష్ నాకు ఎప్పటి నుంచో తెలుసు. మంచి ఆర్టిస్ట్. ఈ సినిమా, టీమ్ అందరికీ మంచి సక్సెస్‌ని ఇవ్వాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను" అని అన్నారు. అధినేత పప్పుల కనక దుర్గారావు మాట్లాడుతూ - మా 'విద్రోహి' మూవీ సాంగ్‌ను విడుదల చేసిన దర్శకులు వి వి వినాయక్‌గారికి మా టీమ్ తరపున ధన్యవాదాలు తెలియజేస్తున్నాం. ఇంతకు ముందు హీరో శ్రీకాంత్ గారు మాకు సపోర్ట్ చేశారు. ఇండస్ట్రీ తరపున ఇలాంటి సపోర్ట్ మాకు లభించడం చాలా ఆనందంగా ఉంది. త్వరలోనే ఈ చిత్రాన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నామని తెలిపారు. దర్శకుడు వి ఎస్ వి మాట్లాడుతూ.. "హీరో శ్రీకాంత్‌గారు విడుదల చేసిన ఫస్ట్ లుక్‌కు ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది. ఇప్పుడు మాకెంతో ఇష్టమైన దర్శకులు వి వి వినాయక్ గారు మా చిత్ర సాంగ్‌ని విడుదల చేయడంతో ఎంతో హ్యాపీగా ఉంది. ఆయన ఆశీస్సులు మాకు అందించినందుకు.. ఆయనకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాం. మా మూవీలో రవిప్రకాష్, శివ కుమార్ అద్భుతంగా నటించారు. ఇందులోని ప్రతి క్యారెక్టర్ ఆకట్టుకునేలా ఉంటుంది. ఇప్పటి వరకు రాని సరికొత్త పాయింట్‌తో సస్పెన్స్ క్రైమ్ థ్రిల్లర్‌గా ఈ సినిమాను రూపొందించాము. త్వరలోనే విడుదల తేదీని ప్రకటిస్తామని అన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో పాల్గొన్న చిత్ర టీమ్ అంతా వి వి వినాయక్‌కు ధన్యవాదాలు తెలుపుతూ.. సినిమా సక్సెస్‌పై నమ్మకాన్ని వ్యక్తం చేశారు.



# రష్మికాకి దొరకని సంతృప్తి



నేషనల్ క్రష్ రష్మికా మందన్నా కెరీర్ గురించి చెప్పాల్సిన పనిలేదు. జెట్ స్పీడ్ తో టాలీవుడ్..బాలీవుడ్ లో దూసుకుపోతుంది. అవకాశాలతో బిజీగా ఉంది. కోట్ల రూపాయలు పారితోషికం అందుకుంటుంది. మరో వైపు వాణిజ్య ప్రకటనలతోనూ బాగానే జుర్రుతోంది. ఇలా రెండు చేతులా సంపాదనే. నటిగా రష్మిక కూడా ఊహించని స్థానానికి చేరిపోయింది. ఇక బాలీవుడ్ లో స్టార్ లీగ్ లో చేరడమే ఆలస్యం. అందుకు ఎంతో దూరంలో కూడా లేదు. సరైన రెండు బ్లాక్ బస్టర్లు పడితే అక్కడికి చేరిపోతుంది.

ప్రస్తుతం అమ్మడు ఆ పనిలోనే బిజీగా ఉంది. అందుకోసం ఎంతో కష్టపడుతుంది కూడా. ఆ కష్టం నుంచే ఇలా తెల్లవారు జామున లేచి ప్రయాణాలు చేయడం ఇబ్బందిగా ఉందంటోంది. ఉదయం 3:50 గంటలకు విమానంలో ప్రయాణిస్తోన్న సమయంలో విండో దగ్గర నుంచి తీసిన ఓ ఫోటోని షేర్ చేసింది. ఈ జర్నీ ఎంతో దారుణంగా ఉదంటూ చెప్పుకొచ్చింది. పగలో...రాత్రో కూడా అర్ధం కాలేదంటూ అసహనంగా కనిపిం చింది. కానీ ఎక్కడ నుంచి ఎక్కడికి ప్రయాణం చేస్తుంది? అన్న వివరాలు మాత్రం రివీల్ చేయలేదు.

కేవలం రెండు గంటలు మాత్రమే నిద్రపోయి రోజంతా పని చేయాలంటే కష్టంగా ఉందంది. అలా చేయడం చాలా నీరసంగానూ ఉందంటోంది. కంటికి సరైన నిద్రలేకపోతే అంతా నిరసమే అంటోంది. ప్రతీ రోజు ఇలాంటి నిర్ణయాలు తీసుకోవడం అంటే కఠినంగా ఉంటుందని అభిప్రాయపడింది. ఇంతగా ఇబ్బంది పడి మరీ జర్నీలు చేస్తుంటే? కచ్చితంగా పనిలో భాగంగానేనని నెటి జనులు పోస్టులు పెడుతున్నారు. సినిమా షూటింగ్ లు ఉంటేనే యూనిట్ చెప్పిన టైమ్ కి స్పాట్ కి చేరుకోవాలి.

PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044